సూర్య 18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 13 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 323

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం షష్టి ఉ.11.17 వరకు, కృత్తిక మ.2.52 వరకు, వర్జ్యం తె.5.48 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.48 నుంచి 7.27 వరకు

## దక్షిణ భారత కుంభమేళాగా
# గోదావరి పుష్కరాలు

**74 చోట్ల పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సీఎం దిశానిర్దేశం**

- ప్రజా ప్రభుత్వంలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తాం
- గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శైలజా రామయ్య తదితరులు

దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు నిర్వహించాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఆలయాల్లో 74 చోట్ల పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.



2 లో

## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కర్కీ

- యువత, ఆర్మీ, ప్రెసిడెంట్ మధ్య కుదిరిన అవగాహన
- మాజీ చీఫ్ జస్టిస్ కర్కీకి యువ ప్రతినిధుల మద్దతు

నేపాల్‌లో అవినీతికి వ్యతిరేకంగా యువతి చేపట్టిన ఆందోళనల తర్వాత ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా చేశారు. ఆయన మంత్రి వర్గంలో చాలా మంది రాజీనామాలు సమర్పించారు. అయితే, నేపాల్‌కు ప్రస్తుతం తాత్కాలిక ప్రధానిగా మాజీ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన సుశీల కర్కీ ప్రమాణస్వీకారం చేయబోతున్నట్లు తెలిసింది.



6 లో

## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్
# ప్రమాణస్వీకారం



- మోడీ, ధన్‌కడ్, చంద్రబాబు హాజరు
- జగదీప్ ధన్‌కడ్ ఆకస్మిక రాజీనామాతో అనివార్యమైన ఎన్నిక
- ప్రతిపక్ష ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిపై గెలుపు
- ప్రత్యర్థిపై 152 ఓట్ల భారీ మెజారిటీతో విజయం

భారత నూతన ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో శుక్రవారం ఉదయం ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. మాజీ ఉప రాష్ట్రపతులు జగ్‌దీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



6 లో



6 లో

## నవంబర్‌లో భారత్‌కు డొనాల్డ్ ట్రంప్

ముందుగా ట్రంప్ బృందం చర్చలు జరపేందుకు భారత్ రానున్న ట్రంప్ బృందం



5 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

355 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్, 108 పాయింట్ల లాభంతో నిఫ్టీ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో
# ఏఐ ల్యాబ్‌ల ఏర్పాటు

- పది పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- విద్యారంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- భూపాలపల్లి జిల్లా మహాముత్తారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



2 లో

## నేడు మణిపూర్‌కు
# ప్రధాని మోడీ



6 లో

- భారీ భద్రతా ఏర్పాటు చేసిన హోంశాఖ
- గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న అల్లర్లు, అస్థిరత
- నేటికీ పూర్తిగా సద్దుమణగని మైతేయ్, కుకీ వర్గాల మధ్య ఘర్షణలు
- రాష్ట్రంలో శాంతి స్థాపనకు, సాధారణ పరిస్థితులు నెలకొల్పడానికి ప్రధాని పర్యటన

## బొగ్గుగనులుంటే
# లాభదాయకమే

- ఇకపై బొగ్గు గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుంది
- వేలంపాటలో బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డుకాలం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2 లో

ఇకపై జరిగే బొగ్గు గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "ఇప్పటివరకు వేలంపాటలో పాల్గొనలేకపోవడం వల్ల సింగరేణి రెండు పెద్ద బొగ్గు బ్లాకులతో పాటు 60 వేల కోట్ల రూపాయాల రెవెన్యూ కోల్పోయింది. సింగరేణి వేలం పాటలో బ్లాకులు పొందాలని, అందుకు అనుమతించాలని కార్మిక సంఘాలు, సింగరేణి బోర్డు కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

## అంతా ఇంతే!




మన లీడర్లందరూ ఇంగ్లీష్‌లో మాట్లాడితే బాగుండు

## ట్రైబల్ వెల్ఫేర్‌లో పెండింగ్ బకాయి
# బిల్లులు విడుదల

- బీఆర్ఎస్ సర్కార్ ఎస్సీ, ఎస్టీలను విస్మరించింది
- విద్యార్థుల, ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తెచ్చాను
- సీనియర్ ఐఏఎస్ అధికారి సవ్యసాచి ఘోష్‌ను నియమించారు
- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ట్రైబల్ వెల్ఫేర్‌లో పెండింగ్ ఉన్న రూ. 11 కోట్ల బకాయిలు విడుదల చేశామని ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. శుక్రవారం సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ ఎస్సీ, ఎస్టీ లను విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలు, విద్యార్థులకు సీఎం దృష్టికి తెచ్చానని, సీనియర్ ఐఏఎస్ అధికారి సవ్యసాచి ఘోష్‌ను నియమించారన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్స్ పార్ట్‌టైమ్ సబ్జెక్ట్ అసోసియేట్స్‌కి రెమ్యునరేషన్ విడుదల చేశామన్నారు.



2 లో

## సమాజ నిర్మాణంలో గురువులే
# మార్గదర్శకులు

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా




జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆందోల్ మండలం, సంగుపేట లోని లక్ష్మీదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.అందోల్ నియోజక వర్గాన్ని విద్య, వైజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

వివరాలు-2లో

## గిరిజన సంస్కృతి ప్రకారం సమ్మక్క, సారలమ్మ
# ఆలయ ఆధునీకరణ

మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క, లక్ష్మణ్ కుమార్



2 లో

ఆసియా ఖండములో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలు వారి మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్‌తో కలిసి మంత్రి గారు సమీక్షించారు.



"అది పూర్తయ్యే వరకు అది ఎల్లప్పుడూ అసాధ్యంగానే అనిపిస్తుంది."
- నెల్సన్ మండేలా



"రేపటిని మనం గ్రహించడానికి ఉన్న ఏకైక పరిమితి నేటి సందేహాలు."
- ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్



"మీరు చేసేది తేడాను కలిగిస్తుందని భావించండి. అది జరుగుతుంది."
- విలియం జేమ్స్

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

## 74 చోట్ల పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సీఎం దిశానిర్దేశం

● ప్రజా ప్రభుత్వంలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తాం ● గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శైలజా రామయ్యర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు నిర్వహించాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఆలయాల్లో 74 చోట్ల పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు లిరాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖలి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు.

**22 నెలల్లో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు :** 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయని, ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందునా శాశ్వత ప్రాతిపదికన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముందని, దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధిని మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో పాటు అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

**బాసర నుంచి భద్రాచలం వరకు సందర్శించండి :** రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడ అవసరమైన అభివృద్ధి పనుల జాబితాను తయారు చేయాలని చెప్పారు. ఆలయ కమిటీలు, అధికారులతో చర్చించి అక్కడ అవసరమైన ఏర్పాట్ల ప్రణాళిక రూపొందించాలన్నారు. మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించండి :** బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి తీరం వెంట ఉన్న ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం ఉన్న ఘాట్స్ ను విస్తరించడంతో పాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్. జల్ జీవన్ మిషన్‌తోపాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అనుభవమున్న ఏజెన్సీలు, కన్సల్టెన్సీల సేవలను వినియోగించుకోవాలన్నారు

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం
# సమ్మక్క, సారలమ్మ ఆలయ ఆధునీకరణ

మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క, లక్ష్మణ్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆసియా ఖండములో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలు వారి మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్ తో కలిసి మంత్రి గారు సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు.

భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఈ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిశీలించారని, వచ్చే వారంలో ముఖ్యమంత్రి గారు స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బొగ్గుగనులు పొందితే సంస్థకు, సర్కారుకు లాభదాయకమే

## ఇకపై బొగ్గు గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుంది

వేలంపాటలో బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డుకాలం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇకపై జరిగే బొగ్గు గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "ఇప్పటివరకు వేలంపాటలో పాల్గొనలేకపోవడం వల్ల సింగరేణి రెండు పెద్ద బొగ్గు బ్లాకులతో పాటు 60 వేల కోట్ల రూపాయల రెవెన్యూ కోల్పోయింది. సింగరేణి వేలం పాటలో బ్లాకులు పొందాలని, అందుకు అనుమతించాలని కార్మిక సంఘాలు, సింగరేణి బోర్డు కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. సింగరేణి సంస్థలో పనిచేసే 40,000 మంది కార్మికుల, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్తు, సింగరేణి మనుగడ దృష్ట్యా ఇకపై వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని నిర్ణయించామని" రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడను, రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై కేంద్ర బొగ్గు శాఖ నిర్వహించే బొగ్గు గనుల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని, కొత్త బ్లాకులు సాధించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ .. గతంలో సింగరేణి ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు మొత్తం సింగరేణికి సొంతమై ఉండేవని, కానీ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని బొగ్గు బ్లాకులను వేలంపాట మార్గం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు కేటాయించడం ప్రారంభించిందని అయితే పలు రకాల భ్రమలు, అపోహలు, భావోద్వేగాల కారణంగా సింగరేణిని ఈ వేలంపాటలో పాల్గొనకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ వేలంపాటలో పాల్గొనకుండా ఉన్నందువల్ల సింగరేణి గనుల పక్కనే ఉన్న రెండు పెద్ద బ్లాకులు సత్తుపల్లి, కోయగూడెం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, తద్వారా సింగరేణికి రూ. 60 వేల కోట్ల రెవెన్యూ ను, రూ. 15 వేల కోట్ల లాభాలను కోల్పోయింది అన్నారు. ఇది చాలా ఘోర తప్పిదమని ఆయన విమర్శించారు. వేలంలో సింగరేణి పాల్గొనకపోతే అది ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చుతుందని చెప్పారు. వేలంలో ప్రైవేట్ వ్యక్తులకు బ్లాక్ లు దక్కినా రాష్ట్రానికి రాయల్టీ వస్తుందని, అదే సింగరేణి వేలంలో గనులు దక్కించుకుంటే 40 వేల మంది ఉద్యోగులు, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్ కు బాటలు వేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కి మనుగడ ఉంటుందన్నారు. వేలంలో కేంద్రానికి వచ్చే ఆదాయం ఉండదన్నారు. దేశంలోని ఇతర రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ సంస్థలు బొగ్గు వేలంపాటలో పాల్గొని బ్లాకులు సాధిస్తున్నప్పుడు సింగరేణి కూడా పాల్గొంటే తప్పేమిటి? అన్నారు. పైగా వేలంలో బ్లాకులు పొందినందువల్ల సింగరేణి సంస్థకు అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపం లో లాభం చేకూరనుందని అలాగే టాక్స్ ల రూపంలో కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుంది అన్నారు. సింగరేణిలో ప్రస్తుతం 38 గనులు ఉన్నాయని కానీ ఈ గనులలో బొగ్గు నిల్వలు తరిగిపోతూ ఉండటం వల్ల మరో ఐదేళ్లలో పది గనులు మూతపడనున్నాయని, తద్వారా ఎనిమిది వేల మంది ఉద్యోగులు అవసరానికి మించి ఉంటారన్నారు. వారి ఉద్యోగ భద్రత కోసం కొత్త గనులు అవసరమన్నారు. ప్రస్తుతం సింగరేణి 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తోందని కొత్త బ్లాకులు రానట్లయితే ఈ ఉత్పత్తి సగానికి పైగా పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి సింగరేణి సంస్థ పై ఆధారపడి ఉన్న 40వేల మంది కార్మికులు, పరోక్షంగా ఆధారపడి ఉన్న 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థ మనుగడను కాపాడాలన్న ఉద్దేశంతో ఇకపై జరిగే ఏ వేలంపాటలో అయినా సరే సింగరేణి సంస్థ పాల్గొనే విధంగా అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు."సింగరేణి గ్లోబల్ " పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగలోకి ప్రవేశం కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాక సింగరేణి సంస్థ థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్తు, గ్రీన్ ఎనర్జీ రంగాలలో కూడా ప్రవేశిస్తుందని శ్రీ భట్టి విక్రమార్కమల్లు వెల్లడించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేరిట సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ల ఏర్పాటులో ముందుకు సాగుతోందన్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీని కూడా నియమించుకుందన్నారు.నేడు దేశీయంగా కీలక ఖనిజాలకు ఎంతో డిమాండ్ ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం రంగం సిద్ధం చేసిందన్నారు. ప్రపంచంలో ఎక్కడెక్కడ కీలక ఖనిజాల ఉత్పత్తికి అవకాశం ఉందో పరిశీలించడం కోసం సింగరేణి సంస్థ ఒక ఏజెన్సీని కూడా నియమించుకుందని, ఆ ఏజెన్సీ ఇచ్చే లాభదాయక సూచనలను పరిగణనలోకి తీసుకొని "సింగరేణి గ్లోబల్" పేరుతో ప్రపంచంలోని పలు దేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తిని సింగరేణి సంస్థ ప్రారంభించనుందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం రాగి అన్వేషణ కు సింగరేణి సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఇటీవల జరిగిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు లోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి అన్వేషణకు 37.75% రాయల్టీతో లైసెన్సు సాధించిందని అన్వేషణ పనులు త్వరలో ప్రారంభిస్తుందన్నారు. అన్వేషణ తర్వాత ఆ ప్రాంతంలో ఎవరు ఆ గనులను చేపట్టిన సరే ఆ గనుల పూర్తి కాలం వరకు 37.75 రాయల్టీని సింగరేణికి చెల్లిస్తూ ఉంటారని, ఇది సింగరేణి కి ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణి ప్రస్తుత గనులు, బొగ్గు ఉత్పత్తి, ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. సింగరేణి సంస్థలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే సామర్థ్యం, నైపుణ్యం కలిగిన కార్మికులు, అధికారులు ఉన్నారని అయితే బొగ్గు బ్లాకులు లేకపోవడం వల్ల ఇది సాధ్యం కావడంలేదని, ఇకపై వేలంపాటలో పాల్గొనటానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలపడం వల్ల కొత్త బ్లాకులను సింగరేణి సంస్థ చేపట్టడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఇందుకు సింగరేణి సంస్థ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన తన ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో
# గురువులే మార్గదర్శకులు

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆందోల్ మండలం ,సంగుపేటలోని లక్ష్మీదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ– ప్రభుత్వం విద్య , వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందోల్ నియోజక వర్గాన్ని విద్య , వైజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . నియోజక వర్గంలో బాలికల విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు . ఇప్పటికే మహిళా పాలిటెక్నిక్ కాలేజ్‌లు, నర్సింగ్ కాలేజీలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్‌లు, గురుకులాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు , సుమారు 160 ఎకరాల్లో జేఎన్టీయూ ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . మెరుగైన విద్య, ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా . ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిదే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. సమాజంలో మార్పు తేవడంలో, సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని అన్నారు . విద్యార్థులకు శాశ్వత దిశానిర్దేశం చేసే వారు ఉపాధ్యాయులు. గురువు అనేది సమాజానికి ఆదర్శం చూపించే వ్యక్తి. 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్న శ్లోకం ఈ సత్యాన్ని ప్రతిపాదిస్తోంది అని మంత్రి పేర్కొన్నారు. విద్య, వైద్యరంగాలు ప్రతి కుటుంబానికి మౌలిక అవసరాలని ఆయన హితవు పలికారు. విద్యార్థుల్లో నైపుణ్యం, ప్రమాణాలతో కూడిన బోధన ద్వారా మాత్రమే లక్ష్యం సాధన దిశగా నడిపించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలే దేశానికి నిజమైన ఆస్తి కాబట్టి వారిని సమగ్రంగా తీర్చిదిద్దడంలో గురువుల భూమిక మరువరానిదని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తూ, వారి సేవలను మంత్రి ప్రశంసించారు. సమాజాన్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే కర్తవ్యభారం ఉపాధ్యాయులదేనని గుర్తుచేస్తూ, అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో మరింత కృషి చేస్తూ, తమ వృత్తి పట్ల సమగ్ర నిబద్ధతతో ముందుకు సాగాలని కోరారు.ఈ వేడుకల్లో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్‌ల ఏర్పాటు

● పది పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి ● విద్యారంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

● భూపాలపల్లి జిల్లా మహాముత్తారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

● రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/మహ ముత్తారం సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏ ఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీబీవి జూనియర్ కళాశాల భవన ప్రారంభోత్సవం,మండలంలోని వివిధ గ్రామాల్లో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి, 72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు, 7 గ్రామ పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నాణ్యమైన విద్యాబోధనకు డీఎస్సీ నిర్వహించి టీచర్ల నియామకం చేపట్టామని,10 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు. విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామని విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. నా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది లేకపోవడం వల్ల నేను ఆంగ్లమాధ్యమంలో చదివానని, నాలాగే విద్యార్థులు ఇంగ్లీష్ లో చదవాలని, బాలికా విద్యకు ఇబ్బంది కలగకూడదని విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని, చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు.గ్రామంలో ఒక్కరు చదువుకున్నా వారు మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే బాగుపడుతుందని తెలిపారు. 10 వతరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కెజిబివిలో 10 వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏ.ఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.భవన నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి. గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహా ముత్తారం మండలం బోర్లగూడెంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్ వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, అంగన్ వాడి కేంద్రాలు, పంచాయతీ భవనాలు వంటి ప్రజా సదుపాయాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర సభ్యులు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజా బాపు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిర్మల సమ్మయ్య, పి ఆర్ ఈఈ వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిర్మల సమ్మయ్య, డీఈఓ రాజేందర్,, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసరావు కెజిబివి ఎస్ ఓ పుష్పవతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళాశక్తి ద్వారా
# మహిళలకు మంచి అవకాశాలు

కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు మంచి అవకాశాలు కల్పిస్తోందని కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.దేశ జీడీపీ పెరగాలంటే మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావాలని కోరారు. మహిళల్లో మల్టీ టాస్కింగ్ నైపుణ్యం, ధైర్యం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఇంట్లోని ప్రతి మహిళకు అవకాశాలు ఇవ్వడం సమాజం బాధ్యత అని గుర్తుచేశారు. నా కుటుంబంలో ఉన్న మహిళలు కూడా విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగానే ఉన్నారని మంత్రి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్రాలో సీఐఐ ఇండియన్ ఉమెన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం కోసం సీఐఐ ఎంతో కృషి చేస్తోందని పేర్కొన్నారు. చిన్న మొత్తంతోనే వ్యాపారం మొదలు పెట్టి, దాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని యువతకు సలహా ఇచ్చారు. తప్పు నిర్ణయాలు కూడా జీవితానికి పాఠాలు నేర్పుతాయని చెప్పారు. గ్రామీణ మహిళల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారికి ప్రోత్సాహం అందిస్తే దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. మహిళల శక్తిని వేదికలపై మాత్రమే కాకుండా ప్రతి ఇంట్లో గుర్తించి, అవకాశాలు ఇవ్వడం మనందరి బాధ్యత అని మంత్రి డా. వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

# ట్రైబల్ వెల్ఫేర్‌లో పెండింగ్‌లో ఉన్న రూ. 11 కోట్ల బకాయిలు విడుదల

● బీఆర్ఎస్ సర్కార్ ఎస్సీ, ఎస్టీలను విస్మరించింది ● విద్యార్థుల, ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తెచ్చాను

● సీనియర్ ఐఏఎస్ అధికారి సవ్యసాచి ఘోష్‌ను నియమించారు ● ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ట్రైబల్ వెల్ఫేర్‌లో పెండింగ్ ఉన్న రూ. 11 కోట్ల బకాయిలు విడుదల చేశామని ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ ఎస్సీ, ఎస్టీ లను విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలు, విద్యార్థులకు సీఎం దృష్టికి తెచ్చానని, సీనియర్ ఐఏఎస్ అధికారి సవ్యసాచి ఘోష్ ను నియమించారన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్స్ పార్ట్‌టైమ్ సబ్జెక్ట్ అసోసియేట్స్‌కి రెమ్యునరేషన్ విడుదల చేశామన్నారు. టీజీటబ్ల్యుఆర్ఈఐ సొసైటీకి చెందిన కాంట్రాక్టు, ఔట్‌సోర్స్, పార్ట్‌టైమ్ సిబ్బందికి, సబ్జెక్ట్ అసోసియేట్స్, హెడ్‌ఆఫీస్‌లో పనిచేస్తున్న సిబ్బందికి, అలాగే స్వీపింగ్, శానిటేషన్, కేటరింగ్ సేవలకు సంబంధించి రెమ్యునరేషన్, సర్వీస్ ఛార్జీలు విడుదల చేశామని తెలిపారు. ముఖ్యంగా ఈ జూలై, ఆగస్టు 2025 నెలలకుగాను కాంట్రాక్టు ఔట్‌సోర్స్ సిబ్బంది కోసం రూ. 11.53 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్%-%ఆగస్టు 2025 కాలానికి సబ్జెక్ట్ అసోసియేట్స్, సీనియర్ ఫ్యాకల్టీ, గేమ్స్ కోచ్‌లు మొదలైన వారికి 2.38 కోట్లు విడుదల చేశామని, జూలై, ఆగస్టు%-%2025 నెలలకుగాను హెడ్‌ఆఫీస్‌లో పనిచేస్తున్న సిబ్బందికి 22 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. జూలై%-%2025 వరకు స్వీపింగ్, శానిటేషన్, కేటరింగ్ సేవలకు 1.04 కోట్లు సర్వీస్ ఛార్జీలుగా విడుదల చేశాం. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించిన 9 కోట్ల రూపాయలు విడుదల చేశాం 18 నియోజకవర్గాలల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ప్రారంభం అయ్యాయి. గత ప్రభుత్వం ప్రగతి భవన్ కట్టుకోవడానికి నిధులు ఉన్నాయి కానీ...ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించలేదు. మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభించటం కాకుండా గ్రీన్ ఛాలెంజ్ ద్వారా మా ప్రభుత్వం నిధులు కేటాయించింది. స్కూల్స్,పిల్లల విషయంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయకూడదు....సలహాలు, సూచనలు ఇవ్వొచ్చు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో ఎప్పుడు సంప్రదించక పోగా కనీసం భోజనం కూడా చేయలేదన్నారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎస్సీ, ఎస్టీ శాఖలకు నిధులు కేటాయించాలి అని కేంద్రాన్ని కోరాం. స్కాలర్‌షిప్ ల్లో కేంద్రం వాటా పెంచాలి అని కేంద్రాన్ని కోరాం. చదువుకుంటూ కంపిటేటివ్ ప్రిపేర్ అయ్యే వారి కోసం అశోక్ నగర్ ప్రాంతంలో నూతన ఎస్సీ హాస్టల్ ప్రారంభించాలనే ఆలోచన మా ప్రభుత్వము చేస్తోంది .హైదరాబాదు నగరంలోని సిఎస్ఆర్ ఫండ్ తో సొంత భవనాలు నిర్మించాలి అని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. గ్రూప్ 1 విషయంలో బట్ట కాల్చి మీద వేయడం కాదు....ఆధారాలు ఉంటే నిరూపించాలి, బయటపెట్టాలి. పిల్లల భవిష్యత్తు విషయంలో తప్పు చేయం. అనవసరంగా ప్రభుత్వం పై ఆరోపణలు చేసే వారి విజ్ఞతకే వదిలేస్తున్నా. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణ దశలో ఉన్నాయి. షేక్ పేట, ధర్మపురి ల్లో 24 లక్షల రూపాయలతో మోడ్రన్ కిచెన్లను పైలట్ ప్రాజెక్టు చేపడుతున్నామని మంత్రి అడ్లూరి వెల్లడించారు.



"పెద్దగా కలలు కనండి మరియు విఫలమవడానికి ధైర్యం చేయండి."
- నార్మన్ వాఘన్



"మిమ్మల్ని మీరు ముందుకు నెట్టండి, ఎందుకంటే మరెవరూ మీ కోసం దీన్ని చేయబోరు."
- మేరీ అన్నే రాడ్‌మాకర్



"విజయం సాధారణంగా దాని కోసం వెతకడానికి చాలా బిజీగా ఉన్నవారికి వస్తుంది."
- హెన్రీ డేవిడ్ థోరో

# ఆదాయ లక్ష్యాలు అందుకోవాలి

- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెరగాలి
- కమర్షియల్ టాక్స్ అధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ యంత్రాంగం యావత్తు కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం కమర్షియల్ టాక్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదాయం కోల్పోతున్న ప్రాంతాలను గుర్తించాలని, క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు, వ్యాపార లావాదేవీలను కేంద్ర కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి కమర్షియల్ ట్యాక్స్ శాఖ ప్రగతి పై సమీక్ష నిర్వహిస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు. %+ర% రేట్ రేషనలైజేషన్ ద్వారా రాష్ట్రము కోల్పోతున్న ఆదాయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జీఎస్టీ ఎగవేత దారుల పైన కఠినంగా వ్యవహరించాలని, అదేవిధంగా నిఘా వ్యవస్థ నిరంతరం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యం మూలంగా రాష్ట్ర ఆదాయానికి గండి పడే ప్రమాదం ఉందని అన్నారు. ఉన్నత స్థాయి అధికారులు నిత్యం ఏఐ టెక్నాలజీని వినియోగించుకుని పర్యవేక్షణ సాగించాలని ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా జరిగే లావాదేవీలు పన్నుల వసూలులో వస్తున్న సమస్యలను అధిగమించడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి కమర్షియల్ ట్యాక్స్ శాఖలోని ఎన్ఫోర్స్మెంట్, ఆడిట్ తదితర విభాగాల్లో సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ శాఖలో అంతర్గతంగా కమిటీలు వేసి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్,



ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, డిప్యూటీ కమిషనర్లు సౌజన్య, వాసవి, సంయుక్తారాణి, సునీత, గీత తదితరులు పాల్గొన్నారు.

16న హ్యూమన్ ట్రాఫికింగ్‌పై

# మీడియా అకాడమి వర్క్‌షాప్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా సెప్టెంబర్ 16, 2025 మంగళవారం ఉదయం 10:00 గంటలకు "హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్" అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేయబడింది. ఈ వర్క్‌షాప్‌లో "హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్" బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించనున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. సంస్థ ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు తేది:15.09.2025 మధ్యాహ్నం 1-00 గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు తమ మొబైల్ నెంబర్ ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977 కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.




# సింగరేణి ఎన్నికల్లో గెలిచేది మనమే..

అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తాం : కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం(ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం) జరిగింది. ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ఈ సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోందని కవిత ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని ఆమె జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని కవిత హెచ్చరించారు. 'కాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ... సింగరేణిలో తీవ్రమైన అవినీతికి పాల్పడుతున్నారు. ప్రతి కాంట్రాక్ట్ లో 25 శాతం అవినీతి జరుగుతోంది. 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోంది. ప్రభుత్వం స్పందించకుంటే మేమే సీబీఐకీ, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం. కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. ' అని కవిత అన్నారు.

టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదని చెప్పిన కవిత.. గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు.. వాపును చూసి బలుపు అనుకుంటున్నారని విమర్శించారు. ' నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచేంత సీన్ లేదు. సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోంది. హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయి. గతంలో కేసీఆర్ గారు చెప్పారనే టీబీజీకేఎస్ కు ఓటు వేశారు. కేసీఆర్ గారు ఇప్పుడు అధికారంలో లేరు.

సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పుడున్న టీబీజీకేఎస్ నాయకులు ఎందుకు పోరాటం చేయటం లేదో కార్మికులకు సమాధానం చెప్పాలి. ప్రతిక్షణం కార్మికుల కోసం ఫీల్డ్ లో ఉండి పనిచేసే వారే కార్మిక సంఘం గెలుస్తారు. టీబీజీకేఎస్ నాయకులు అవినీతి చేయొద్దని గతంలో నేను ఎన్నోసార్లు చెప్పాను. అయినా నాయకులు స్వార్థంతో అవినీతి చేశారు. కార్మిక సంఘాల్లో యువతను ప్రోత్సహించాలని కోరినా పట్టించుకోలేదు. సింగరేణి కార్మికులకు పైసా ఖర్చు లేకుండా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. దీని మీద టీజీబీఎస్ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. 'నిన్నటి దాకా ఉన్న సంఘంపైనే విమర్శలు ఏంటనీ కొందరు అనవచ్చు.. కానీ అక్కడ జరిగిన పరిస్థితులపై కచ్చితంగా మాట్లాడాల్సిన అవసరముంది. కేసీఆర్ గారు సింగరేణి సంస్థను కన్నబిడ్డలా చూసుకున్నారు.. వారి మార్గంలోనే హెచ్ఎంఎస్ కూడా పనిచేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి తీరుకు వ్యతిరేకంగా కొట్లాడుదాం. సింగరేణి లో వారసత్వ ఉద్యోగాలను తగ్గించేందుకు కొత్త కొర్రీలు పెడుతున్నారు. పదో తరగతి పాస్ కాలేదంటూ 470 అప్లికేషన్స్ ఆపేశారు.. చదువుతో సంబంధం లేకుండా వారసత్వ ఉద్యోగాలను నియమించాలి.

రాష్ట్రంలో ఉన్న మైన్స్, మినరల్స్ ను వినియోగించుకొని ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు సృష్టించాలి. సింగరేణి ప్రాంత ప్రజలకు దక్కాల్సిన నిధులను దారి మళ్లిస్తున్నారు. లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 వేల కోట్ల బకాయిలు పెట్టి నష్టాల్లోకి నెట్టేస్తోంది.. ఇలా చేస్తే సంస్థ భవిష్యత్ ఏం కావాలి? గతంలో సింగరేణి కార్మికుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంచుకోలేకపోయాం.. దానికి పరిష్కారంతో పాటు మెడికల్ బోర్డు తెచ్చుకునేందుకు పోరాటం చేద్దాం. సింగరేణి లో పనిచేయటమంటేనే ఎంతో రిస్క్ తో కూడుకున్నది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నాసరే వారికి పూర్తి స్థాయిలో భద్రత ఉండదు. సంస్థలో డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ విధానం కొనసాగాలి. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను మనుషులే కాదన్నట్లుగా చూస్తున్నారు. గతంలో నేను వారికి మినిమమ్ వేజెస్ వచ్చేలా కృషి చేశాను. సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమే. మహిళ కార్మికుల సంక్షేమం, వారి వసతుల కోసం కూడా పోరాటం చేద్దాం. హెచ్ఎంఎస్ లో సభ్యత్వాలు పెంచాలి. ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కూడా పెట్టుకుందాం. హెచ్ఎంఎస్, జాగృతి రెండు కళ్లలా పనిచేస్తాయి. హెచ్ఎంఎస్, జాగృతి కొత్త కాంబినేషన్. అదే విన్నింగ్ కాంబినేషన్ కాబోతుంది.' అని కవిత చెప్పుకొచ్చారు.

యాజమాన్యం మొండివైఖిరి వల్లే

# స్ట్రక్చర్ మీటింగ్ బహిష్కరించాం

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి యాజమాన్యం మొండివైఖిరి , ఉద్యోగుల సమస్యలపై కాలయాపన వలన స్ట్రక్చర్ సమావేశం బహిష్కరించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రకటించింది. గత సంవత్సర కాలంగా రెండు సార్లు డైరెక్టర్ (పా )తో ఒకసారి సీఎండీ బలరాం నాయక్ తో సమావేశం జరిగిన ఒప్పుకున్న అంశాలను కూడ సర్కులర్ ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదంటూ తాము ఆ సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపింది. స్వంతఇంటి పథకంపై కమిటీ వేసిన ఇంతవరకు ఒక సమావేశం జరుగ లేదు.దీనిపై 2009 వ సంవత్సరా%శీ%లో స్వంత యింటి పథకంపై సర్కు లర్ ఇచ్చిన అనాడు కార్మికులు ఇష్టం పడలేదు. దాన్నే అమలు చేయండి అంటే కాలయాపన చేయడం వలన కార్మికవర్గం నష్టపోతున్నది. మెడికల్ బోర్డు విషయంలో 10 సంవత్సరాలనుండి కొనసాగిన ఆనాడు లేని ఏసీబీ బూచి చూపి బోర్డు ఆపడం యాజమాన్యం చేసిన తప్పు, దీన్ని గతంలో లాగా మెడికల్ బోర్డు పెట్టాలి.

వాస్తవ లాబాలు ప్రకటించి అందులో 35 వాటా ప్రకటించాలి. ఇన్కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్ పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలి . అంటే సింగరేణి లో లాభల్లో వాటా ఇస్తున్నాము కాబట్టి ఇవ్వలేము అంటున్నారు.ఇది కరెక్ట్ కాదు. ఎన్నడూ లేనివిదంగా ట్రాన్స్ఫర్ పాలసీ తెచ్చి కార్మిలను ఇబ్బంది పెట్టె కార్యక్రమం.దీన్ని మార్చమంటే దీనిపై ఇలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ అధ్యక్షులు వి. సీతారామయ్య తెలిపారు.

# సర్కార్ నడుపుతున్నారా?, సర్కస్ నడుపుతున్నారా..?

- అసలు రాహుల్ గాంధీకి సిగ్గు లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 'ఓటు చోరీ' గురించి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణల కంటే, 'ఎమ్మెల్యేల చోరీ' కూడా చిన్న నేరం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫొటోలు పెట్టి మరీ.. కేటీఆర్ ఇవాళ(శుక్రవారం) సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ లో హాట్ కామెంట్స్ చేశారు. తమ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి పార్టీ మార్చిన ప్రతి ఎమ్మెల్యే.. రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలను స్వయంగా కలిశారని కేటీఆర్ ఫొటోలతో సహా పోస్ట్ చేశారు. వారితో తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి 'ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా?' అని కేటీఆర్ సెటైర్లు వేశారు.

'బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు ఇప్పుడు తాము కాంగ్రెస్‌లో చేరలేదంటున్నారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటున్నారు. మీరు దీన్ని ఒప్పుకుంటారా' అని కేటీఆర్ ప్రశ్నించారు. 'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అని ప్రశ్నించిన కేటీఆర్.. దీనికి రాహుల్ గాంధీనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, 'ఎమ్మెల్యేల చోరీ' కూడా చిన్న నేరం కాదని కేటీఆర్ మండిపడ్డారు. ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గులేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

సర్కార్ నడుపుతున్నారా?, సర్కస్ నడుపుతున్నారా?..

సర్కార్ నడుపుతున్నారా?, సర్కస్ నడుపుతున్నారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డి మీద కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల నగరంలో నిన్న ఒక చిన్నారి తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో పడిపోయింది. అదృష్టవశాత్తూ పాప ప్రాణాలు దక్కాయి. చేసిన తప్పును దిద్దుకోవాల్సిన మున్సిపల్ శాఖలోని మూడు విభాగాలేమో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. తప్పు హైడ్రాది అని జీహెచ్ఎంసీ ప్రకటిస్తే, తప్పు మాది కాదు జలమండలిది అని హైడ్రా చేతులు



దులుపుకుంది. ఆ వెంటనే అసలు మాకేం సంబంధం లేదని జలమండలి చేతులెత్తేసింది!.' అంటూ కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ లో విమర్శలు గుప్పించారు. 'మున్సిపల్ శాఖను కేవలం కాసుల వేటకు వాడుకోవడంలో రేవంత్ బిజీగా ఉంటే, ఆయన శాఖలోని విభాగాలేమో సమన్వయలేమితో నగరవాసులకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నాయి' అని కేటీఆర్.. బాలిక మ్యాన్ హోల్ లో పడిపోతున్న వీడియో ఉంచి ప్రభుత్వాన్ని విమర్శించారు.

## మేడారం జాతర నిర్వహణ, ఆధునీకరణ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల పూజారుల ఆలోచనల కు అనుగుణంగానే ఆధునీకరణ పనులను చేపట్టాలని నిర్ణయించాము అని పంచాయత్ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ, సీతక్క పేర్కొన్నారు.మాస్టర్ ప్లాన్ తుది నమూనా ఇంకా ఖరారు కాలేదుమేడారం ఆలయ ప్రాంగణ మూల స్వరూపంలో ఎలాంటి మార్పులు చేయడం లేదుభక్తుల రద్దీ నీ దృష్టిలో ఉంచుకొని ఆలయ ఆవరణలో స్వల్ప మార్పులు చేస్తున్నాంపూజారుల కోరిక మేరకు సమ్మక్క సారలమ్మ గద్దెల వరుస క్రమంలోని పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను ఏర్పాటు చేస్తున్నాం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు లను భక్తులందరూ దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం ఆదివాసి కోయ ఆచార సంప్రదాయాలు కట్టుబాట్లకు అనుగుణంగానే ఆధునికరణ పనులు చేపడుతాం మేడారం లో తల్లుల దర్శనానికి వచ్చే భక్తులకు సౌలభ్యంగా ఉండేలా ద్వారాలను విస్తరిస్తున్నాం అని మంత్రి సీతక్క తెలిపారు.

## ఇండియా-ఆఫ్రికా సీడ్ సమ్మిట్‌లో జామ్ జామ్స్ గ్రూప్‌కు విశిష్ట పురస్కారం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వ్యవసాయ విత్తన పరిశ్రమలో అగ్రగామిగా నిలిచిన జామ్ జామ్స్ గ్రూప్ తన విశిష్టమైన సేవలకుగాను ప్రతిష్టాత్మకమైన ఇండియా-ఆఫ్రికా సీడ్ సమ్మిట్ 2025లో "ది ఎంటర్‌ప్రైజ్ ఫర్ సీడ్ ప్రాసెసింగ్ అండ్ ప్యాకింగ్ అవార్డు" ను అందుకుంది. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు ప్రేరణదాత దినేష్ జామ్ జామ్ ఈ అవార్డును అందుకున్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు ఆధునిక విత్తన సాంకేతికత మధ్య ఉన్న అంతరాన్ని భర్తీ చేయాలనే లక్ష్యంతో తన ప్రయాణాన్ని ప్రారంభించిన జామ్ జామ్స్ గ్రూప్, విత్తన శుద్ధీకరణ మరియు కోల్డ్ స్టోరేజ్ పరిష్కారాల్లో విశేష అనుభవాన్ని సొంతం చేసుకుంది. ఈ గ్రూప్ తన కార్యకలాపాలను భారత్, బంగ్లాదేశ్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, టాంజానియా, కెన్యా, జాంబియా వంటి దేశాలకు విస్తరించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాలు, నిరంతర నూతన ఆవిష్కరణలు, నాణ్యతపై నిబద్ధతతో జామ్ జామ్స్ గ్రూప్ విత్తన ప్రాసెసింగ్ మరియు కోల్డ్ స్టోరేజ్ రంగంలో పయనీర్‌గా నిలిచింది. ఈ పురస్కారం జామ్ జామ్స్ గ్రూప్ సాధనలను మాత్రమే కాకుండా, ప్రపంచ ఆహార భద్రతను బలోపేతం చేయడంలో, వ్యవసాయ సమాజాలను శక్తివంతం చేయడంలో సంస్థ యొక్క దూరదృష్టిని కూడా ప్రతిబింబిస్తోంది.

# అన్నదాతల ఆత్మబంధువు కేసీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నదాతల ఆత్మబంధువు అని, కాంగ్రెస్ రైతుల పాలిట రాబంధువు అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అభివర్ణించారు. కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణ యుగం కాగా కాంగ్రెస్ రాకతో అన్నదాతల కు కన్నీటి యుగం వచ్చిందని ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్మూర్ లో పర్యటించిన మంత్రి వాకిటి శ్రీహరి యూరియా కు సంబంధించి అసంబద్ధ వ్యాఖలు చేశారని, వరిని సిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని డబ్బా కొట్టుకున్నారని ఆయన ఎద్దేవా చేస్తూ మంత్రి గ్రామాల్లో పర్యటించి రైతులను కలిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు.యూరియా కొరతపై రేవంత్ రెడ్డి సర్కారు కట్టుకథలు చెప్పుతోందని, 50సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం




రైతుబంధు, రైతు బీమా కల్పించి రైతుపక్షపాతిగా నిలిచారన్నారు. ప్రాజెక్టుల నుంచి కాలువల ద్వారా చెరువులను నింపుతూ ఆయకట్టు మొత్తం పచ్చనిపొలాలతో విలసిల్లేలా చేశారని, విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా తీర్చిన నేతగా పేరొందారని, ఆకస్మికంగా రైతు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5లక్షలు అందజేస్తూ రైతుబీమా రూపంలో అండగా నిలిచిన కేసీఆర్ రైతుల గుండెల్లో కొలువయ్యారని జీవన్ రెడ్డి అన్నారు. పంట చేతికొచ్చిన తర్వాత దళారులపాలు కాకుండా ప్రభుత్వం ద్వారానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరను అందించారని, ప్రతిచోటా రైతుకు వెన్నంటే ఉంటూ ఆత్మబంధువుగా నిలిచారని ఆయన తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం

సాధించిందే మిటి? అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.సమైక్య పాలనలో దండగలా మారిన వ్యవసాయాన్ని స్వరాష్ట్రంలో పండుగలా మార్చిన ఘనత కేసీఆర్ దన్నారు. దేశానికి వెన్నెముక అయిన అన్నదాతకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరాతో పాటు పుష్కలంగా సాగు నీటి వసతి కల్పించారని ఆయన గుర్తు చేశారు. అమలు చేసిన పథకాలలో ఏ ఒక్కటైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ఆయన నిలదీశారు. తెలంగాణ రైతుల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం పోతుందన్నారు. ఏ గ్రామం వెళ్లినా మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే తమ కష్టాలు పోతాయని రైతులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని జీవన్ రెడ్డి తెలిపారు.

# గ్రూప్-1 మోసం బహిర్గతం

- తెలంగాణ భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రూప్-1 మోసం బహిర్గతం అయ్యిందని, తెలంగాణ భవిష్యత్తుతో చెలగాటం ఆపాలని ప్రభుత్వాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, ఇటీవల హైకోర్టు వెలువరించిన 220 పేజీల తీర్పు తెలంగాణ యువతకు న్యాయం చేసిన తీర్పుగా అభివర్ణించారు. "ఈ పరీక్ష కేవలం మార్కుల గురించి కాదు. ఇది యువత భవిష్యత్తు, న్యాయం, విశ్వాసం గురించి. ప్రభుత్వమే అన్యాయం చేస్తే యువతకు న్యాయం ఎక్కడ దొరుకుతుంది?" అని ప్రశ్నించారు. హైకోర్టు పారా 369, పేజీ 182లో గ్రూప్-1 మైన్స్ పరీక్ష నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించలేదని పేర్కొంది. పారా 370, పేజీ 183లో టీజీపీఎస్సీ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగ యువత నష్టపోయారని వ్యాఖ్యానించింది. పారా 371, పేజీ 183లో రెండుసార్లు పరీక్ష రద్దయినా కమిషన్ పాఠం నేర్చుకోలేదని తేల్చింది. రెండు హాల్ టికెట్లు జారీ చేసి ఆడిట్ ట్రైల్ చెడగొట్టడం, అటెండెన్స్ డేటాలో గందరగోళం (21,075 / 21,085 / 20,161 అని వేర్వేరు సంఖ్యలు చూపించడం), కొన్ని సెంటర్లలో 35 మంది ఎంపిక అవ్వగా మరికొన్ని సెంటర్లలో కేవలం 5 మాత్రమే ఎంపిక కావడం, వరుస అభ్యర్థులకు ఒకే మార్కులు రావడం (1,369 కేసులు), ఇంగ్లీష్ క్వాలిఫైయర్ నియమాన్ని ఉల్లంఘించి ఫెయిల్ అయిన వారిని మెరిట్ లిస్టులో పెట్టడం వంటి అక్రమాలను కోర్టు గుర్తించింది. అనుభవంలేని రిటైర్డ్ ఫ్యాకల్టీ, కోచింగ్ ట్యూటర్లు మూల్యాంకనలో పెట్టడం గురించి వివరించారు. ఈ అన్యాయాల వల్ల నిజమైన అభ్యర్థుల నమ్మకం దెబ్బతిందని, తెలుగు మీడియం విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, కోచింగ్




మాఫియాలు, ప్రభావవంతులకే లాభమని, మెరిట్‌తో పాటు సామాజిక న్యాయం కూడా పణంగా పెట్టబడ్డాయని దాసోజు శ్రవణ్ అన్నారు. టీజీపీఎస్సీపై న్యాయపరమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం రిట్ అప్పీల్ దాఖలు చేయకూడదని, గ్రూప్-1 పరీక్ష మొత్తాన్ని రద్దు చేసి తరహా రక్షణ చర్యలతో మళ్లీ నిర్వహించాలని, జీఓ 29 రద్దు చేసి జీఓ 55 పునరుద్ధరించాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రిగారు, మీ ముందున్న రెండు మార్గాలు %-% ఒకటి: టీజీపీఎస్సీని కాపాడుతూ అక్రమాలను కొనసాగించడం. రెండోది: తెలంగాణ యువతతో నిలబడి వారి భవిష్యత్తును కాపాడడం. మీరు ఏది ఎంచుకుంటారు?" అని దాసోజు శ్రవణ్ అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు తుంగ బాలు, కదారి స్వామి యాదవ్, కొడంగల్ బీఆర్ఎస్ నేత మహిపాల్ పాల్గొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

EE, సర్కిల్-30, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.28/EE-30/SDZ/GHMC/2025-26, తేది: 11-09-2025

పని పేరు: 1. 2 పనులకు 2025 దసరా సందర్భంగా బతుకమ్మల నిమజ్జనం కోసం నీటి చెరువుల నిర్మాణం మరియు 2025 సంవత్సరానికి దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడం. **అంచనా వ్యయం రూ. లక్షలలో: 9.90 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ/బిడ్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం** : 15-09-2025 ఉ॥ 11.30 గం॥ల నుండి 18-09-2025 ఉ॥ 11.30 వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** **E.E.,** సర్కిల్-30, GHMC, సికింద్రాబాద్ , సెల్ నెం. :7331181426/ 7995468066. **సంబంధిత అధికారి చిరునామా:** శ్రీ. సుబ్రహ్మణ్య SVRNRD, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్, GHMC. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, GHMC

DIPR.RO.No.7937-PP/CL/Advt/1/2025-26 , Dt: 12-09-2025

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, GHMC, సెంట్రల్ జోన్, ఖైరతాబాద, హైదరాబాద్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

నిట్ నెం.39/SE(KZ)/GHMC/TA1/2025-26, తేది: 12-09-2025

**మొత్తం పనుల సంఖ్య: 1. పని పేరు: SW** డ్రెయిన్ - 1. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 78.00 లక్షలు. బిడ్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం** : 15-09-2025 మ॥ 3.00 గం॥లకు. **బిడ్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం:** 18-09-2025 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** SE(KZ),GHMC ఫోన్ నెం. 8790522144. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (KZ), GHMC

DIPR.RO.No.7937-PP/CL/Advt/1/2025-26 , Dt: 12-09-2025

**తెలంగాణ ప్రభుత్వం**
శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం, అమ్మాపురం గ్రా॥, చిన్న చింతకుంట మం॥, మహబూబ్‌నగర్ జిల్లా
బహిరంగ వేలము ప్రకటన

Lr.No. 120/SKSD/2025 తేది: 12-09-2025

ఇందుమూలముగా సమస్త వ్యాపారులకు తెలియజేయునది ఏమనగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానము గ్రా? అమ్మాపురం, మం? చిన్నచింతకుంట, మహబూబ్ నగర్ జిల్లా నందు 2025 2026 సం?నకు బ్రహ్మోత్సవాలకు గాను 1) కొబ్బరికాయలు విక్రయపు హక్కు 2) పూజాసామాగ్రి, పూలదండలు అమ్ముకొను హక్కులను బహిరంగ వేలము పాట ద్వారా ఇచ్చుటకు దేవాదాయ శాఖ వారు నిర్ణయించడమైనది. ఇట్టి బహిరంగ వేలము తేది: 18-09-2025 గురువారం ఉదయం 10:30ని?లకు శ్రీ సహాయ కమీషనర్ గారి కార్యాలయము నందు నిర్వహించబడును ఆసక్తి గల వారు వేలములలో పాల్గొనగలరని కోరడమైనది. **బహిరంగ వేలముల వివరములు.** క్ర. సంఖ్య: 1 నుండి 2. వివరములు: కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు. పూలు, పూలదండలు, పూజా సామాగ్రి, వాహనపూజ సామగ్రి, అమ్ముకొను హక్కు. **కాలపరిమితి:** 1) 01-10-2025 నుండి 30-09-2026, 01-10-2025 నుండి 30-09-2026 వరకు. **డిపాజిట్ రూ॥లు**: రూ. 5లక్షలు (డి.డి), రూ. 2 లక్షలు (డి.డి). **సామాగ్రి వివరములు:** కొబ్బరికాయ పెద్దది, అగర్బత్తులు కలిపి రూ. 35/- మాత్రమే. పూలదండ రూ. 100/-, పూజాసామగ్రి రూ. 30/-, చిన్న వాహనం రూ. 250/-, భారీ వాహనం రూ. 300/- షీల్డ్ కవర్ కొటేషన్స్, ఫ్లవర్ డెకరేషన్, లైటింగ్ డెకరేషన్, పేయింట్స్ వేయుట, చలువ పందిర్లు, ప్రింటింగ్ మెటీరియల్, టెంటు సామాగ్రి, పూజా సామాగ్రి, సి.సి. కెమెరాలలకు తేది: 24-09-2025నాడు సీల్డ్ కవర్ టెండర్లు ఓపెన్ చేయబడును. టెండర్ షెడ్యూల్డ్ నందు నియమ నిబంధనల ప్రకారము నిర్వహించబడును. శ్రీ కార్యనిర్వహణాధికారి కార్యాలయము, శ్రీ కురుమూర్తి దేవస్థానము, అమ్మాపూర్ గ్రామం, చిన్నచింతకుంట మండలము నందు నిర్వహించబడును.మరిన్ని వివరాలకు దేవస్థానం వారిని సంప్రదించగలరు. సెల్ నెం. 9701644244, 8897483788.

సం/- కార్యనిర్వహణాధికారి, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్, మహబూబ్ నగర్ జిల్లా

DIPR.RO.No.7959-PP/CL/Advt/1/2025-26 , Dt: 12-09-2025

**తెలంగాణ ప్రభుత్వం**
పురపాలక సంఘం కార్యాలయం, ఇస్నాపూర్, సంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నోటీసు నెం. ఇ1/55/2025-26, తేది: 12-09-2025

ఇస్నాపూర్ పురపాలక సంఘం-సంగారెడ్డి జిల్లా-ఇస్నాపూర్ పట్టణ పరిధిలో బతుకమ్మ పండుగ మరియు దేవి నవరాత్రులు సందర్భంగా వివిధ పనులను రేట్స్ నిర్ధారణ కొరకు అనుభవం కలిగిన ఏజెన్సీల నుండి ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఇఓఐ) ద్వారా పిలుచుట గురించి. క్ర.సంఖ్య 1 నుండి 7 వరకు. వివరణ: 1). మైక్ సెట్‌తో DJ 2 పిన్, పూర్తి సెటప్‌తో మానిటర్లు. 2. మైక్ సెట్‌తో DJ 5 పిన్, పూర్తి సెటప్‌తో మానిటర్లు 3. పూర్తి సెటప్‌తో మూమెంట్ DJ మానిటర్లు 4. ప్లాస్టిక్ కుర్చీలు 5. కార్పెట్‌లు (50x10) 6. ఫోకస్ లైట్లు 7. టేబుళ్లు 8. కార్పెట్‌లు (50x10) 9. సైడ్ వాల్స్ (18x10) **క్వాంటిటీ:** 1.00.

ఆసక్తి గల ఏజెన్సీలు తమ దరఖాస్తులను కమీషనర్, ఇస్నాపూర్ మునిసిపాలిటీ పేరున కార్యాలయానికి దాఖలు చేయవలసిన చివరి తేది: 16-09-2025 ఉ॥ 11.00 గం॥ల వరకు పంపగలరు. అదే విధముగా పూర్తి వివరములకు కమీషనర్, ఇన్నాపూర్, 8333888545ను సంప్రదించగలరు.

సం/- మునిసిపల్ కమీషనర్, ఇన్నాపూర్ మునిసిపాలిటీ

DIPR.RO.No.7993-PP/CL/Advt/1/2025-26 , Dt: 12-09-2025

# ఆధార్ మహాన్!

భారతదేశంలో ఆధార్ ఒక విప్లవాత్మక గుర్తింపు వ్యవస్థగా మారింది. ఈ ప్రాజెక్ట్ 2009లో ప్రారంభించబడింది, ప్రధానంగా పేదవర్గాల ప్రజలకు గుర్తింపు సౌకర్యం అందించడానికి. భారత ప్రభుత్వం, ముఖ్యంగా యూనైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యుపిఏ) పాలనలో, ఈ ప్రాజెక్ట్ ప్రారంభించబడింది. ప్రధానంగా యుఐడి ఏ ఐ (యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిట్స్ ఆఫ్ ఇండియా)అనే సంస్థ ద్వారా ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడింది. ప్రారంభ దశలో ఈ ప్రాజెక్ట్ అనేక సవాళ్లను ఎదుర్కొంది, కానీ నందన్ నీలకణి వంటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా కొనసాగింది.నందన్ నీలకణి, ఐటి రంగంలో ప్రముఖుడు, ఈ ప్రాజెక్ట్ ప్రారంభంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ఇన్ఫోసిస్ సంస్థలో భాగస్వామిగా ఉన్నారు మరియు యుఐడి ఏ ఐ స్థాపనకు నాయకత్వం వహించారు. ఆయన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ఆధార్ డేటాబేస్ను రూపొందించారు, ఇది ప్రపంచంలో అతిపెద్ద బయోమెట్రిక్ డేటాబేస్గా నిలిచింది. ఆయన ఆధార్ ద్వారా ప్రజల గుర్తింపును సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషించారు.
ఆధార్ ప్రాజెక్ట్ ప్రారంభంలో ప్రధానంగా పేదవర్గాల ప్రజలకు రేషన్, సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రభుత్వ సేవలు అందించ దానికి రూపొందించబడింది. తద్వారా, ప్రజలు తమ హక్కులను సులభంగా పొందగలుగు తున్నారు. ఆధార్ ద్వారా డూప్లికేట్ గుర్తింపులను నివారించడం, సబ్సిడీల సరళత, ప్రభుత్వ సేవలకు సులభమైన ప్రాప్తి వంటి అంశాల్లో దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.2016లో ఆధార్ చట్టం ద్వారా దీన్ని చట్టపరంగా గుర్తింపు పొందేలా చేశారు. ఈ చట్టం ద్వారా సబ్సిడీలు, ప్రభుత్వ పథకాలు అందించే సమయంలో ఆధార్ ఉపయోగించవలసిన నిబంధనలు ఏర్పడ్డాయి. ఈ చట్టం ద్వారా ఆధార్ వినియోగం మరింత విస్తరించింది.
ఇప్పటివరకు ఆధార్కు సంబంధించి అనేక చట్టపరమైన, గోప్యతా, విమర్శా సందర్భాలు ఎదు రయ్యాయి. తాజాగా, సుప్రీం కోర్టు బీహార్ రాష్ట్రం నిర్వహించిన ఎన్నికల జాబితా నవీకరణలో ఆధార్ను 12వ గుర్తింపు పత్రంగా అంగీకరించింది. కోర్టు తీర్మానం ప్రకారం, ఆధార్ను ఎన్నికల జాబితాలో గుర్తింపు కోసం ఉపయోగించవచ్చు, కానీ పౌరతా సాక్ష్యంగా కాదు. ఇది ఎన్నికల ప్రక్రియను సమగ్రం చేస్తూ ప్రజలకు హక్కులను కాపాడుతుంది. ఆధార్తో గుర్తింపు సాధించని వ్యక్తులు కూడా ఎన్నికల జాబితాలో చేరే అవకాశం పొందుతారు. ఆధార్ ప్రజలకు ఎన్నో విధాల లాభాన్ని అందిస్తుంది.సామాజిక సంక్షేమం,ఉద్యోగావకాశాలు, సబ్సిడీల సరళత, ప్రభు త్వ సేవలకు సులభమైన ప్రాప్తి వంటి అంశాల్లో దీని ఉపయోగం స్పష్టంగా ఉంది. సమాజం లోని పేదవర్గాల హక్కులను రక్షించడం, డూప్లికేట్ గుర్తింపులను నివారించడం, మోసపూర్వక ఆరోపణలను తగ్గించడం ఆధార్ ప్రధాన ప్రయోజనాలు. మొత్తానికి, ఆధార్ ప్రాజెక్ట్, నందన్ నీలకణి పాత్ర, ప్రారంభం, సాంకేతిక వ్యవస్థ, ప్రపంచంలో అతిపెద్ద గుర్తింపు వ్యవస్థగా ఉన్న గొప్పతనం, మరియు సుప్రీం కోర్టు తాజా తీర్మానం ఈ వ్యవస్థ ప్రాముఖ్యతను సూచిస్తు న్నాయి. సుప్రీం కోర్టు తీర్మానం ప్రజా హక్కులను పరిరక్షిస్తూ, ఎన్నికల ప్రక్రియను సమగ్రంగా, నిష్పక్షపాతంగా మార్చే దిశలో ఒక మైలురాయిగా నిలిచింది. ఇది ఆధార్ భవిష్యత్తులో మరింత బలాన్ని, సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను అందించడానికి దోహదపడుతుంది.
ఆధార్ అనేది కేవలం ఒక గుర్తింపు సంఖ్య మాత్రమే కాదు, అది ప్రతి వ్యక్తి జీవితానికి సంబంధించిన అనేక అంశాలను సక్రమంగా ట్రాక్ చేయగల వ్యవస్థ. ప్రతి ఆధార్ సంఖ్య వ్యక్తి జన్మ, కుటుంబ సమాచారం, చిరునామా, బయోమెట్రిక్ వివరాలు, బ్యాంక్ ఖాతా వంటి వివిధ అంశాలతో అనుసంధానించబడుతుంది. ఇది వ్యక్తి యొక్క ప్రభుత్వ సేవలు, సబ్సిడీలు, రేషన్, వైద్య, విద్య సంబంధిత సౌకర్యాలకు సులభమైన ప్రవేశాన్ని అందిస్తుంది. బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ వల్ల ప్రతి వ్యక్తి ప్రత్యేకతతో గుర్తింపు పొందుతాడు. వేలి ముద్ర లు, ఐరిస్ , ముఖ లక్షణాలు ఇలా ప్రతి వ్యక్తి ప్రత్యేక గుర్తింపును నిర్ధారిస్తాయి. దీని వలన డూప్లికేట్ ఖాతాలు, మోసపూర్వక లావాదేవీలు, అనుమానాస్పద కార్యకలాపాలు తక్షణమే గుర్తించబడతాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి రేషన్ డూప్లికేట్ గా పొందాలని ప్రయత్నించినా, ఆధార్ సిస్టమ్ వెంటనే దానిని గుర్తించి ఆ వ్యవహారాన్ని నిరోధిస్తుంది.ఆధార్ వ్యవస్థ నేరాల నివారణలో కూడా కీలకంగా ఉంటుంది. బ్యాంక్ ఖాతాలు, సబ్సిడీలు, పన్ను చెల్లింపులు, ఆన్లైన్ సేవలు అన్ని ఆధార్ ద్వారా ధృవీకరించబడతాయి. ఇది ఐడెంటిటీ ఫ్రాడ్,డబ్బు మోసాలు, నకిలీ లావాదేవీలు, మోసపూర్వక పథకాల వినియోగాన్ని నివారిస్తుంది. అవసరమైతే పోలీస్ మరియు భద్రతా శాఖలు ఆధార్ ద్వారా వ్యక్తి వ్యక్తిగత వివరాలు, లావాదేవీ చరిత్రను పరిశీలించి నేరాలను నివారించగలవు.సామాజిక లాభాలు కూడా విశేషంగా ఉన్నాయి. పేద వర్గాల ప్రజలకు సబ్సిడీలు, రేషన్, విద్య, వైద్య, ఇతర ప్రభుత్వ సేవలు సమయానికి చేరతాయి. ప్రతి వ్యక్తి తన గుర్తింపు ఆధారంగా లాభాలు పొందగలిగేలా మారుతుంది.ఆధార్ ద్వారా ప్రజలకు ఒకే సమయంలో డిజిటల్ గుర్తింపు లభిస్తుంది. ప్రజలు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో సులభంగా లావాదేవీలు చేయవచ్చు. విద్యార్థులు, ఉద్యోగులు, రవాణా, వైద్య, ఆన్లైన్ సేవలలో ఆధార్ ఆధారంగా తక్షణ గుర్తింపు సాధ్యమవుతుంది. ఇది ప్రజల జీవితాన్ని సులభతరం చేస్తుంది, అలాగే దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకతను పెంచుతుంది.
భవిష్యత్తులో ఆధార్ మరింత బలమైన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన వ్యవస్థగా మారుతుంది. ఆధార్ కు కొత్త సాంకేతిక పద్ధతులు, ఆధునిక బయోమెట్రిక్ పరికరాలు, సెక్యూరిటీ ప్రమాణాలు చేరినప్పుడు, నేరాల నిరోధకత మరింత సమర్థవంతం అవుతుంది. ప్రతి వ్యక్తి యొక్క సామాజిక, ఆర్థిక, చట్టపరమైన కార్యకలాపాలు ఒకట్రై, సాంకేతికంగా పరిశీలనకు దొరుకుతాయి.మొత్తంగా, ఆధార్ ద్వారా ప్రతి వ్యక్తి యొక్క వివరాలను సక్రమంగా, భద్రంగా పర్యవేక్షించవచ్చు. ఇది మోసపూర్వక దావీలు, మోసాలు, వ్యక్తిగత గుర్తింపు దుర్వినియోగం వంటి నేరాలను తగ్గిస్తుంది.సామాజిక సంక్షేమం, ఉద్యోగావకాశాలు, ప్రభుత్వ సబ్సిడీల సరళత, సేవలకు సులభమైన ప్రవేశం, భద్రతా ప్రమాణాలు అన్నీ ఆధార్ ద్వారా మరింత బలపడతాయి. ఆధార్ సిస్టమ్ దేశానికి ఒక సమగ్ర గుర్తింపు, భద్రత, సామాజిక మరియు ఆర్థిక లాభాలను అందించే ఒక అద్భుత సాధనంగా నిలిచింది.
ప్రపంచంలో వ్యక్తులను గుర్తించడానికి వివిధ దేశాల్లో విభిన్న విధాల గుర్తింపు పద్ధతులు ఉన్నాయి. ఉదాహరణకు, అమెరికాలో ప్రతి పౌరునికి ప్రత్యేక సంఖ్యను ఇచ్చే సామాజిక భద్రతా పత్రం ఉంటుంది, ఇది పన్నులు, ప్రభుత్వ భద్రతా, వృద్ధాప్య భవిష్యత్తు ఫండ్ల కోసం ఉపయోగపడుతుంది. అయితే, ఆ పత్రం పూర్తి భౌతిక లక్షణాల ఆధారంగా పనిచేయదు కాబట్టి గుర్తింపు మోసాలు, ద్విగుణిత దావీలు, మోసపూర్వక లావాదేవీలు ఇంకా జరుగుతుంటాయి.ఇటలీ, కెనడా, సింగపూర్ వంటి దేశాలలో కూడా గుర్తింపు వ్యవస్థలు ఉన్నాయి, కానీ అవి ఎక్కువగా ప్రభుత్వ సేవలకు మాత్రమే పరిమితం అవుతాయి. ఈ దేశాల్లో వ్యక్తుల పూర్తి బయోమెట్రిక్ వివరాలు, ఆర్థిక, సామాజిక, వైద్య, విద్యా లావాదేవీలు ఒకసారిగా పర్యవేక్షించబడవు. అందువల్ల, మోసాలు, ద్విగుణిత గుర్తింపులు, వృద్ధ లావాదేవీల నివారణ పూర్తిగా సాధ్యంకాదు. భారతదేశంలో ఆధార్ ప్రత్యేకత కలిగిన గుర్తింపు వ్యవస్థ. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ ఆధారిత గుర్తింపు వ్యవస్థ. లక్షల కోట్ల మంది భారతీయుల కోసం వేళ్ల ముద్రలు, కంటి ఇరిస్, ముఖ లక్షణాలు తదితరాలు ఉపయోగించి ప్రతి వ్యక్తి ప్రత్యేకంగా గుర్తించబడతారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో అన్ని లావాదేవీలు ఒకే సిస్టమ్లో పర్యవేక్షించబడతాయి. ద్విగుణిత ఖాతాలు, మోసపూర్వక లావాదేవీలు, వృద్ధ దావీలు, వ్యక్తిగత గుర్తింపు దుర్వినియోగం వంటి సమస్యలు చాలా తగ్గుతాయి.మరింత ముఖ్యమైన అంశం, ఆధార్ ద్వారా ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు, సబ్సిడీలు, బ్యాంకింగ్, విద్య, వైద్య సేవలు సులభంగా అందుతాయి. ఇది దేశంలో సామాజిక, ఆర్థిక పారదర్శకతను పెంచుతుంది. ఇతర దేశాల గుర్తింపు విధానాలతో పోలిస్తే, ఆధార్ భద్రత, సమగ్రత, ఉపయోగకరతలో అత్యుత్తమంగా నిలిచింది.మొత్తానికి, ఆధార్ ప్రాజెక్ట్ భారతదేశానికి మాత్రమే కాక, ప్రపంచంలోనే అత్యంత సమగ్ర, భద్రతా ప్రమాణాలు కలిగిన గుర్తింపు వ్యవస్థగా నిలిచింది. ఇది ద్విగుణిత గుర్తింపులు, మోసపూర్వక దావీలు, వృద్ధ లావాదేవీలు, వ్యక్తిగత గుర్తింపు దుర్వినియోగం వంటి నేరాలను తగ్గిస్తుంది. ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభతరం చేస్తుంది మరియు దేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థను బలపరుస్తుంది. సుప్రీం కోర్టు తీర్మానాలు ఆధార్ ప్రాముఖ్యతను మరింత స్పష్టంగా సూచిస్తున్నాయి. ఆధార్ భవిష్యత్తులో ప్రజల హక్కులను పరిరక్షిస్తూ, సమగ్ర గుర్తింపు, భద్రత, సామాజిక, ఆర్థిక లాభాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.సుప్రీం కోర్టు తీర్మానం ఆధార్ యొక్క ఉపయోగాన్ని ఎన్నికల ప్రక్రియలో గుర్తింపు కోసం చట్టపరంగా అంగీకరించింది.ఇది గొప్ప తీర్పు. ప్రభుత్వాలు కూడా తామే స్వయంగా ఇలాంటి చర్యలు చేపడితే ఆధార్ ఇంకా సమగ్రం అవుతుంది. ఇది ప్రజా హక్కులను పరిరక్షిస్తూ, సమగ్ర మరియు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు దోహదపడుతుంది. ఆధార్ భవిష్యత్తులో సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు, భద్రతా వ్యవస్థకు కీలక మద్దతుగా నిలుస్తుంది.



# పెట్టుబడుల వెల్లువ

■ చరిత్ర, సంస్కృతి, కుటుంబ బంధాలతో ముడిపడిన మారిషస్ బంధం ■ సముద్ర భద్రత, వ్యూహాత్మక స్థాయిలో భారత్కు నమ్మకమైన భాగస్వామి ■ అక్కడి జనాభాలో పెద్ద శాతం భారతీయ మూలాలు కలిగినవారు ■ బారత్లో ఉద్యోగాలు సృష్టించడానికి, మౌలిక వసతులు మెరుగుపరచడానికి సహాయం ■ గత రెండు దశాబ్దాలలో మారిషస్ నుండి భారత్ కు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి

**తేజస్వి**
**హైదరాబాద్**

భారతదేశం–మారిషస్ సంబంధాలు కేవలం రాజకీయం లేదా వాణిజ్యంతో మాత్రమే పరిమితం కావు. ఇవి చరిత్ర, సంస్కృతి, కుటుంబ బంధాలతో ముడిపడి ఉన్నాయి. మారిషస్ జనాభాలో అధికశాతం భారత మూలాలు కలిగినవారు ఉండటమే దీనిప్రత్యేకత. అందుకే ఈ రెండు దేశాల మధ్య అను బంధం ఎప్పుడూ ఆత్మీయంగా ఉంటుంది.ఇటీవలి కాలంలో ఈ సంబంధాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకవైపు మారిషస్ భారత్కు ప్రధాన పెట్టుబడి (ఎఫ్డిఐ ) వనరుగా నిలుస్తోంది. మరోవైపు సముద్ర భద్రత, వ్యూహాత్మక స్థాయిలో భారత్కు నమ్మకమైన భాగస్వామిగా మారిషస్ ముందుకు వస్తోంది. ప్రపంచ రాజకీయాల్లో భారత మహాసముద్రం కీలకంగా మారిన ఈ రోజుల్లో, మారిషస్తో స్నేహం భారత్కు రెండు దారుల్లో ఉపయోగపడుతోంది ు ఆర్థిక అభివృద్ధికీ, భద్రతా వ్యూహాలకీ. ఈ బలమైన అనుబంధం చైనా వంటి శక్తుల పెరుగుతున్న ప్రభావానికి ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది.
భారతదేశం మరియు మారిషస్ మధ్య ఉన్న సంబంధాలు ఎన్నో దశాబ్దాల నుండి ఉన్నాయి. మారిషస్లో నివసించే జనాభాలో పెద్ద శాతం భారతీయ మూలాలు కలిగినవారు కావడం ఈ బంధాన్ని మరింత ఆత్మీయంగా మార్చింది. అక్కడి సంస్కృతి, ఆచారాలు, పండుగలు కూడా భారతీయ సంప్రదాయాలను గుర్తు చేస్తాయి. ఈ నేపథ్యం వల్లే భారత్%–%మారిషస్ సంబంధాలు కేవలం రాజకీయాలు లేదా వాణిజ్యానికి పరిమితం కాకుండా కుటుంబ సంబంధాల్లా గాఢంగా ఉన్నాయి.ఇటీవలి కాలంలో ఈ బంధానికి కొత్త రూపు వచ్చింది. మారిషస్ భారత్ కు ముఖ్య పెట్టుబడి వనరుగా మారింది. సింగపూర్ తో పాటు మారిషస్ నుంచే భారత్ కి పెద్దఎత్తున విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వస్తున్నాయి. ఈ పెట్టుబడులు భారత్ లో కొత్త పరిశ్రమలు ప్రారంభించడానికి, ఉద్యోగాలు సృష్టించడానికి, మౌలిక వసతులు మెరుగుపరచడానికి సహాయపడుతున్నాయి. గత రెండు దశాబ్దాలలో మారిషస్ నుండి భారత్ కు వచ్చిన మొత్తం పెట్టుబడి లక్షల కోట్ల రూపాయలు అవుతుందని గణాంకాలు చెబుతున్నాయి. దీని వల్ల భారత్ లో ఆర్థిక వ్యవస్థ మరింత బలపడింది.
భారతదేశం కూడా మారిషస్ కు పెద్ద ఎత్తున సహకారం అందిస్తోంది. ఇటీవల భారత్ ప్రకటించిన 680 మిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీ దీనికి ఉదాహరణ. ఈ సహాయం ఆరోగ్యం, రవాణా, పోర్టులు, సముద్ర భద్రత వంటి రంగాల్లో మారిషస్ అభివృద్ధికి ఉపయోగపడనుంది. భారత్ ఇప్పటికే మారిషస్ కోస్ట్ గార్డ్ కి శిక్షణ ఇవ్వడం, రక్షణ పరికరాలు అందించడం, సముద్ర పర్యవేక్షణలో సహకరించడం వంటివి చేస్తోంది. మారిషస్ లోని ఆగాలేగా దీవిలో భారత్ నిర్మించిన కొత్త రన్వే, జెట్టీలు కూడా ఇరుదేశాల వ్యూహాత్మక సహకారానికి నిదర్శనం.ఇవన్నీ కలిపి చూస్తే భారత్ –మారిషస్ బంధం ద్వంద్వ లాభాన్ని ఇస్తోంది. ఒకవైపు పెట్టుబడులు పెరగడం వల్ల భారత్ ఆర్థికంగా బలపడుతోంది. మరోవైపు సముద్ర భద్రతలో మారిషస్ తో కలసి పనిచేయడం వల్ల భారత మహాసముద్రంలో చైనా ప్రభావాన్ని ఎదుర్కొనే స్థాయి భారత్ కి వస్తోంది. మారిషస్ చిన్న దేశం అయినప్పటికీ దాని భౌగోళిక స్థానం చాలా ప్రాధాన్యమైంది. అక్కడ ఉన్న పోర్టులు, దీవులు సముద్ర మార్గాల పర్యవేక్షణకు కీలకం.భారత మహాసముద్రంలో జరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకుంటే ఈ సంబంధాలు ఇంకా బలపడతాయి. చైనా ఒకవైపు కొత్త పోర్టులు నిర్మిస్తూ, ప్రభావం పెంచుకుంటూ ఉండగా, భారత్ మారిషస్ వంటి నమ్మకమైన మిత్ర దేశాలతో చేతులు కలిపి సమతౌల్యం సాధిస్తోంది. ఇది కేవలం రక్షణ పరమైన విషయం కాదు, వాణిజ్యం, ఇంధన సరఫరాలు, సముద్ర వనరుల వినియోగం అన్నీ ఈ సహకారంతో మరింత స్థిరంగా మారుతున్నాయి.
భారతదేశం విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ప్రధాన కేంద్రంగా మారింది. దీనిలో సింగపూర్, మారిషస్, అమెరికా, నెదర్లాండ్స్, జపాన్ వంటి దేశాలు ముఖ్యమైన స్థానం సంపాదించాయి. గణాంకాల ప్రకారం గత దశాబ్దంలో భారత్కు వచ్చిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో సింగపూర్ మొదటి స్థానంలో ఉంది. దాని తరువాత మారిషస్ రెండో స్థానంలో నిలుస్తోంది. ఉదాహరణకు 2023%–%24 ఆర్థిక సంవత్సరంలోనే భారత్కు వచ్చిన పెట్టుబడుల్లో సింగపూర్ వాటా సుమారు 25 శాతం కాగా, మారిషస్ వాటా 20 శాతానికి దగ్గరగా ఉంది. మిగతా వాటాను అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమి ంట్స్, జపాన్ వంటి దేశాలు కలిపి ఉన్నాయి.మారిషస్ నుండి పెట్టుబడులు రావడానికి ఒక ప్రత్యేక కారణం ఉంది. అక్కడి పన్ను విధానం భారతీయ కంపెనీలకు అనుకూలంగా ఉండటం వల్ల అనేక సంస్థలు తమ పెట్టుబడులను మారిషస్ మార్గం ద్వారా భారత్లో పెట్టడానికి ఇష్టపడుతున్నాయి. దీని వల్ల ఐటీ, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, ఔషధ పరిశ్రమలు వంటి రంగాల్లో పెద్ద మొత్తంలో మూలధనం ప్రవేశించింది. ఇది కేవలం పెద్ద కంపెనీలకే కాకుండా చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు కూడా కొత్త అవకాశాలను తెచ్చింది. భారత ప్రభుత్వం కూడా ఈ పెట్టుబడులను మరింత ప్రోత్సహించేందుకు పలు చర్యలు తీసుకుంటోంది. మౌలిక వసతుల నిర్మాణం, డిజిటల్ సదుపాయాల విస్తరణ, పన్ను రాయితీలు వంటి సవరణలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయి. మారిషస్ నుండి పెట్టుబడులు పెరగడం వల్ల భారత్లో కొత్త పరిశ్రమలు స్థాపించబడి, లక్షల సంఖ్యలో ఉద్యోగాలు సృష్టించబడ్డాయి.ఇటీవల భారత్ మారిషస్కు ఇచ్చిన ఆర్థిక సహాయం ఈ పెట్టుబడుల ప్రవాహాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. భారత్ అందిస్తున్న 680 మిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీతో మారిషస్ ఆర్థికంగా బలపడితే, అక్కడి వ్యాపార వాతావరణం ఇంకా మెరుగుపడుతుంది. దాంతో పెట్టుబడులు రెండు వైపులా పెరిగే అవకాశం ఉంటుంది. ఈ సహకారం ద్వైపాక్షిక సంబంధాలను మాత్రమే కాకుండా ప్రాంతీయ స్థిరత్వాన్ని కూడా బలపరుస్తుంది.
భారత మహాసముద్రం ప్రస్తుత ప్రపంచ రాజకీయాల్లో ఒక కీలక కేంద్రంగా మారింది. ఇది ఆసియా, ఆఫ్రికా, యూరప్ ఖండాలను కలిపే ప్రధాన సముద్ర మార్గం. చమురు, సహజ వాయువు వంటి ఇంధన సరఫరాలు ఎక్కువ శాతం ఈ మార్గం ద్వారానే జరగడం వల్ల దీని ప్రాధాన్యం అపారంగా ఉంది. ఈ సముద్ర మార్గంలో స్థిరత్వం లేకుంటే ప్రపంచ వాణిజ్యానికి పెద్ద సమస్యలు తలెత్తుతాయి. అందుకే భారత్ ఎప్పటినుంచో ఈ ప్రాంతాన్ని తన వ్యూహాత్మక పరిధిలో ఉంచుకుని, సముద్ర భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది.ఇదే సమయంలో చైనా కూడా భారత మహాసముద్రంలో తన ప్రభావాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. “స్ట్రింగ్ ఆఫ్ పెర్ల్స్” అనే వ్యూహం కింద చైనా పాకిస్తాన్లోని గ్వాదర్ పోర్ట్ నుండి శ్రీలంకలోని హంబంటోటా, మాల్దీవులు, జిబౌటి వరకు పోర్టులు, సదుపాయాలను నిర్మించింది. దీని వెనుక ఉన్న ఉద్దేశ్యం వాణిజ్యం కంటే ఎక్కువ. సముద్ర మార్గాలపై పర్యవేక్షణ సాధించడం, అవసరమైతే సైనిక స్థావరాలుగా ఉపయోగించుకోవడం చైనా వ్యూహంలో భాగమని నిపుణులు చెబుతున్నారు. ఇది భారత్ భద్రతకు నేరుగా సవాల్గా మారింది.
ఈ నేపథ్యంలో మారిషస్ ప్రాధాన్యం మరింత పెరిగింది. భారత మహాసముద్రం మధ్యలో ఉన్న ఈ దేశం చిన్నదే అయినప్పటికీ, దాని భౌగోళిక స్థానం వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. ఇక్కడి పోర్టులు, దీవులు సముద్ర మార్గాల పర్యవేక్షణకు బలమైన ఆధారం అందిస్తాయి. అందుకే భారత్ మారిషస్తో రక్షణ, భద్రతా రంగాల్లో బలమైన సహకారం కొనసాగిస్తోంది. ఆగాలేగా దీవిలో భారత్ నిర్మించిన ఎయిర్స్ట్రిప్, జెట్టీలు దీనికి ఉదాహరణ. వీటి ద్వారా భారత్ నౌకాదళం, కోస్ట్ గార్డ్ ఈ ప్రాంతంలో సులభంగా పనిచేయగలుగుతోంది.మారిషస్తో ఉన్న ఈ భాగస్వామ్యం వల్ల భారత్ రెండు విధాల లాభపడుతోంది. ఒకవైపు చైనా ప్రభావాన్ని సమతౌల్యం చేస్తూ, తన భద్రతా వ్యూహాలను బలపరుచుకుంటోంది. మరోవైపు సముద్ర వాణిజ్య మార్గాలను సురక్షితం చేసుకోవడం



ద్వారా తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకుంటోంది. ఈ సహకారం మాల్దీవులు, సెషెల్స్ వంటి ఇతర ద్వీప దేశాలకు కూడా ఒక బలమైన సంకేతాన్ని ఇస్తుంది. అంటే భారత మహాసముద్రంలో భారత్ ఒక్కటే ఆధిపత్యం చాటుకోవడం కాదు, కానీ తన మిత్రదేశాలతో కలిసి ఒక భద్రతా వలయాన్ని నిర్మిస్తోంది. ఇలాంటివి కేవలం సైనిక స్థాయిలోనే కాకుండా పర్యావరణం, సముద్ర వనరుల వినియోగం, మత్స్య సంపద రక్షణ వంటి రంగాల్లో కూడా సహకారం పెరుగుతున్నాయి. ఈ విధంగా మారిషస్ భారత్కు కేవలం పెట్టుబడిదారు దేశం కాదు, ఒక వ్యూహాత్మక మిత్రుడు కూడా అవుతోంది.భారతదేశం మారిషస్కు అందిస్తున్న ఆర్థిక సహాయం కేవలం సాయం మాత్రమే కాదు, ఒక దీర్ఘకాలిక పెట్టుబడిగా చెప్పుకోవచ్చు. ఇటీవల ప్రకటించిన 680 మిలియన్ డాలర్ల ప్యాకేజీ దీనికి స్పష్టమైన ఉదాహరణ. ఈ నిధులు మారిషస్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆరోగ్య సదుపాయాలు, రవాణా వ్యవస్థలు, పోర్టుల ఆధునీకరణ, సముద్ర భద్రతా పరికరాల కొనుగోలు వంటి విభిన్న రంగాల్లో వినియోగించబడ తాయి.మారిషస్ చిన్న ద్వీప దేశం అయినప్పటికీ, ఆర్థికంగా ఎదుర్కొంటున్న సవాళ్లు చాలానే ఉన్నాయి. చమురు దిగుమతులు, ఆహార సరఫరాలు, పర్యాటకం వంటి రంగాలపై ఎక్కువ ఆధారపడటం వల్ల, ప్రపంచ మార్కెట్లో చిన్న మార్పులు జరిగినా ఈ దేశం ఆర్థికంగా కష్టాలను ఎదు ర్కొంటుంది. భారత్ ఇచ్చే సహాయం ఈ బలహీనతలను తగ్గించి, ఆర్థిక స్థిర త్వం తీసుకురావడానికి సహాయపడుతుంది. ఉదాహరణకు రవాణా, పోర్టులు మెరుగుపడితే పర్యాటక రంగం మరింత బలపడుతుంది. అలాగే సముద్ర భద్రత పెరిగితే విదేశీ పెట్టుబడిదారుల నమ్మకం పెరిగి, కొత్త పెట్టుబడులు రావచ్చు.
భారత్ ఈ విధంగా సహాయం అందించడం ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరుస్తోంది. మారిషస్ ప్రభుత్వం, ప్రజలు ఈ సహకారాన్ని ఒక నమ్మకమైన మిత్రదేశం అందిస్తున్న సహాయంగా భావిస్తున్నారు. ఇది రాజకీయంగా కూడా భారత్కు లాభం కలిగిస్తోంది. ఎందుకంటే మారిషస్ లాంటి చిన్న ద్వీప దేశాలు అంతర్జాతీయ వేదికల్లో, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి, కామన్వెల్త్, ఆఫ్రికన్ యూనియన్ వంటి వేదికల్లో భారత్కు మద్దతుగా నిలబడతాయి.ఆర్థిక సహాయం వల్ల భవిష్యత్తులో రెండు దేశాల మధ్య వాణిజ్యం కూడా పెరగడం ఖాయం. భారత కంపెనీలు మారిషస్లో మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో పాల్గొనవచ్చు. ఐటీ, ఫైనాన్స్, ఔషధ రంగాల్లో సంయుక్త ప్రాజెక్టులు చేపట్టవచ్చు. మారిషస్ కూడా భారత మార్కెట్లో తన ఉత్పత్తులను సులభంగా ప్రవేశపెట్టే అవకాశం పొందుతుంది. ఈ సహకారం ఒక రకంగా పరస్పర ప్రయోజనాల పాలిటిక్స్ గా మారుతుంది.
భారత్ ఇచ్చిన ఆర్థిక సహాయం మారిషస్ను బలోపేతం చేస్తుంది. ఆ బలంతో మళ్లీ భారత్కి పెట్టుబడులు, వ్యాపార లాభాలు, వ్యూహాత్మక మద్దతు వస్తాయి. ఇది ఒక “విన్–విన్” సంబంధం. రాబోయే సంవత్సరాల్లో ఈ సహకారం మరింతగా పెరుగుతూ, భారత మహాసముద్రంలో ఒక స్థిరమైన, శక్తివంతమైన భాగస్వామ్యాన్ని సృష్టించే అవకాశం ఉంది.
భారతదేశం%–%మారిషస్ సంబంధాలు ద్వైపాక్షిక స్థాయిలో బలపడుతున్నట్లే, ప్రాంతీయ స్థాయిలో కూడా విస్తరించాల్సిన అవసరం ఉంది. భారత మహాసముద్రం చుట్టూ ఉన్న ఆఫ్రికా దేశాలతో భాగస్వామ్యాలు పెంపొందించడం ద్వారా భారత్ ఒక పెద్ద వ్యూహాత్మక వలయాన్ని ఏర్పరచుకోగలదు. భద్రతా శిక్షణలు, కోస్ట్ గార్డ్ సామర్థ్యాల పెంపు, సముద్ర సార్వత్రిక నిబంధనలను పాటించడం వంటి అంశాల్లో భారత్ నాయకత్వం చూపగలదు. ఈ సహకారాల్లో మారిషస్ ఒక హబ్ లాగా పని చేస్తుంది. మారిషస్ నుండి ఇతర దేశాలకు వాణిజ్యం, పెట్టుబడులు, వనరుల మార్పిడి సులభంగా జరిగేలా భారత్ చర్యలు తీసుకోవచ్చు.
మారిషస్లో పరిశ్రమ, టెక్నాలజీ, వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం కూడా ఎంతో ముఖ్యం. భారత కంపెనీలు అక్కడ తయారీ పరిశ్రమలు స్థాపిస్తే, ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. శుద్ధ ఇంధనం, సౌర శక్తి, వాయు శక్తి రంగాల్లో సంయుక్త ప్రాజెక్టులు చేపడితే మారిషస్ మాత్రమే కాదు, భారత్కూ ఒక స్థిరమైన ఇంధన భాగస్వామ్యం లభిస్తుంది. ఐటీ రంగంలో సహకారం పెరిగితే డిజిటల్ కనెక్టివిటీ బలపడుతుంది.
విద్య, ఆరోగ్యం, టూరిజం రంగాలు కూడా రెండు దేశాలను మరింత దగ్గర చేస్తాయి. భారత విశ్వవిద్యాలయాలు మారిషస్ విద్యార్థులకు అవకాశాలు కల్పించవచ్చు. భారత వైద్య రంగం మారిషస్ ఆరోగ్య వ్యవస్థకు సహకరించవచ్చు. పర్యాటక రంగంలో సంయుక్త ప్రాజెక్టులు చేపడితే రెండు దేశాలకీ ఆదాయం, ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. మారిషస్ను భారతీయ పర్యాటకులు మరింతగా ఆకర్షిస్తారు, అదే సమయంలో భారతదేశంలోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యటనలను మారిషస్ ప్రజలు కూడా ఆస్వాదించవచ్చు.
రాజకీయ డిప్లొమసీ, అంతర్జాతీయ చట్టాల పాటింపులో భారత్ మారిషస్కు ఒక బలమైన మిత్రదేశంగా నిలవాలి. చాగోస్ దీవుల సమస్యలో భారత్ ఎప్పటిలాగే మారిషస్కు మద్దతుగా నిలిచి, అంతర్జాతీయ న్యాయం, సముద్ర చట్టాల ప్రామాణికతను కాపాడాలి. ఇది భారత్కు ఒక విశ్వసనీయ నాయకత్వాన్ని తెస్తుంది. టాక్స్ ఒప్పందాలు, పెట్టుబడి ఒప్పందాలు పారదర్శకంగా ఉండేలా చూసుకోవడం ద్వైపాక్షిక సంబంధాల స్థిరత్వానికి ఉపయోగపడుతుంది.ఈ విధంగా మారిషస్ను ఒక వ్యూహాత్మక కేంద్రంగా ఉపయోగించుకుని భారత్ పరిశ్రమ, టెక్నాలజీ, విద్య, ఆరోగ్యం, పర్యాటకం, సముద్ర భద్రత వంటి అనేక రంగాల్లో విస్తృత సహకారం అందించగలదు. ఇది కేవలం రెండు దేశాల మధ్య బంధాన్ని బలపరచడం మాత్రమే కాదు, భారత మహాసముద్రం మొత్తాన్ని ఒక స్థిరమైన, అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా మార్చే దిశగా అడుగులు వేయడమే అవుతుంది.
భారతదేశం%–%మారిషస్ సంబంధాలు సాంస్కృతికంగా కూడా ఎంతో గాఢంగా ఉన్నాయి. మారిషస్ జనాభాలో సగానికి పైగా భారతీయ మూలాలు కలిగినవారే. వందల ఏళ్ల క్రితం గిరిజన కార్మికులుగా వెళ్లిన భారతీయులు అక్కడ తమ భాష, ఆచారాలు, పండుగలు, వంటకాలు, సంగీతం, సినిమాలు అన్ని కొనసాగించారు. నేటికీ దీపావళి, ఉగాది, హోలీ వంటి పండుగలు మారిషస్లో కూడా ఉత్సాహంగా జరుపుకుంటారు. బాలీవుడ్ సినిమాలు, భారతీయ టెలివిజన్ ప్రోగ్రాములు అక్కడి ప్రజలకు బాగా చేరువయ్యాయి. ఈ సాంస్కృతిక బంధం వల్ల రాజకీయాలు, వ్యాపారాలు, వ్యూహాత్మక అంశాలు మరింత సులభంగా ముందుకు సాగుతున్నాయి.
ప్రజల మధ్య ఉన్న ఈ అనుబంధం ద్వైపాక్షిక సంబంధాలకు ఒక ప్రత్యేకమైన శక్తిని ఇస్తోంది. ఇది సాధారణ దేశ%–%దేశ సంబంధం కాదని, ఒక కుటుంబ బంధంలా ఉందని చెప్పవచ్చు. భారతదేశం నుంచి విద్యార్థులు, వ్యాపారవేత్తలు మారిషస్ వెళ్లడం, మారిషస్ నుంచి భారతదేశానికి విద్యార్థులు, పర్యాటకులు రావడం ఇరువురికీ లాభదాయకమవుతోంది. ఈ పరస్పర సంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడతాయి.
భారతదేశం%–%మారిషస్ సంబంధాలు ఇప్పుడు ఒక సమగ్ర దశలోకి ప్రవేశించాయి. ఇవి చరిత్ర, సంస్కృతి, ఆర్థికం, పెట్టుబడులు, వాణిజ్యం, భద్రత, రాజకీయ మద్దతు అన్నింటినీ కలుపుకుంటున్నాయి. భారతదేశం ఇచ్చిన ఆర్థిక సహాయం, మారిషస్ అందిస్తున్న పెట్టుబడులు, సముద్ర భద్రతలో వ్యూహాత్మక భాగస్వామ్యం అన్నీ కలిపి ఈ బంధాన్ని ఒక కొత్త ఎత్తుకు తీసుకెళున్నాయి.చైనా ప్రభావం పెరుగుతున్న ఈ కాలంలో, భారత్కు మారిషస్ లాంటి నమ్మకమైన మిత్రదేశం అత్యంత అవసరం. మారిషస్ను ఒక వ్యూహాత్మక కేంద్రంగా ఉపయోగించుకుని భారత్ పరిశ్రమ, టెక్నాలజీ, విద్య, ఆరోగ్యం, పర్యాటకం, సముద్ర భద్రత వంటి రంగాల్లో తన ప్రాధాన్యాన్ని విస్తరించగలదు. ఇదే సమయంలో అంతర్జాతీయ వేదికలపై రెండు దేశాలు కలసి నిలబడి, చాగోస్ దీవుల సమస్య వంటి అంశాల్లో న్యాయం సాధించగలవు.
భారత్%–%మారిషస్ సంబంధాలు ద్వైపాక్షిక స్థాయిలో బలపడడమే కాదు, భారత మహాసముద్రం మొత్తానికి స్థిరత్వం, అభివృద్ధి, భద్రతను అందించే దిశగా పునాదులు వేస్తున్నాయి. ఈ బంధం రాబోయే దశాబ్దాల్లో మరింత బలపడడం ఖాయం, అది భారత్కి ఒక ఆర్థిక శక్తిగా, ఒక వ్యూహాత్మక నాయకత్వ దేశంగా నిలిచే మార్గాన్ని సుగమం చేస్తుంది.

# అన్నదాతల ఆక్రందన

గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ కూటమి ప్రభుత్వంలో రైతుసోదరులు,అన్నదాతలు అన్ని విధాలా అష్ట,కష్టాలు పడుతున్నారు అనే మాట సత్యదూరం కాదు.అందుకు నిదర్శనమే రైతుల పొలాలు సమృద్ధిగా పంటలు పండాలన్న,పచ్చదనంతో కళకళ లాడాలన్నా యూరియా,ఎరువులు వేయడం అనేది అత్యంత అవశ్యకం.అయితే ఈ మధ్యకాలంలో ఆ ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటడం అంటే ఇదివరకు 270 రూపాయలు వున్న ఎరువుల భస్తా ఈ రోజు 600 రూపాయలకు బ్లాక్ మార్కెట్ లో లభిస్తుండటంతో రైతన్నలు ఆ మితిమీరిన ఎరువుల ధరలు కొనలేక తల్లడిల్లిపోతున్నారు అనే మాట అక్షర సత్యం.సాధారణంగా రైతులు పంట పొలాలకు ఎకరాకు మూడు భస్తాల ఎరువులు అవసరం కాగా కేవలం ప్రభుత్వం వారు ఎకరాకు ఒక భస్తా మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటుండటం అనేది రైతన్నల కడుపు కొట్టడం క్రిందకు వస్తుంది. తప్ప మరేమి కాదు. అంతేకాదు గత ప్రభుత్వం రైతన్నల శ్రేయస్సు కోసం గిట్టుబాటు ధర,రైతు భరోసా,ఇన్ ఫుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్,భూసార పరీక్షలు,ధరల స్థిరీకరణనిధి,ఉచిత విద్యుత్ ఇలా ఎన్నో పథకాలు అమలుపరచి వారికి బాసటగా,వెన్నుదన్నుగా నిలిచింది.అయితే ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలోని అశేష రైతు సోదరుల పట్ల అత్యంత అశ్రద్ధతో వ్యవహరిస్తూ ఈ రోజున వారి కన్నెర్రకు కారణభూతమైంది.దాంతో చేసేదేమిలేక గత్యంతరం లేని పరిస్థితిలో వైస్సార్సీపీ పార్టీ అధ్వర్యంలో తలపెట్టిన ‘ అన్నదాతల పోరు ‘ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వున్న యావత్తు రైతు సోదరులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి.అయితే ఈ నెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో జరిగిన అన్నదాతల పోరు కార్యక్రమానికి రైతు సోదరులు, వైస్సార్సీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరాకుండా ఈ కూటమి సర్కార్ సామ,దాన,దండోపాయలు ఉపయోగించడమే కాదు, యావత్తు పోలీస్ డిపార్ట్మెంట్ ను తమ గుప్పెట్లో పెట్టుకొని ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి అన్ని విధాలా అడ్డంకులు,అవరోధాలు సృష్టించేందుకు తీవ్ర ప్రయత్నం ,విఫలయత్నం చేసినప్పటికి రైతు సోదరులు అంతా విశేషంగా తరలివచ్చి ఈ కార్యక్రమానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు .అంతేకాదు వైస్సార్సీపీ పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో ప్రతి నియోజకవర్గంలోని ప్రదాన నగరంలో వున్న ఆర్.డి.ఓ ఆఫీస్ వద్దకు వెళ్లి ఈ కూటమి ప్రభుత్వం రైతు సోదరుల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరిని దుయ్యపెడుతూ వారిని తక్షణమే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఓ వినతి పత్రాన్ని అక్కడి అధికారులకు అందజేయడం జరిగింది.
ఏదిఏమైన ఈ కూటమి సర్కార్ ఇప్పటికైనా కళ్ళుతెరచి అన్నదాతల ఆక్రందనలను,దీనావస్థను మానవతాదృక్పథంతో అర్థం చేసుకొని వారికి సకాలంలో తగినంత ఎరువులను అందజేసి యావత్తు దేశానికే పట్టెడు అన్నం పెట్టే రైతుసోదరుల జీవితాలను అదోగతిపాలు కాకుండా వారిని అన్నివిధాలా ఆదుకోవాల్సిన గురుతరబాధ్యత మన ప్రభుత్వ వ్యవసాయ అధికారులపై ఎంతైనా వుంది.ఏమైనా రాత్రనక,పగలనక,ఎండనక,వాననక,చలిఅనక ఆరు గాలాలు శ్రమించి నిరంతరం తమ వ్యవసాయ భూములలో చెమటోర్చే రైతన్నలను తీవ్ర అగచాట్ల పాలుచేయడం,వారిని అష్టకష్టాల వూభిలోకి నెట్టివేయడం ఏ మాత్రం భావ్యమో ఒక్కసారి ఈ కూటమి సర్కార్ వారు వివేకంతో ఆలోచించాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది.అన్నదాత సుఖీభవ, రైతు సోదరులను కష్టపెట్టడం,వారిని సమస్యల పాలుచేయడం ఈ దేశానికే ఓ పెద్ద అరిష్టం.ఎందుకంటే అన్నదాతలు అనే వారు ఈ యావత్తు భారతదేశానికే ఓ రారాజు వంటి వారు.జై కిసాన్!

**– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660**

# సహచట్టం తెలియని పిఎం ఆఫీస్

ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని , బాధ్యతారాహిత్యాన్ని ఎండగట్టేందుకు , పరిపాలన పారదర్శకంగా ఉండేందుకు 2005 లో సమాచారహక్కుచట్టం అమలులోకి వచ్చింది .దీన్ని సహించని అధికారులు మొదటినుండి ఈచట్టాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు . తప్పుడు సమాధానాలు ఇవ్వటం , అప్పిల్లేటే కు పిర్యాదుచేసినా సరిఅయిన సమధానం లేకపోవడం , తరువత కమిషణ్ కు పిర్యాదుచేసినాకూడా , చట్టంలోని నిబంధనలు ఇద్దరు అతిక్రమించారు అని సాక్షాలతో చూపించినాకూడా , కమిషణ్ వారు అదికారులకు జరిమానాగాని , వారిపై చర్యలు తీసుకోకుండా రక్షిస్తూ , చట్టాన్ని నీరుగాస్తూవస్తున్నారు.అయితే సాక్షాత్తూ ప్రధానమంత్రి కార్యాలయంవారే ఈ చట్టాన్ని నీరుగార్చిన ఒక కేసు అలస్యం అయినా చూడండి 2020 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి జగన్ ప్రధానిని కలిసాడు . జగన్ అధికారకంగా ప్రధానిని కలిసి న పుడు ప్రధానితో ఏమి చర్చించింది ప్రజలకు తెలియచెయ్యాలి. కానీ ఆపనిచెయ్యలేదు అందువలన ప్రధానితో ఏమి చర్చించింది తెలియచెయ్యమని సహచట్టం క్రింద 18 .2 .2020 ప్రధానమంత్రికార్యాలయానికి లెటర్ వ్రాయటం జరిగింది ముప్ఫైరోజులలోపు సమధానం రావాలి.వారు పంపలేదు. నేనుమరచిపోయాను .అయితే కరెక్టుగా సంవత్సరం తరువాత 17 .2 .2021 తేదీతో ప్రదానమంత్రి కార్యలయం నుండి ఒక లెటర్ వచ్చింది .సంతోషంతో కవరు చించాను. సంతోషము ఎందుకంటె ప్రధాని ఎన్నికలసమయంలో ప్రతి పౌరునికి 15 లక్షలు , విదేశాలలో మనవాళ్ళుదాచుకున్న బ్లాక్ మనీ బయటకుతీసి , మీ ఖాతాలో జమచేస్తాను అన్నసంగతి గుర్తు వచ్చి సంతోషంతో చించాను ఏముంది ఎప్పుడో నెను వ్రాసి మరచిపోయిన సంగతి పంపారు. అదీ తప్పుడు సమచారం ఇచ్చారు ప్రదాని ,అప్పటి ముఖ్యమంత్రి జగన్ కలసిచర్చించిన షయము సమాచారహక్కు చట్టం సెక్షన్ 8 (1 )(e ) క్రిందకు వస్తుంది ..అని వ్రాశారు.ఈసెక్షన్ దేశరక్షణ సమచారం కిందకువస్తుంది .వీరిద్దరూ కలసి మాట్లాడుకున్నది రక్షణ వ్యవాహాలకిందకు ఎలావస్తుందో ప్రధాని కార్యాలయం వారికే తెలియాలి.మొత్తంగా ప్రదానమంత్రి కార్యాలయం వారుకూడా ఈచట్టాన్ని నీరుగారుస్తున్నారు ..అంతే ..

**నార్నెవెంకట సుబ్బయ్య – 92906 17819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కూకట్‌పల్లిలో జోయాలుక్కాస్ రెండో షోరూం



ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆభరణాల వ్యాపారి జోయాలుక్కాస్, తెలంగాణలోని కూకట్‌పల్లిలో తన కొత్త రెండవ షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ షోరూమ్‌ను అరెకపూడి గాంధీ ( పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే-సెర్లింగంపల్లి) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి రోజా దేవి (కార్పొరేటర్, వివేకానంద నగర్ కాలనీ) ఆంటోనీ జోస్ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోయాలుక్కాస్), థామస్ మాథ్యూ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోయాలుక్కాస్), హెన్రీ జార్జ్ (సిఓఓ- జోయాలుక్కాస్), రాజేష్ కృష్ణన్ (హెడ్-రిటైల్, జోయాలుక్కాస్), అనిష్ వర్గీస్ (హెడ్-మార్కెటింగ్, జోయాలుక్కాస్), సునీల్ పిఎస్ (రీజనల్ మేనేజర్, జోయాలుక్కాస్) మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కొత్త షోరూమ్‌తో, జోయాలుక్కాస్ కూకట్‌పల్లి మరియు చుట్టుపక్కల ప్రాంతాలలోని వివేకవంతులైన కస్టమర్లకు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడం దీని లక్ష్యం. షోరూమ్‌లో బంగారం, వజ్రం, ప్లాటినం, వెండి, మరియు బ్యాంగిల్స్ సిరీస్ సహా అనేక శ్రేణులలో విశిష్టమైన డిజైన్లు మరియు ఆధునిక కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రీమియం ఆభరణాల కొనుగోలుకు ఇది ఒక ప్రముఖ గమ్యస్థానంగా మారనుంది. జోయాలుక్కాస్ తెలంగాణలో తమ ఆధారాలను విస్తరిస్తున్న సందర్భంగా, ఈ కొత్త షోరూమ్ ప్రారంభం మైలురాయిగా నిలిచింది. కంపెనీ మిషన్ ప్రకారం, ప్రతి ఒక్కరికీ ప్రామాణికతతో కూడిన ఆభరణాలను సరసమైన ధరలకే అందించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. కస్టమర్ల విశ్వాసం, నాణ్యతపరమైన సేవలే తమ విజయ రహస్యం అని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

### జియోసావన్ ప్రీమియం ఆడియోను అందరికీ చేరువ చేస్తుంది




భారతదేశపు ప్రముఖ ఆడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జియోసావన్, వినియోగదారులకు తక్కువ ధరల్లో ప్రీమియం కంటెంట్‌ను అందించడంలో నిబద్ధతను కొనసాగిస్తోంది. 100 మిలియన్లకు పైగా వినియోగదారులతో, అధిక నాణ్యత గల ఆడియో, ప్రకటనలు లేని స్ట్రీమింగ్, ఆఫ్‌లైన్ డౌన్‌లోడ్, వ్యక్తిగతీకరించిన సూచనలు, ప్రత్యేక కంటెంట్‌లను అందిస్తోంది. జియో కుటుంబంలో భాగంగా, డిజిటల్ సేవలను అందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో, జియోసావన్ ప్రతి వ్యక్తికి ప్రీమియం అనుభవాన్ని సులభంగా అందించడంలో ముందుంది. ఇతర ధరలు పెంచుతున్న సమయంలో, జియోసావన్ మొదటి రెండు నెలలు కేవలం రూ.9కే ప్రీమియం సేవలను అందిస్తోంది. అదనంగా, రూ.349 జియో రీఛార్జ్ ప్యాక్‌తో ఒక నెల ప్రో సభ్యత్వం ఉచితం. ఇది దేశవ్యాప్తంగా వినియోగదారులకు విలువైన మరియు చేరువైన వినోదాన్ని అందించడంపై జియో నిబద్ధతను చూపుతున్నాయి.

### కియా ఇండియా ఫెస్టివల్ ఆఫర్స్‌తో రూ.2 లక్షల వరకు లాభాలు



కియా ఇండియా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో వినియోగదారుల కోసం ప్రీ-జీఎస్టీ సేవింగ్స్ మరియు ప్రత్యేక పండుగ ఆఫర్లను ప్రకటించింది. ఈ పరిమితకాల ఆఫర్ సెప్టెంబర్ 22, 2025 వరకు అమల్లో ఉంటుంది. కియా సెల్టోస్‌పై రూ.2,00,000, కారెన్స్ క్లావిస్‌పై రూ.1,33,350, మరియు కారెన్స్‌పై రూ.1,20,500 వరకు ప్రయోజనాలు లభ్యమవుతున్నాయి. ఈ ఆఫర్లు (ప్రీ-%ఆ% లాభాలు (రూ.58,000 వరకు) మరియు ఫెస్టివల్ బెనిఫిట్స్ (రూ.1.42 లక్షల వరకు) కలిపి ఉన్నాయి. కియా తన వినియోగదారులకు విలువైన, పారదర్శకమైన మాలికత్వ అనుభవాన్ని అందించడంలో నిరంతరం ముందుంటూ, వారి అవసరాలను ముందుగానే గ్రహించి, నమ్మకాన్ని మరింత బలపరచే ప్రయత్నాలు చేస్తోంది.

### ఐసీఐసీఐ ప్రత్యేక డిపాజిట్ స్కీమ్ వడ్డీ రేట్లు విడుదల

సెప్టెంబర్ 1, 2025 నుంచి అమలులోకి వచ్చే ఐసీఐసీఐ స్పెషల్ డిపాజిట్ స్కీమ్ ప్రకారం, పబ్లిక్ మరియు ఇతర డిపాజిట్లకు 39 నెలల కు గరిష్ఠంగా 7.63% మరియు 45 నెలలకు 7.82% వడ్డీ రేట్లు లభించనున్నాయి. బేసిక్ స్కీమ్‌లో 12 నుంచి 60 నెలల మధ్యకాలానికి వడ్డీ రేట్లు 6.75% నుండి 7.77% వరకు ఉన్నాయి. క్యుములేటివ్ డిపాజిట్లలో వడ్డీ రేట్లు ఆర్థ ముందు కాంపౌండ్ చేయబడుతుంది. ఐసీఐసీఐ గ్రూప్ ఉద్యోగులకు అదనంగా 0.25% మరియు సీనియర్ సిటిజన్లకు 0.35% అదనపు వడ్డీ లభిస్తుంది. ₹3 కోట్లకు పైగా డిపాజిట్లకు వేరుగా (టైర్ ఆధారంగా వడ్డీ నిర్ణయించబడుతుంది.

### 'ఆశాయన్' ద్వారా డయాలసిస్ రోగులకు ఆశను నూరిపోస్తున్న నెఫ్రోప్లస్



ఆసియా అతిపెద్ద డయాలసిస్ సేవలందించే సంస్థగా నిలిచిన నెఫ్రోప్లస్, సెప్టెంబర్ 12, 2025న హైదరాబాద్‌లో 'ఆశాయన్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 250కి పైగా డయాలసిస్ రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రోగుల మధ్య సన్నిహిత్యం పెంపొందించి, ఆశ మరియు ధైర్యాన్ని కలిగించడమే లక్ష్యంగా సాగింది. నెఫ్రాలజిస్టులు, డయటీషియన్లు, వైద్యులు డయాలసిస్ సమయంలో ఆరోగ్యంగా జీవించేందుకు చక్కటి సూచనలు ఇచ్చారు. టాలెంట్ షో, ఆటలు, వినోద కార్యక్రమాలతో ఈ వేడుక సంతోషంగా సాగింది. నెఫ్రోప్లస్ సహ-వ్యవస్థాపకుడు కమల్ డి. షా మాట్లాడుతూ, "ఆశాయన్ ఈవెంట్ డయాలసిస్ రోగుల ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని గౌరవించడమే కాక, వారికి ఆనందాన్ని, ఆశాభావాన్ని కలిగించడమే లక్ష్యంగా ఉంది" అన్నారు. ఈ కార్యక్రమం రోగుల జీవనాన్ని ఉత్తేజపరిచే విధంగా మిగిలింది.

### కపిల్ షోలో దక్షిణ చలనచిత్ర తారల సందడి



సెప్టెంబర్ 13న నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానున్న 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో'లో తెలుగు సినిమా తారలు శ్రియ శరణ్, తేజ సజ్జా, జగపతిబాబు, రితికాసింగ్‌లు పాల్గొని ప్రేక్షకులను అలరించనున్నారు. హాస్యం, హృదయస్పర్శకమైన సంభాషణలు, డ్యాన్స్ ప్రదర్శనలు, మరియు మల్టీ లాంగ్వేజ్ జోక్స్‌తో షో నిండిపోయింది. కపిల్ తెలుగులో మాట్లాడటాన్ని చెప్పిన, తేజా చమత్కార భాషతో సాగిన సంభాషణలు అందరిని నవ్వించాయి. శ్రియ తన భర్త ఆండ్రీతో ఎలా కలిశారో, వారి ప్రేమకథను పంచుకుంటూ హృదయాన్ని తాకింది. పుష్ప పాత్రలో ఉన్న సర్‌ప్రైజ్ ఎంట్రీ, జగపతిబాబుని రాజకీయ వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణలయ్యాయి. ఈ ఎపిసోడ్ దక్షిణ సినిమాల శైలిలో కడుపుబ్బ నవ్వించేలా సాగుతుంది.

### క్యానన్ 'గ్రామ దత్తత'లో నంద్రమ్ బాస్ విజయగాథ



సెప్టెంబర్ 2025లో క్యానన్ ఇండియా, తమ 'గ్రామ దత్తత' కార్యక్రమంలో భాగంగా హర్యానాలోని నంద్రమ్ బాస్ గ్రామాన్ని దత్తత తీసుకున్న మూడు సంవత్సరాల విజయాన్ని జరుపుకుంది. విద్య, కంటి ఆరోగ్యం, పర్యావరణం, సామర్థ్యవృద్ధి అనే నాలుగు కీలక రంగాల్లో అభివృద్ధిని సాధించింది. 1000 మందికిపైగా విద్యార్థులు డిజిటల్ లెర్నింగ్‌లో చేరగా, ప్రభుత్వ నవోదయ పాఠశాలలో కొందరు స్కాలర్‌షిప్ సాధించారు. 4000 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, 452 మందికి ఉచిత కంటిచష్మాలు అందించారు. 1550 మొక్కలు నాటిన సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మద్దతు అందించారు. 250 మందికి పైగా కంప్యూటర్, బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులలో శిక్షణ ఇవ్వగా, మహిళల కోసం అక్షరాస్యత మరియు క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. స్కిల్ ఇండియా మిషన్ కింద 850 మంది యువతను స్కిల్ ట్రైనింగ్‌కు తీసుకొని, 450 మందిని ఉద్యోగాల్లో నియమించి వారి కుటుంబ ఆదాయాన్ని రెండింతలు చేశారు. 'క్యోసే' సూత్రాన్ని ఆధారంగా చేసుకొని సామాజిక అభివృద్ధికి క్యానన్ చేస్తున్న ఈ కృషి భారతదేశంలోని అభివృద్ధికి తోడ్పడుతోంది.

### నవి ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం భారత ఆకాశానికి కొత్త శకం



సెప్టెంబర్ నెల చివరలో ప్రారంభం కానున్న నవి ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం (ఎన్.ఎం.ఐ.ఎ.), ముంబై నగరానికి ద్వంద్వ విమానాశ్రయ మోడల్‌ను తీసుకొస్తూ, ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా మారనుంది. తొలి దశలో ఏడాదికి 20 మిలియన్ల ప్రయాణికులను నిర్వహించగల సామర్థ్యంతో ప్రారంభమయ్యే ఈ టెర్మినల్, లోటస్ ఆకృతిలో రూపకల్పన చేయబడింది. అతి వేగవంతమైన సామగ్రి, బయోమెట్రిక్ చెక్-ఇన్, స్మార్ట్ భద్రతా పద్ధతులు, వాణిజ్య కేంద్రాలు, అటుతరాల బాగోతాలు, వసతులతో కూడిన లౌంజ్‌లు మరియు గ్రీన్ డిజైన్‌తో ప్రయాణికులకు ఉత్తమ అనుభవాన్ని అందించనుంది. పూర్తి స్థాయిలో నాలుగు టెర్మినల్స్‌తో, 90 మిలియన్ల ప్రయాణికుల సామర్థ్యంతో, ఇది ముంబైని ప్రపంచ ప్రఖ్యాతి గల డబుల్-ఎయిర్‌పోర్ట్ నగరాలైన దుబాయ్, లండన్, న్యూయార్క్ స్థాయికి తీసుకెళ్లనుంది. ఎయిర్ కార్గో, కార్పొరేట్ జెట్ సేవలు, హెలీపోర్ట్, ఎటీసీ టవర్, ఎంఆర్‌ఓ కేంద్రం వంటి అనేక అత్యాధునిక సదు-పాయాలతో ఇది భారతీయ విమానయాన రంగానికి అద్భుతంగా సేవలందించనుంది. ₹16,000 కోట్ల పెట్టుబడితో నిర్మించబడుతున్న ఈ ప్రాజెక్ట్, ప్రాంతీయ అభివృద్ధికి, ఉద్యోగ సృష్టికి, పారిశ్రామికవికాసానికి దోహదం చేస్తుంది.

# అదే దూకుడు: ఎనిమిదో రోజూ లాభపడిన నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని లాభాలతో ముగించాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు మదుపర్ల సెంటిమెంట్‌ను బలోపేతం చేశాయి. ఈ కారణంగా నిఫ్టీ వరుసగా ఎనిమిదో రోజూ లాభపడగా.. సెన్సెక్స్ గడిచిన ఐదు సెషన్లలోనూ లాభాలు నమోదు చేసింది. ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో మదుపర్ల సంపద ఒక్కరోజులోనే దాదాపు రూ.2 లక్షల కోట్లు పెరిగి రూ.రూ.459 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,758.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,548.73) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోష్‌లో కదలాడింది. ఇంట్రాడేలో 81,992.85 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 355.97 పాయింట్ల లాభంతో 81,904.70 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 108.50 పాయింట్ల లాభపడి 25,114 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ స్వల్పంగా కోలుకుని 88.26గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటెర్నల్, హిందుస్థాన్ యూనిలీవర్, ట్రెంట్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.76 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3649 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఫ్యుజిఫిల్మ్ ఇండియా అత్యాధునిక మమ్మోగ్రఫీ టెక్నాలజీ



హైదరాబాద్, సెప్టెంబర్ 12, 2025: హెల్త్‌కేర్ టెక్నాలజీలో అగ్రగామి సంస్థ అయిన ఫ్యుజిఫిల్మ్ ఇండియా సంస్థ నిజామాబాద్‌లోని విశ్వం డయాగ్నస్టిక్స్ సెంటర్‌లో తమ అత్యాధునిక అమ్యులెట్ ఇన్నోవాలిటీ ఫుల్ ఫీల్డ్ డిజిటల్ మమ్మోగ్రఫీ (ఎఫ్ఎఫ్‌డీఎం) వ్యవస్థను తీసుకొచ్చినట్లు ప్రకటించింది.

ఈ మైలురాయితో ఫ్యుజిఫిల్మ్ ఇండియా సంస్థ వ్యాధులను ముందుగా గుర్తించే అవకాశాన్ని, అత్యాధునిక స్క్రీనింగ్ టెక్నాలజీలను టైర్-2 నగరాల్లోని మహిళలకు కూడా కల్పించడంలో ఒక విశిష్టమైన ముందడుగు వేసింది.

అమ్యులెట్ ఇన్నోవాలిటీ పరికరం అతి తక్కువ రేడియేషన్ డోస్‌తోనే అత్యధిక రిజల్యూషన్ కలిగిన చిత్రాలను ఇవ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను త్వరగా గుర్తించాల్సిన అవసరాన్ని తీరుస్తుంది. దీనివల్ల రోగులకు సౌఖ్యంతో పాటు అత్యంత కచ్చితమైన డయాగ్నసిస్ త్వరగా వస్తుంది.

అమ్యులెట్ ఇన్నోవాలిటీ సిస్టమ్‌లో అత్యాధునిక డిటెక్టర్ డిజైన్ ఉంటుంది. ఇది దట్టమైన రొమ్ము కణజాలాల్లో కూడా చాలా త్వరగా, అత్యంత స్పష్టంగా చిత్రాలను తీస్తుంది.

ఇందులో ఉన్న ఆటోమేటిక్ ఎక్స్ పోజర్ కంట్రోల్, ఇమేజ్ ఎన్‌హాన్స్ మెంట్, 3డి టోమోసింథసిస్ లాంటి స్మార్ట్ ఫీచర్లతో వైద్యులు పదే పదే స్కాన్లు చేయాల్సిన అవసరం ఉండదు, వేగంగా రిపోర్టు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. వైద్యులకు ఈ సిస్టమ్ చాలా స్పష్టమైన దృశ్యాలు, వేగంగా రిపోర్ట్, డయాగ్నస్టిక్ విశ్వాసాన్ని పెంచే టూల్స్ ఇవ్వడం ద్వారా తమ రోగులకు అత్యంత నాణ్యమైన చికిత్సలను అందించడంపై వైద్యులు దృష్టి సారించేందుకు అవకాశం లభిస్తుంది.

ఈ సందర్భంగా ఫ్యుజిఫిల్మ్ ఇండియా మెడికల్ సిస్టమ్స్ డివిజన్ బిజినెస్ ఎడ్వైజర్ షున్‌సుకె హోండా మాట్లాడుతూ, "ఫ్యుజిఫిల్మ్ ఇండియాలో మేం సమాజాలకు సాధికారత కల్పించేలా వైద్యంలో సరికొత్త ఆవిష్కరణలను విస్తరించడానికి కట్టుబడి ఉన్నాం. నిజామాబాద్‌లో అమ్యులెట్ ఇన్నోవాలిటీని ఏర్పాటుచేయడం అనేది భారతదేశంలో మహిళల ఆరోగ్య పరీక్షలను బలోపేతం చేయడంలో మరో ముందడుగు అవుతుంది. టైర్-2 నగరాలకు అంతర్జాతీయ స్థాయి మమ్మోగ్రఫీని తీసుకురావడం ద్వారా మరింతమంది మహిళలు త్వరగా గుర్తించే అవకాశాన్ని పొందేలా చూస్తున్నాం.

దీంతో కచ్చితమైన డయాగ్నసిస్, మెరుగైన వైద్యం అందుతాయి. మేం చేపట్టిన 'త్వరగా గుర్తించండి, త్వరగా పోరాడండి' అనే సీఎస్ఆర్ ప్రచారానికి కూడా మహిళల రొమ్ము క్యాన్సర్ పరీక్షల విషయంలో ఇది మద్దతిస్తుంది. మహిళల ఆరోగ్యం, త్వరగా గుర్తించడం అనే విషయానికి మేం కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు.

విశ్వం డయాగ్నస్టిక్స్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్, పెరిడాంటిస్ట్ డాక్టర్ రాసా విజయ్ మాట్లాడుతూ, "ఫ్యుజిఫిల్మ్ ఇండియాతో భాగస్వామ్యం ద్వారా అంతర్జాతీయ స్థాయి రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను మా ప్రాంతానికి తీసుకురాగలిగాం. ఈ కొత్త సదుపాయంతో రోగులు అత్యంత నాణ్యమైన చిత్రాలు, తక్కువ రేడియేషన్, అత్యంత సౌఖ్యవంతమైన డయాగ్నస్టిక్ అనుభవం పొందగలరు. నమ్మకమైన, రోగులకు అనుకూలమైన, అత్యాధునిక డయాగ్నస్టిక్ సేవలను నిజామాబాద్ వాసులకు అందించాలన్న మా నిబద్ధతను ఇది మరింత బలోపేతం చేస్తుంది" అన్నారు.

అత్యాధునిక మమ్మోగ్రఫీ పరిష్కారాలను సమగ్రంగా అందించడం ద్వారా మహిళల ఆరోగ్య పరీక్షలను బలోపేతం చేయాలన్న ఫ్యుజిఫిల్మ్ ఇండియా వారి నిబద్ధతను ఈ భాగస్వామ్యం ప్రతిబింబిస్తుంది.

అమ్యులెట్ ఇన్నోవాలిటీ పరికరం విశ్వాసం, కచ్చితత్వం, ఆవిష్కరణలకు మారుపేరు. వైద్య నిపుణులు తమ రోగుల సమస్యలను త్వరగా గుర్తించడానికి, అత్యున్నత నాణ్యతతో రొమ్ముక్యాన్సర్ స్క్రీనింగ్ చేయడానికి ఇది ఉపయోగపడుతుంది.

# భారత్‌లో ఈయూ బృందం పర్యటన

**పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా ఎఫ్ టిఏ చర్చలు-ఎక్స్ వేదికగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ పోస్ట్**



స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరు పక్షాల మధ్య చర్చలను త్వరగా ముగించడానికి ప్రయత్నిస్తున్నట్లు భారత్, యూరోపియన్ యూనియన్ వెల్లడించాయి. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా ఎఫ్‌టిఏ ను పూర్తి చేస్తామని, ఫలితంగా కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటామని తెలిపారు. ఈ క్రమంలోనే చర్చల కోసం యూరోపియన్ వాణిజ్య కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్, వ్యవసాయ, ఆహార కమిషనర్ క్రిస్టోఫ్ హాన్సెన్ కూడిన బృందం సెప్టెంబర్ 12-13 తేదీల్లో భారత్‌లో పర్యటించనుంది. ఇరు దేశాల మధ్య ఎఫ్‌టిఏ చర్చలకు వీరు నాయకత్వం వహించనున్నారు. ఈ ఏడాది చివర్లో భారత్ - యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య సంఘం , వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అంతకుముందు జర్మన్ విదేశాంగ మంత్రి జోహన్ వాడేఫుల్ భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్.టి.ఎ.) వీలైనంత త్వరగా ఖరారు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ క్రమంలోనే స్పందించిన భారత్ వాణిజ్య చర్చల్లో అర్థవంతమైన పురోగతికి సుంకం చర్చలు, నియంత్రణ చట్రాలతో పాటు సుంకం కాని అడ్డంకులు పై దృష్టి సారించాలని అభిప్రాయపడింది.

ఎఫ్‌టిఏ పూర్తి చేయడమే లక్ష్యంగా ఇటీవలె ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లెయెన్ దిల్లీలో ప్రధాని మోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. తమ మధ్య దీర్ఘకాలంగా చర్చల్లో నానుతున్న మెగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) ఈ ఏడాది చివరికల్లా పట్టాలెక్కించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సంప్రతింపులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. రక్షణ, భద్రత, సాంకేతికత సహా పలు రంగాల్లో ద్వైపాక్షిక బంధాన్ని మరింత విస్తరించుకోవాలని కూడా భారత్, ఈయూ నిర్ణయం తీసుకున్నాయి. తమ సన్నిహిత మిత్ర దేశాలైన జపాన్, దక్షిణ కొరియాలతో కుదుర్చుకున్న తరహాలో భారత్‌తోనూ భద్రత, రక్షణ ఒప్పందాలను బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నట్లు లెయెన్ వివరించారు.

**17 ఏళ్ల కిందట మొదలై**

భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య మెగా ఎఫ్‌టీఏ కుదిరితే అది ప్రపంచంలోకెల్లా అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో ఒకటిగా నిలవనుంది. దాదాపు 17 ఏళ్ల క్రితమే ఈ ఒప్పందం కోసం ఇరు పక్షాలూ చర్చలు మొదలుపెట్టాయి. ఇందులో పలు అంశాల్లో భిన్నాభిప్రాయాల కారణంగా 2013లో సంప్రదింపులు నిలిచిపోయాయి. 2022 జూన్‌లో వాటిని తిరిగి ప్రారంభించారు. కార్లు, వైన్, వ్యవసాయోత్పత్తులపై సుంకాలు తగ్గించాలంటూ దిల్లీని ఈయూ తీవ్రంగా డిమాండ్ చేయడంతో చర్చలు వేగంగా సాగలేదు.

మరోవైపు గత 5 సంవత్సరాల్లో భారత్ అనేక వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. 2021లో భారత్ -మారిషస్ సమగ్ర ఆర్థిక సహకారం, భాగస్వామ్య ఒప్పందం 2022లో భారత్- యూఏఈ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం , భారత్ -ఆస్ట్రేలియా మధ్య ఆర్థిక సహకారం, వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. 2025లో భారత్ -యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం పూర్తైన ఇంకా అమలులోకి రాలేదు. అదే సమయంలో భారత్-ఆస్ట్రేలియా సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం భారత్ -శ్రీలంక ఆర్థిక, సాంకేతిక సహకార ఒప్పందం, భారత్ -పెరూ ఎఫ్‌టిఏ , భారత్ -చిలీ భారత్ -యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం భారత్ -న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ వంటి అనేక ఇతర ఒప్పందాల కోసం చర్చలు నడుస్తున్నాయి.

# ట్రేడ్ వార్‌తో భారత్‌కు సవాళ్లు

**మారిషస్ ప్రధాని**



ప్రతీకార సుంకాలు, వాణిజ్య వివాదాలతో భారత్‌కు భారీ సవాళ్లు ఎదురవుతున్నట్లు మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులామ్ పేర్కొన్నారు. రక్షణాత్మక విధానాలు పెరిగిపోవడం, ప్రధాన ఆర్థిక వ్యవస్థల మధ్య ఉధృతమవుతున్న ఆందోళనలు, వాతావరణ సంబంధ విఘాతాలు పలురకాల రిస్కులకు తెరతీస్తున్నట్లు తెలియజేశారు.

విదేశీ వ్యవహారాల శాఖ, ఇతర పారిశ్రామిక సమాఖ్యలతో కలసి ఫిక్కీ ఇక్కడ నిర్వహించిన మారిషస్ ఇండియా వ్యాపార సదస్సు(బిజినెస్ కాంక్లేవ్)లో నవీన్‌చంద్ర ప్రసంగించారు. సామాజిక, ఆర్థికాభివృద్ధిలో దీర్ఘకాలంగా మారిషస్‌కు భారత్ నమ్మకమైన భాగస్వామిగా నిలుస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అన్ని సమయాలలోనూ మారిషస్‌కు మద్దతివ్వడంలో ధృడంగా నిలుస్తున్నట్లు ప్రశంసించారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, విధానాలు అస్థిరంగా, అంచనాలకు అందని విధంగా మారినట్లు వ్యాఖ్యానించారు. సరఫరా వ్యవస్థలో అంతరాయాలు, అదుపుతప్పుతున్న రవాణా వ్యయాలు, వాతావరణ సంబంధ విఘాతాలు విభిన్న రిస్కులకు దారి చూపుతున్నట్లు వివరించారు.

# రికార్డు స్థాయికి పసిడి రుణాలు



న్యూఢిల్లీ: బంగారం విలువ వేగంగా ఎగబాకుతోంది. గడిచిన ఏడాది కాలంలో 10 గ్రాముల పసిడి రేటు 53 శాతం పెరిగింది. దాంతో బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలూ అంతకంటే వేగంగా పెరుగుతున్నాయి. ఆగస్టు నెలలో బ్యాంకుల గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.2.94 లక్షల కోట్లకు చేరుకుంది. 2024 ఏప్రిల్‌లో ఇది కేవలం రూ.1.02 లక్షల కోట్లే. ఈ రుణాలు ఆల్‌టైం రికార్డు స్థాయికి పెరగడం వరుసగా ఇది 15వ నెల. అంతేకాదు, ఈ మార్చి నుంచి ప్రతినెలా ఈ రుణాల్లో వార్షిక ప్రాతిపదికన 100 శాతానికి పైగా వృద్ధి నమోదైంది. బంగారం ధరలు పెరుగుతున్నంత కాలం గోల్డ్ లోన్స్‌లోనూ అప్‌ట్రెండ్ కొనసాగనుందని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్తీక్ శ్రీనివాసన్ అన్నారు.

ఇవీ కారణాలు: బంగారం తాకట్టుపై గతంలో కంటే అధికం రుణం లభిస్తుండటం, బ్యాంకులు తనఖా రహిత వ్యక్తిగత రుణాల మంజూరులో ఆచితూచి వ్యవహరిస్తుండటం ఇందుకు ప్రధానం కారణం. వ్యక్తిగత రుణంతో పోలిస్తే గోల్డ్ లోన్స్‌పై వడ్డీ కూడా తక్కువగా ఉండటమూ మరో కారణం. వ్యక్తిగత రుణం లభించే అవకాశం లేనివారికి బంగారం తనఖా రుణాలు మంచి ప్రత్యామ్నయంగా మారాయని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి.

10 గ్రాముల ధర రూ.1.13 లక్షలకు చేరిక దేశీయంగా బంగారం ధరలు సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయికి ఎగబాకాయి. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర మరో రూ.100 పెరిగి రూ.1,13,100కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత లోహం రేటు కూడా రూ.100 పెరిగి ఆల్‌టైం రికార్డు స్థాయి రూ.1,12,600 స్థాయికి ఎగబాకింది. 2024 డిసెంబరు 31న రూ.78,950గా నమోదైన 10 గ్రాముల మేలిమి బంగారం ధర.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ.34,150 మేర (43.25 శాతం) పుంజుకుంది. కాగా, కిలో వెండి రూ.500 పెరుగుదలతో రూ.1,28,000కు చేరుకుంది.

### శ్రీజ మహిళా డెయిరీకి కేంద్ర మంత్రివర్యుల ప్రత్యేక సందర్శన




2025 సెప్టెంబర్ 12న, తిరుపతిలోని శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌ను కేంద్ర జలవనరుల, పశుసంవర్ధక శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి. సింగ్ బఘేల్ సందర్శించి, లక్షపతిదిదీలను సత్కరించారు. మహిళల ఆర్థిక సాధికారతకు శ్రీజ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, పాడి పరిశ్రమతోపాటు కోళ్లు, చేపలు, పంది పోషణలవంటి ఉపాధి రంగాల్లో మహిళల చొరవను ప్రోత్సహించారు. మైక్రో ఇరిగేషన్ లాంటి ఆధునిక సాగు పద్ధతుల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం, పిల్లల విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం, పంచాయతీ వ్యవస్థల్లో మహిళల పాత్రను పెంపొందించాలన్నా అంశాలపై ఆయన దృష్టి సారించారు. ఎన్డీడీబీ సహాయంతో శ్రీజ మేకజ్, సన్ఫవర్ గింజల సాగుతోపాటు, 50 బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేయబోతుండగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుప్పం సమీపంలో ₹300 కోట్ల పెట్టుబడితో డెయిరీ ప్రాసెసింగ్ ప్లాంట్ కోసం 47.49 ఎకరాల భూమిని మంజూరు చేసింది. దీనివల్ల 800కు పైగా స్థానిక ఉద్యోగాలు కలుగుతాయని అంచనా. పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంగా శ్రీజ, ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్‌తో కలిసి ₹6.5 కోట్లతో 'హెల్త్ కిట్'ను అభివృద్ధి చేసింది. ఈ పర్యటనలో మంత్రి శ్రీజ విజయాలను గుర్తించి, దేశవ్యాప్తంగా మహిళా ఆధ్వర్యంలోని డెయిరీ ఉద్యమాలకు ప్రోత్సాహం తెలిపినట్టు స్పష్టమైంది.

### హైదరాబాద్‌లో డేటా స్ట్రీమింగ్ టూర్‌కు ఘన ఆతిథ్యం




2025 సెప్టెంబర్ 9న, హైదరాబాద్‌లో జరిగిన డేటా స్ట్రీమింగ్ వరల్డ్ టూర్‌లో కాంఫ్లూయంట్ సంస్థ ఆధ్వర్యంలో డేటా, ఏఐ, మైక్రోసర్వీసుల భవిష్యత్తుపై కీలక చర్చలు జరిగాయి. గ్లోబల్ కాపబిలిటీ సెంటర్స్, ఐటీ, ఫార్మా, ఫైనాన్స్ రంగాల విస్తరణతో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ ఉన్నత స్థాయికి ఎదుగుతున్నదని ఈ ఈవెంట్‌తో స్పష్టమైంది. డెవలపర్లకు ఉద్దేశించిన సాంకేతిక సెషన్లు, మెషో, గ్రోవ్ సంస్థల అనుభవాలు, ప్యానెల్ చర్చలు, ఫ్లింక్ ఆధారిత వర్క్‌షాప్‌లు వంటి అంశాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "విశ్వసనీయ డేటా పైప్లైన్స్ లేనిదే జెన్-ఏఐను నమ్మలేం" అనే సందేశం ఈ ఈవెంట్ మొత్తాన్ని నిర్వచించింది. తెలంగాణ రియల్‌టైం డేటా ఆర్థిక వ్యవస్థకు నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉందని ఈ ఈవెంట్ మరోసారి రుజువు చేసింది.

### నిషేధిత రసాయనంతో స్లీప్‌వెల్ దుప్పటి రాగ్ స్టిక్స్ పట్టు




ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో విక్రయించబడుతున్న స్లీప్‌వెల్ మస్కిటో రిపెలెంట్ ధూపదండలలో ఆరోగ్యానికి హానికరమైన, ప్రభుత్వ అనుమతి లేని "మెపర్‌ఫ్లూత్రిన్" అనే రసాయనాన్ని ఉపయోగిస్తున్నట్లు హోం ఇన్సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ (హికా) తేల్చింది. ఇది సెంట్రల్ ఇన్సెక్టిసైడ్స్ బోర్డ్ అండ్ రిజిస్ట్రేషన్ కమిటీ (సిఐబిఆర్‌సి) ఆమోదించని పదార్థం కావడంతో, దీని వినియోగం నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. సురక్షితమైన దోమల నివారణ కోసం ప్రభుత్వ ధ్రువీకరణ (సిఐఆర్ నంబర్ ఉన్న) ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని ప్రజలను హెచ్చరిస్తూ, ఈ అవినీతిపరుల ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరం మరియు పన్ను ఎగవేతకు దారితీస్తున్నాయని హికా తెలిపింది.

### ఓబెన్ ఎలక్ట్రిక్ ఫెస్టివ్ ఉత్సవంలో ₹35,000 బెనిఫిట్స్




ఓబెన్ ఎలక్ట్రిక్ తన ప్రీమియం ఎలక్ట్రిక్ బైక్‌లైన రోర్ ఇజెడ్ సిరీస్‌పై 'మెగా ఫెస్టివ్ ఉత్సవ్'ను ప్రకటించింది. ఈ పండుగ ఆఫర్‌లో భాగంగా, రోర్ ఇజెడ్ లేదా రోర్ ఇజెడ్ సిగ్మా కొనుగోలు చేసే కస్టమర్లకు ₹20,000 ధర తగ్గింపు, ₹10,000 వరకు క్యాష్‌బ్యాక్, ప్రతి కొనుగోలుపై గోల్డ్ కాయిన్, అదనంగా ఒక లక్కీ కస్టమర్‌కి ఐఫోన్ గెలిచే అవకాశం కల్పించనుంది. రోర్ ఇజెడ్ సిగ్మా 175 కిమీ పరిధి, 95 కిమీ వేగం, 3.3 సెకన్లలో 0-40 వేగం, రివర్స్ మోడ్, టిఎఫ్‌టి డిస్‌ప్లే వంటి ఫీచర్లతో అందుబాటులో ఉంది. దేశవ్యాప్తంగా 50కి పైగా షోరూమ్‌లతో అందుబాటులో ఉన్న ఈ బైక్‌లు, పండుగ సీజన్‌ను మరింత ప్రత్యేకంగా మార్చనున్నాయని కంపెనీ తెలిపింది.

### టీసీఎస్, సీఈఏ భాగస్వామ్యం ఫిజికల్ ఏఐ అభివృద్ధి

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మరియు ఫ్రాన్స్‌కు చెందిన ప్రఖ్యాత పరిశోధన సంస్థ సీఈఏ ఫిజికల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పరిశోధన, అభివృద్ధికి భాగస్వామ్యం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా రాబోయే పరిశ్రమల కోసం మానవ-రోబో సంభాషణ, సౌకర్యవంతమైన సహకారం, సామాజిక సహాయక రోబోట్స్ వంటి పరిష్కారాలను అభివృద్ధి చేయనున్నారు. తయారీ, లాజిస్టిక్స్, ఆటోమేషన్ తదితర రంగాల్లో వినియోగించగలిగే మెషిన్లను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఉన్న ఈ భాగస్వామ్యం ఫ్రాన్స్-ఇండో పరిశ్రమల పోటీతత్వాన్ని మెరుగుపరచనుంది. టీసీఎస్ ఫ్రాన్స్ పరిశోధన కేంద్రం పేస్ పోర్ట్ ద్వారా ఈ సహకారానికి మద్దతు ఇస్తోంది.

### నెక్సాన్.ఈవీ అడాస్ తో వచ్చేసింది: ధర ₹17.29 లక్షలు




భారతదేశంలో నంబర్ వన్ ఎలక్ట్రిక్ వాహనం అయిన టాటా నెక్సాన్.ఈవీ ఇప్పుడు అధునాతన భద్రతా ఫీచర్లైన అడాస్ తో లాంచ్ అయింది. కొత్తగా ప్రవేశపెట్టిన 'సాధికారత ఒఎ 45' వేరియంట్ ధర ₹17.29 లక్షలు కాగా, చడార్క్ ఎడిషన్‌కి ₹20,000 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. 5-స్టార్ భారత్ ఎన్‌సిఎపి రేటింగ్‌తో పాటు, కొత్తగా రియర్ విండో సన్‌షేడ్, అంబియంట్ లైటింగ్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ వాహనం 350%-%370 కి.మీ వరకు రేంజ్ ఇస్తుంది మరియు 15 నిమిషాల్లో 150 కి.మీకి సరిపడే చార్జింగ్ అందుతుంది. టాటా ఈవీ భద్రత, పనితీరు మరియు స్టైల్‌ను మిళితం చేస్తూ భారతీయ కుటుంబాలకు విశ్వసనీయ ఎంపికగా నిలుస్తోంది.

### స్కూట్ ఎవ్రీవేర్ సేల్: ఇండియాకు సింగపూర్ మాత్రమే ₹5,900 నుంచి టిక్కెట్లు!




సింగపూర్ ఎయిర్లైన్స్ యొక్క లోకాస్ట్ బ్రాండ్ స్కూట్ "ఎవ్రీవేర్ సేల్"ని సెప్టెంబర్ 9 నుండి 14 వరకు నిర్వహిస్తోంది. భారతదేశం నుండి సింగపూర్‌కు వన్-వే ఎకానమీ టిక్కెట్లు ₹5,900 మాత్రమే ప్రారంభమవుతాయి. ఈ ప్రత్యేక ఆఫర్ ద్వారా ఆసియా-పసిఫిక్ మరియు అంతర్జాతీయ గమ్యస్థానాలకు 50కి పైగా ప్రయాణాలు తక్కువ ధరలతో అందుబాటులో ఉంటాయి. చెన్నై, అమృతసర్, తిరుచ్చిరాపల్లి, విశాఖపట్నం, తిరువనంతపురం వంటి నగరాల నుంచి బయలుదేరే ప్రయాణికులు బాంకాక్, బాలి, మెల్‌బోర్న్, టోక్యో, ఓకినావా వంటి పర్యాటక గమ్యాల వైపు ప్రయాణించవచ్చు. ప్రత్యేకంగా, అమృతసర్ మరియు చెన్నై నుంచి ప్రయాణిస్తే, స్కూట్‌ప్లస్ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ లో ప్రయాణించే అవకాశం కూడా కలుగుతుంది, ఇందులో అదనపు సౌకర్యాలు, ప్రాధాన్యతా చెక్-ఇన్, వై-ఫై వంటి సేవలు ఉంటాయి. ప్రయాణాలు 23 సెప్టెంబర్ 2025 నుంచి 31 ఆగస్టు 2026 వరకు నిర్వహించవచ్చు. ఈ సేల్ ద్వారా వివిధ సంస్కృతులు, ఆహారాలు, మరియు ప్రపంచ ప్రఖ్యాత ప్రదేశాలను తక్కువ ధరలతో అనుభవించండి!

## లోన్ ఈఎంఐ చెల్లించకపోతే ఫోన్ లాక్

**త్వరలో కొత్త రూల్ రానుందని సమాచారం-రిమోట్‌గా లాక్ చేసే అధికారాన్ని రుణదాతలకు కల్పించే ఆస్కారం**




లోన్ పై కొనుగోలు చేసిన ఫోన్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నియమాలు తీసుకురావడానికి సిద్ధమవుతోంది. రుణదాతలు ఫోన్‌లకు సంబంధించిన రుణాలను సకాలంలో చెల్లించని పక్షంలో, ఆ ఫోన్‌లను రిమోట్‌గా లాక్ చేసే అధికారాన్ని రుణదాతలకు కల్పించనుంది. ఈ కొత్త నియమాలు అమల్లోకి వస్తే, లోన్ ఈఎంఐలు చెల్లించని వినియోగదారుల ఫోన్‌లు పనిచేయకుండా పోయే అవకాశం ఉంది. ఈ విధానాన్ని అమలు చేయడానికి, వినియోగదారుడి ముందస్తు అనుమతి తప్పనిసరి అని ఆర్‌బీఐ తెలిపింది. అంతేకాకుండా, వినియోగదారుల డేటా భద్రతకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా ఆర్‌బీఐ రూపొందించనుంది. ఈ నియమం ప్రకారం, ఫోన్ కొనుగోలు చేసే సమయంలోనే అందులో ఒక ప్రత్యేకమైన యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు. ఈ యాప్ ద్వారానే లోన్ చెల్లింపుల స్థితిని పర్యవేక్షిస్తారు. ఈ కొత్త నిబంధన వల్ల వినియోగదారులకు కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, రుణాల చెల్లింపుల్లో క్రమశిక్షణ పెరుగుతుందని ఆర్‌బీఐ భావిస్తోంది. రుణదాతలకు కూడా ఇది మేలు చేస్తుందని, బకాయిలు రికవరీ చేయడం సులభం అవుతుందని నిపుణులు అంటున్నారు.

# ఇక్కడా నేపాల్ తరహా నిరసనలు

**రాంపూర్ ఎన్నికల్లో ఏమి జరిగిందో అందరికీ తెలుసు-ఓట్ ఫ్రాడ్‌తో రాంపూర్ ఎన్నికలను కైవసం చేసుకున్న బిజేపీ**

**ఈసీ తప్పుడు విధానాలు మిరాపూర్ ఎన్నికల్లోనూ అదే జరిగింది-సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆరోపణలు**

**లక్నో:** సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ భారత ఎన్నికల కమిషన్ తీరుపై విరుచుకుపడ్డారు. 'ఓట్ చోరీ' పై భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్ సాయపడుతోందని, ఇలాంటి పద్ధతులను ఎన్నికల సంఘం మానుకోకుంటే నేపాల్ తరహా నిరసనలను దేశం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. 'ఎక్కడా ఓట్ల చోరీ జరక్కుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు ఉంది. ఓట్ల చోరీతో గెలవలేమని అనుకున్నప్పుడు వాళ్లు రివాల్వర్ పవర్‌తో ఓటును ఆపే ప్రయత్నం చేస్తారనే విషయం అందరికీ తెలిసిందే. అలాంటి పరిస్థితే తలెత్తితే మన పొరుగున ఉన్న నేపాల్‌లో జరిగినట్టే ప్రజలు రోడ్లపైకి వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి' అని అఖిలేష్ అన్నారు. రాంపూర్ ఎన్నికల్లో ఏమి జరిగిందో అందరికీ తెలుసునని.. తప్పుడు విధానాలు, ఓట్ ఫ్రాడ్‌తో రాంపూర్ ఎన్నికలను కైవసం చేసుకున్నారని మండిపడ్డారు. అలాగే మీరాపూర్ ఎన్నికల్లోనూ అదే జరిగిందని ఆరోపించారు. అయోధ్య ఎన్నికల్లో మంత్రి సహాయకుడు పట్టుబడ్డాడని అన్నారు. మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంపైనా అఖిలేష్ విమర్శలు చేశారు. ఆయన విదేశాంగ విధానం చాలా సందర్భాల్లో విజయవంతం కాలేదని అన్నారు. అయితే భారతదేశ సరిహద్దులు, పొరుగుదేశాల్లో శాంతి నెలకొనేలా కేంద్రం చూడాలని కోరారు.

**కొత్త లుక్‌లో అఖిలేష్**

మీడియా సమావేశంలో అఖిలేష్ కొత్త లుక్‌లో కనిపించారు. సిక్కు తలపాగా ధరించారు. ఉత్తరప్రదేశ్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సిక్కులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని చెప్పారు.



# నవంబర్‌లో భారత్‌కు డొనాల్డ్ ట్రంప్..

**భారత్‌తో వాణిజ్య సంబంధాలను పెంపొందించమే పర్యటన లక్ష్యం**

**ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటును తగ్గించే ప్రయత్నం**

**అమెరికా ఉత్పత్తులకు భారత మార్కెట్లో మరింత ప్రాప్యత కల్పించాలని నిర్ణయం**

**ముందుగా ట్రంప్ బృందం చర్చలు జరపేందుకు భారత్ రానున్న ట్రంప్ బృందం**



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నవంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని అంచనా. ఈ పర్యటనలో వాణిజ్యం, రక్షణ, ఉగ్రవాద నిరోధం వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి.

**పర్యటన ఉద్దేశ్యం**

ట్రంప్ పర్యటన ప్రధానంగా భారత్‌తో వాణిజ్య సంబంధాలను పెంపొందించడంపై దృష్టి పెడుతుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటును తగ్గించడం, అమెరికా ఉత్పత్తులకు భారత మార్కెట్లో మరింత ప్రాప్యత కల్పించడంపై ట్రంప్ బృందం చర్చలు జరపనుంది. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా పెరుగుతున్న ఆధిపత్యాన్ని నిలువరించడానికి ఇరు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడం ఈ పర్యటనలోని ముఖ్య ఉద్దేశ్యాల్లో ఒకటి. రక్షణ ఒప్పందాలు, సైనిక సహకారం కూడా ఈ చర్చల్లో ప్రధాన అంశాలుగా ఉంటాయి.

**రాజకీయ, ఆర్థిక ప్రాముఖ్యత**

ట్రంప్ పర్యటన రెండు దేశాల రాజకీయాలకు, ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. అంతర్జాతీయ వాణిజ్య విధానాలపై ట్రంప్ ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో భారత్‌తో వాణిజ్య ఒప్పందాలపై ఒక స్పష్టమైన అవగాహనకు రావాలని భావిస్తున్నారు. ఈ పర్యటనలో ఇంధన రంగంలో పెట్టుబడులు, అంతర్జాతీయ భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ పర్యటన, భారత్-అమెరికా సంబంధాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. గతంలో కూడా ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలను పెంపొందించడానికి పలు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. ఈ పర్యటనలో ఉమ్మడి ప్రకటనలు, ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు జరిగే అవకాశం ఉంది.

**భవిష్యత్ అంచనాలు**

ట్రంప్ పర్యటన తర్వాత ఇరు దేశాల మధ్య వాణిజ్య, రక్షణ సహకారం గణనీయంగా పెరుగుతుందని అంచనా. ఇది ఆసియాలో అమెరికా వ్యూహాత్మక స్థానాన్ని బలోపేతం చేయడమే కాకుండా భారత్‌కు ఒక బలమైన అంతర్జాతీయ భాగస్వామిని అందిస్తుంది. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. నవంబర్ నెలలో జరగనున్న ఈ కీలక సమావేశంపై ప్రపంచం దృష్టి సారించింది. ట్రంప్ రాకతో భారత్-అమెరికా మైత్రి కొత్త శిఖరాలను చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# సేవా పక్షం గా మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు

**సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు! దేశవ్యాప్తంగా నిర్వహించాలని బిజేపి నిర్ణయం**

**'స్వస్థ నారి-సశక్త భారత్' కార్యక్రమానికి అంకురార్పణ**



**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజును సెప్టెంబర్ 17న జరుపుకుంటారు. ఈ సందర్భంగా బీజేపీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా సేవా పక్షం నిర్వహించనుంది. కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ ఈ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పేదల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, పరిశుభ్రత, ఓడీఎఫ్ ప్లస్ మిషన్‌ను ముందుకు తీసుకెళ్లడం, "ఒక చెట్టు తల్లి పేరు మీద" వంటి కార్యక్రమాలను నిర్వహించడం, ఆత్మనిర్భర్ భారత్ సంకల్పాన్ని బలోపేతం చేయడం వంటివి లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశవ్యాప్తంగా రక్తదాన, ఆరోగ్య శిబిరాలు, మోడీ వికాస్ మారథాన్, ప్రదర్శనలు, మేధావుల సదస్సులు, సన్మాన కార్యక్రమాలు జరుగుతాయి. ముఖ్యంగా సెప్టెంబర్ 17న మధ్యప్రదేశ్‌లోని ధార్ నుంచి 'స్వస్థ నారి-సశక్త భారత్' కార్యక్రమం ప్రారంభం అవుతుంది.

**అభివృద్ధికి అనుసంధానమయ్యే ప్రజా ఉద్యమం**

ఈ సేవా పక్షం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజలను సేవ, పరిశుభ్రత- అభివృద్ధికి అనుసంధానించే ఒక ప్రజా ఉద్యమమని బీజేపీ పేర్కొంది. ఈ కార్యక్రమం మొత్తం జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పర్యవేక్షణలో జరుగుతుంది. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి బీజేపీ మంత్రులు, ఎంపీలు, ఇతర ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ఈ పక్షం రోజులు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు నుండి ప్రారంభమయ్యే ఈ పక్షం రోజులు ప్రజలను సేవ, అభివృద్ధి పనుల్లో చురుకుగా భాగస్వామ్యం చేసేందుకు ఒక అవకాశంగా నిలుస్తుంది.

**దేశవ్యాప్తంగా బీజేపీ కార్యక్రమాలు ఎలా ఉంటాయి?**

రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు/హెల్త్ క్యాంపుల నిర్వహణ.
ప్రధానమంత్రి మోదీ సేవ, అభివృద్ధి పనులపై ఆధారపడిన ప్రదర్శన.
మేధావుల సదస్సులు, ప్రతి రాష్ట్రంలో విశిష్ట వ్యక్తులకు సన్మానం.
సెప్టెంబర్ 21న "మోడీ వికాస్ మారథాన్" నిర్వహణ.
'స్వస్థ నారి-సశక్త భారత్' కార్యక్రమం సెప్టెంబర్ 17న మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లా నుంచి ప్రారంభం. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు చేరవేయడం ,పరిశుభ్రతా కార్యక్రమం, ఓడీఎఫ్ ప్లస్ మిషన్‌కు ఊతం ఇవ్వడం.
మిషన్ లైఫ్‌ను ప్రజా ఉద్యమంగా ప్రోత్సహించడం."ఒక చెట్టు తల్లి పేరు మీద" కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, హరిత భారతదేశం దిశగా అడుగులు వేయడం. ప్రధానమంత్రి మోదీ విజన్‌కు అనుగుణంగా వికసిత భారత్, ఆత్మనిర్భర్ భారత్ సంకల్పాన్ని ప్రోత్సహించడం. అక్టోబర్ 2న పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, మహాత్మా గాంధీ జయంతిలను ప్రత్యేక కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం. పక్షం రోజులు కేవలం ఒక సామాజిక కార్యక్రమం కాదు. భూపేంద్ర యాదవ్, సునీల్ బన్సల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ సేవా పక్షం కేవలం ఒక సామాజిక కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజలను సేవ, పరిశుభ్రత, ఆరోగ్యం, అభివృద్ధి పనులకు అనుసంధానించే ఒక పెద్ద అవకాశం అని అన్నారు. ఈ సమయంలో స్వదేశీ, ఆత్మనిర్భర్ భారత్ సందేశాన్ని కూడా విస్తృతంగా వ్యాప్తి చేస్తామని తెలిపారు. సునీల్ బన్సల్ మాట్లాడుతూ.. "ఈ సేవా పక్షం ప్రధానమంత్రి మోదీ జనసేవా ఆలోచనను దేశవ్యాప్తంగా పూర్తిగా అమలు చేసే అవకాశం. ప్రతి పౌరుడు ఈ పక్షంలో భాగస్వామి అయ్యి తమ ప్రాంతంలో పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణం మరియు అభివృద్ధి దిశగా సహకరించాలని మేము కోరుకుంటున్నాము" అని అన్నారు.

# నేడు మణిపూర్ కు ప్రధాని మోడీ

**భారీ భద్రత ఏర్పాటు చేసిన హెూంశాఖ**

**. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు .**

**గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న అల్లర్లు, అస్థిరత**

**నేటికీ పూర్తిగా సద్దుమణగని మైతేయి, కుకీ వర్గాల మధ్య ఘర్షణలు**

**రాష్ట్రంలో శాంతి స్థాపనకు, సాధారణ పరిస్థితులు నెలకొల్పడానికి ప్రధాని పర్యటన**



**న్యూఢిల్లీ :** మణిపూర్‌లో గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న అల్లర్లు, అస్థిరత నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ నేడు రాష్ట్ర పర్యటనకు వెళ్లనున్నారు. మే 3, 2023న మొదలైన మైతేయి, కుకీ వర్గాల మధ్య ఘర్షణలు ఇప్పటికీ పూర్తిగా సద్దుమణగలేదు. దాదాపు 865 రోజులకు పైగా కొనసాగిన ఈ సంక్షోభం రాష్ట్రంలో తీవ్ర ప్రాణ నష్టానికి, ఆస్తి నష్టానికి కారణమైంది. సీఎం బీరేన్ సింగ్ రాజీనామా అనంతరం ప్రస్తుతం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటన రాష్ట్రంలో శాంతి స్థాపనకు, సాధారణ పరిస్థితులు నెలకొల్పడానికి మొదటి అడుగు అవుతుందని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. అభివృద్ధి ప్రాజెక్టులతో ప్రజలను చేరుకోవాలనే ప్రయత్నంప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా మణిపూర్‌లో రూ. 1,200 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అంతేకాకుండా రూ. 7,300 కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం వంటి రంగాలకు సంబంధించినవి ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఈ ప్రాజెక్టుల గురించి ప్రచార బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఇంఫాల్‌లోని కాంగ్లా ఫోర్ట్, చూరాచంద్‌పూర్‌లోని పీస్ గ్రౌండ్స్‌లో ప్రధాన కార్యక్రమాలు జరగనున్నాయి. ఇక్కడే ప్రధాని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

**శాంతి, సమన్వయం కోసం ప్రజల ఆకాంక్షలు**

ప్రధాని పర్యటనపై మణిపూర్ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా రెండు ప్రధాన సముదాయాల మధ్య తీవ్రమైన విభేదాలు, అపనమ్మకం పెరిగిపోయాయి. ఇప్పుడు ప్రధాని రాకతో ఈ రెండు వర్గాల మధ్య సంభాషణలు మొదలవుతాయని, శాంతి ప్రక్రియ వేగవంతం అవుతుందని వారు భావిస్తున్నారు. ప్రాణనష్టం, ఆస్తుల విధ్వంసం, నిరాశ్రయులైన ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలకు పరిష్కారం లభిస్తుందని ప్రజలు నమ్మకంతో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, రాష్ట్రపతి పాలన ద్వారా శాంతి భద్రతలను పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ప్రధాని ప్రత్యక్ష పర్యటనతో పరిస్థితిలో గణనీయమైన మార్పు వస్తుందని ఆశిస్తున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో మణిపూర్‌లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంది.ఈపర్యటన కేవలం అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం కాకుండా, మణిపూర్‌లో తిరిగి శాంతి, స్థిరత్వం నెలకొల్పడానికి ఒక ముఖ్యమైన సందర్భం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద ఈ పర్యటనపై మణిపూర్ ప్రజల చూపు ఉంది.

# కర్ణాటకలో మళ్లీ 'కులగణన'

**సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 మధ్య సర్వే - 7 కోట్లమంది ప్రజల సామాజిక విద్యా పరిస్థితిని అంచనా**



**బెంగళూరు :** కర్ణాటకలో 'కులగణన'గా ప్రసిద్ధిగాంచిన రాష్ట్ర సామాజిక విద్యాసర్వేను చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. 420 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ సర్వేను జూన్ 12న కర్ణాటక మంత్రివర్గం ఆమోదించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 మధ్య సర్వే నిర్వహిస్తామన్న సీఎం పూర్తి శాస్త్రీయంగా దీన్ని పూర్తిచేస్తామని వివరించారు.సర్వేలో మొత్తం 60ప్రశ్నలు ఉంటాయన్న ముఖ్యమంత్రి 7 కోట్లమంది ప్రజల సామాజిక విద్యా పరిస్థితిని అంచనా వేసేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర వెనకబడిన వర్గాల కమిషన్ ఛైర్మన్ మధుసుదన్ నాయక్ నేతృత్వంలో సర్వే చేసి డిసెంబర్‌లోగా రిపోర్టును కమిషన్ ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. దసరా సెలవుల సమయంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని లక్షా 75 వేలమంది ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొంటారు. ఇందుకు 20 వేల రూపాయలను వారి ఇవ్వనున్నారు. సర్వేలో 325 కోట్లు ఇందుకే కేటాయించారు. 2015లో సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వే కోసం కర్ణాటక ప్రభుత్వం 165 కోట్లు ఖర్చుచేసింది. అయితే సర్వే అశాస్త్రీయంగా జరిగిందంటూ ఆధిపత్య వొక్కలిగలు, వీర శైవ లింగాయత్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్త సర్వే కోసం డిమాండ్ చేయడంతో ఆ సర్వేను రద్దు చేశారు. తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ఇతర నేతల ఆదేశాలతో కొత్త సర్వే నిర్వహించేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమైంది.

# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం

**మోదీ, ధనఖడ్, చంద్రబాబు హాజరు**

**జగదీప్ ధనఖడ్ ఆకస్మిక రాజీనామాతో అనివార్యమైన ఎన్నిక**

**ప్రతిపక్ష ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పై గెలుపు**

**ప్రత్యర్థిపై 152 ఓట్ల భారీ మెజారిటీతో విజయం**





**న్యూఢిల్లీ :** భారత నూతన ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో శుక్రవారం ఉదయం ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, హెూంమంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. మాజీ ఉప రాష్ట్రపతులు జగ్‌దీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.అయిదే జగదీప్ ధన[illegible]డ్ ఆకస్మిక రాజీనామాతో ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది. సీపీ రాధాకృష్ణన్ను ఎన్డీఏ కూటమి రంగంలోకి దింపగా, ప్రతిపక్ష ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పోటీ చేశారు. ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో సీపీ రాధాకృష్ణన్ తన ప్రత్యర్థిపై 152 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ముందుకు నుంచి ఉన్న అంచనాల తగ్గట్లు ఉపరాష్ట్రపతి అయ్యారు.ఇప్పుడు ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఇప్పుడు రాధాకృష్ణన్తో ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేయించారు. అయితే రాజీనామా చేసిన తర్వాత ధన్‌ఖడ్ బహిరంగ కార్యక్రమంలో కనపడడం నేడే తొలిసారి.

**సీపీ రాధాకృష్ణన్ ఎవరు?**

సీపీ రాధాకృష్ణన్ 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. ఆయన పూర్తి పేరు చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్. ఇందులో పొన్నుసామి ఆయన తండ్రి పేరు. %దీదీూ% పట్టభద్రుడైన సీపీ రాధాకృష్ణన్, కళాశాల రోజుల్లో టేబుల్ టెన్నిస్, అథ్లెట్‌గా ఉన్నారు. క్రికెట్, వాలీబాల్ క్రీడలపై అమితాసక్తి కనబరిచేవారు. భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ స్థాయికి చేరుకోవాలనే కోరికతో ఆయన పేరునే రాధాకృష్ణన్‌కు ఆయన తల్లి పెట్టారు. సీపీ రాధాకృష్ణన్ 16వ ఏట నుంచి %RSS%, జన్‌సంఘ్‌లతో కలిసి పనిచేశారు. కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి 1998, 1999 ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. 2004 నుంచి 2007 వరకు తమిళనాడు %దీజీూ% అధ్యక్షుడిగా పనిచేశారు. అప్పట్లో 93 రోజులపాటు తమిళనాడులోని ప్రతి నియోజకవర్గాన్ని చుడుతూ 19వేల కిలోమీటర్ల మేర రథయాత్ర నిర్వహించి నదుల అనుసంధానం, అంటరానితనం, ఉగ్రవాదం నిర్మూలన గురించి ప్రచారం చేపట్టారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసిన రాధాకృష్ణన్ 3.89 లక్షల ఓట్లతో రెండోస్థానానికి పరిమితమయ్యారు.2019 ఎన్నికల్లోనూ కోయంబత్తూరు స్థానం నుంచి పోటీచేసిన రాధాకృష్ణన్ ఓటమి పాలయ్యారు. 2023 ఫిబ్రవరి 12న తొలిసారి ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 2024 మార్చి 19న అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాజీనామాతో ఆ మరుసటిరోజు నుంచి తెలంగాణ గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. 2024 జులై 27న మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ అయిన ఆయన ప్రస్తుతం అక్కడే సేవలందిస్తున్నారు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గెలిచిన ఆయన సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకటరామన్‌ల తర్వాత తమిళనాడు నుంచి ఆ పీఠాన్ని అధిష్ఠించిన మూడో వ్యక్తిగా రికార్డులకెక్కారు.సీపీ రాధాకృష్ణన్ 1998, 1999లో ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ-జౌళి ఛైర్మన్‌గా, పార్లమెంటరీ కమిటీ-పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్, కన్సల్టేటివ్ కమిటీ, స్టాక్ ఎక్స్ఛేంజ్ అక్రమాలపై దర్యాప్తునకు సంబంధించిన పార్లమెంటరీ ప్రత్యేక కమిటీలలో సభ్యుడిగా పనిచేశారు. 2004లో పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో భాగంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. తైవాన్‌కు వెళ్లిన మొదటి పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోనూ ఆయన సభ్యుడిగా ఉన్నారు. సీపీ రాధాకృష్ణన్ 2016 నుంచి 2020 మధ్యకాలంలో కాయిర్-కొబ్బరి పీచు బోర్డు ఛైర్మన్‌గా సేవలందించారు. 2020లో కేరళ బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమితులై 2022 వరకు పనిచేశారు. ప్రస్తుతం దేశ రెండో అత్యున్నత పదవికి ఎన్నికయ్యారు.

# డీజిల్‌లో ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన**



**హైదరాబాద్ :** డీజిల్‌లో ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్ కలుపుతాం: నితిన్ గడ్కరీ దేశంలో ఇంధన దిగుమతుల ఖర్చును తగ్గించేందుకు ఇథనాల్ కలుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇ20 పెట్రోల్ వాడకం గురించి వాహనదారుల్లో ఉన్న అపోహలపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. అయితే తాజాగా ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్‌ను డీజిల్‌లో కలపనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. డీజిల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగం విజయవంతం కాలేదని.. అందువల్ల దానికి బదులుగా ఐసోబుటనాల్ మెరుగైనది గుర్తించినట్లు చెప్పారు గడ్కరీ. డీజిల్‌లో ఇథనాల్ మిక్స్ చేసినప్పుడు ఇంజిన్ సమస్యలతో పాటు కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని చెప్పారు. బయోఫ్యూయల్ మిక్సింగ్ విదేశీ కరెన్సీని ఆదాచేయటంతో పాటు భారీ ఫ్యూయెల్ బిల్లుల నుంచి ఉపశమనం కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పెట్రోల్ లో ఇథనాల్ మిక్సింగ్ పై సోషల్ మీడియాలో తనపై కావాలనే తప్పుడు ప్రచారం కొనసాగించాలని గడ్కరీ ఇటీవల అన్నారు. అవి పూర్తిగా పెట్రోల్ లాబీ స్పాన్సర్ చేసిన పెయిడ్ ప్రచారం అన్నారు గడ్కరీ. ఈ20 ఇంధనానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రేరేపించబడిందని అన్నారు. ఇథనాల్ వల్ల వాహనాల ఇంజన్లు పాడవుతాయనం పూర్తిగా నిరాధారమైనదిగా కొట్టిపడేశారు. కానీ కొందరు నిపుణులు మాత్రం ఇథనాల్ వల్ల పాత వాహనాల్లో ఇంజిన్లో తుప్పు, రబ్బర్ భాగాలు పడవటం జరుగుతుందని అంటున్నారు. మైలేజ్ కూడా దెబ్బతింటుందని చెబుతున్నారు. ప్రస్తుతం డీజిల్ విషయంలో ఐసోబుటనాల్ కలపాలనుకోవటానికి కారణం అందులో ఇథనాల్ కంటే ఎక్కువ ఎనర్జీ ఉండటమే. డీజిల్‌లో కలిపినప్పుడు ఇంజిన్ పనితీరు మెరుగుపడి కాలుష్యం కూడా తగ్గినట్లు గుర్తించారు. ఇథనాల్ మాదిరిగానే ఐసోబుటనాల్ కూడా చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి తయారు చేస్తారు. ఇక్కడ అసలు సమస్య ఏంటంటే ఐసోబుటనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడమే. దీని శుద్ధికి కర్మాగారాలకు నూ టెక్నాలజీ అవసరం ఉందని తెలుస్తోంది.

# భారత వృద్ధిని చూసి ఓర్వలేకే సుంకాలు..

**ట్రంప్ సర్కార్‌పై ఆర్ఎస్ఎస్ చీఫ్ పరోక్ష వ్యాఖ్యలు..**



**న్యూఢిల్లీ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ శుక్రవారం భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలపై స్పందించారు. పరోక్షంగా స్పందిస్తూ.. భారత వృద్ధికి భయపడే వారు అలాంటి చర్యలు తీసుకుంటారని అన్నారు. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ నిరాశ నుంచి ఈ చర్యలు వచ్చాయని అన్నారు. గత నెలలో ట్రంప్ సర్కార్ భారత్‌పై 50 శాతం సుంకాలను విధించారు. ఇందులో 25 శాతం పరిస్పర సుంకాలు కాగా, రష్యా నుంచి ఆయిల్ కొంటూ ఉక్రెయిన్ యుద్ధానికి పరోక్షంగా రష్యాకు సహకరిస్తున్నారని చెబుతూ మరో 25 శాతం సుంకాలు ప్రకటించారు. ఈ సుంకాలను భారత్ అన్యాయం, అసమంజసమైనవిగా పేర్కొంది. ఈ సుంకాలపై భగవత్ మాట్లాడుతూ.. "భారత్ బలంగా మారితే తమకు ఏం జరుగుతుందో, వారి స్థానాలు ఎలా మారుతాయో అని ప్రపంచం భయపడుతుంది. అందుకే భారతీయ వస్తువులపై సుంకాలు విధిస్తున్నారు" అని అన్నారు. శుక్రవారం నాగ్‌పూర్‌లోని యోగా ఆధ్యాత్మిక శిక్షణా కేంద్రం అయిన బ్రహ్మకుమారీస్ విశ్వశాంతి సరోవర్ 7వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ప్రపంచ సమస్యలకు పరిస్కాలను అందించగల, ప్రపంచాన్ని పురోగతి వైపు నడిపించే సామర్థ్యంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం గొప్పదని, భారతీయులు గొప్పగా ఉండటానికి కృషి చేయాలని, భారత్ గొప్పగా ఎదగాలని కోరుకున్నారు.

# నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కర్కీ..

**యువత, ఆర్మీ, ప్రెసిడెంట్ మధ్య కుదిరిన అవగాహన..మాజీ చీఫ్ జస్టిస్ కర్కీకి యువ ప్రతినిధుల మద్దతు..**



**ఖాట్మండ్ :** నేపాల్‌లో అవినీతికి వ్యతిరేకంగా యువతి చేపట్టిన ఆందోళనల తర్వాత ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా చేశారు. ఆయన మంత్రి వర్గంలో చాలా మంది రాజీనామాలు సమర్పించారు. అయితే, నేపాల్‌కు ప్రస్తుతం తాత్కాలిక ప్రధానిగా మాజీ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన సుశీల కర్కీ ప్రమాణస్వీకారం చేయబోతున్నట్లు తెలిసింది. జెన్-జెడ్ యువ ప్రతినిధులు ఈమె పేరును ప్రధానిగా సిఫారసు చేశారు. ఆర్మీ, అధ్యక్షుడితో జరిగిన చర్చల్లో అత్యున్నత పదవి కోసం కర్కీని ఎంచుకున్నారు. శుక్రవారం రాత్రి 9 గంటలకు ఆమె పదవీ బాధ్యతలు చేపడుతారని తెలుస్తోంది. జెన్-జెడ్ నిరసనకారులు, అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్, ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దెల్ మధ్య ఏకాభిప్రాయం తర్వాత కర్కీని తాత్కాలిక ప్రధానిగా ఎంచుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. కేర్ టేకర్ ప్రభుత్వానికి చిన్న మంత్రివర్గం ఉంటుందని, మొదటి సమావేశం శుక్రవారం రాత్రి జరుగుతుందని సంబంధిత వర్గాలు చెప్పాయి. ఏడు ప్రాంతీయ పార్లమెంట్‌లతో పాటు ఫెడరల్ పార్లమెంట్‌ను రద్దు చేయాలని మంత్రి వర్గం సిఫారసు చేసే అవకాశం ఉంది.



"మీరు ప్రవేశించడానికి భయపడే గుహ మీరు వెతుకుతున్న నిధిని కలిగి ఉంటుంది."
- జోసెఫ్ కాంప్‌బెల్



"చాలా దూరం వెళ్లే సాహసం చేసే వారు మాత్రమే ఎంత దూరం వెళ్లగలరో తెలుసుకోగలరు."
- టి.ఎస్. ఎలియట్



"మీరు నిర్భయంగా ఉండవలసిన అవసరం లేదు. భయపడి చేయడం కూడా అంతే ధైర్యం."
-సుసాన్ జెఫర్స్

# ప్రపంచ పెట్టుబడులకు కేంద్రంగా హైదరాబాద్



- సీఐఐ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కంపెనీలకు సీఎఫ్ఓలు గుండెకాయ లాంటివారని కితాబు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మహానగరం ఐటీ నుంచి లైఫ్ సైన్సెస్ వరకు మరియు అధునాతన తయారీ పరిశ్రమలతో ప్రపంచ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాదు సోమాజిగూడ ప్రైవేట్ హోటల్లో (కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) సౌత్ రీజియన్ నిర్వహించిన (చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్స్) లీడర్షిప్ అవార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఒక యువ రాష్ట్రం అన్నారు. తెలంగాణ ఒక నగర రాజ్యం దేశం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తుందని అభివర్ణించారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, మంచి వాతావరణం, ఔటర్ రింగ్ రోడ్డు, గొప్ప ఎయిర్పోర్ట్, భాష సమస్య లేదు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ, పెద్ద సంఖ్యలో నైపుణ్యం కలిగిన ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయని వివరించారు. దేశం నలుమూలల నుంచి తెలంగాణలో కంపెనీలు పెట్టేందుకు %జఖీూ% లు కీలక భూమిక పోషించాలి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కలిసి పనిచేద్దామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. మనిషికి గుండె ఎంత ప్రధానమైనదో కంపెనీ నిర్వహణలో ల పాత్ర అంతే కీలకమైందని అన్నారు. ఒక కంపెనీ ఉన్నతి సి ఎఫ్ ల పై ఆధారపడి ఉంటుందని అన్నారు. కోవిడ్ తర్వాత, జీఎస్టీ రేషనలైజేషన్ సందర్భాల్లో సిఎఫ్ఓల పాత్ర కీలకమైందని అన్నారు. సిఐఐ సిఎఫ్ఓ ఎక్సలెన్స్ అవార్డ్స్ 4వ ఎడిషన్‌లో మీతో కలవడం నాకు గౌరవంగా, ఆనందంగా ఉంది. నిజం చెప్పాలంటే, ఒకేసారి ఇంతమంది సీఎఫ్ఓలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం చాలా అరుదుగా వస్తుందన్నారు. సాధారణంగా ఈ స్థాయిలో ఫైనాన్స్ నిపుణులు ఒకచోట చేరడం అంటే %-% రాష్ట్ర బడ్జెట్ ఆడిట్ సమయం వచ్చిందనేది అర్థం అని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక వేదికను సృష్టించిన సిఐఐ సదరన్ రీజన్‌ను అభినందిస్తున్నాను. ఈ అవార్డులు నాయకత్వం, నైతికత, సహనశీలతను ప్రతిబింబిస్తాయి అన్నారు. ఇవే మన వృత్తిని, మన దేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్షణాలు అని డిప్యూటీ సీఎం వివరించారు. సాధారణంగా అవార్డుల స్టేజ్‌పై వెలిగే తారలు, క్రీడా మైదానంలోని వీరులను గౌరవిస్తాం. కానీ ఈ రోజు మనం కాంతులు వెలిగేలా చూసుకునే, స్టేడియం బిల్లులు చెల్లించే వారిని గౌరవిస్తున్నాం అని %జఖీూ% ల గురించి డిప్యూటీ సీఎం అభివర్ణించారు. సిఎఫ్ఓ పాత్ర ఈ రోజుల్లో కేవలం లెక్కలు చూసుకోవడం, కంప్లయెన్స్ నిర్వహించడమే కాకుండా వ్యూహకర్త, భాగస్వామి, సృజనకర్తగానూ మారిందని అన్నారు. ప్రపంచ అస్థిరత, డిజిటల్ మార్పు, పర్యావరణ సవాళ్ల మధ్య సంస్థలను నడిపే ప్రధాన భాగస్వాములుగా సీఎఫ్ఓలు మారుతున్నారు. కొంతమేరకు సీఎఫ్ఓలు ఫుట్‌బాల్‌లో గోల్‌కీపర్ల వంటి వారు. అన్నీ సజావుగా జరిగితే ఎవరూ గుర్తించరు, కానీ ఒక సంక్షోభం వస్తే అందరి చూపు %జఖీూ% ల పైనే ఉంటుంది అన్నారు. హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు కేంద్రంగా మారింది, అదే సమయంలో పారదర్శకత, డిజిటల్ మార్పు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సంస్కృతిని నిర్మించడంలో తెలంగాణ ప్రభుత్వ కృషి చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం వంటి కార్యక్రమాలు సమగ్ర విద్యా దీర్ఘకాల వృద్ధికి పునాది అన్న మన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి అన్నారు. ఈ మహోన్నత కార్యక్రమంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత పరిశ్రమల సహకారాన్ని ఆహ్వానిస్తున్నాము అన్నారు. ఈ రోజుల్లో పెట్టుబడిదారులు, నియంత్రణ సంస్థలు, తమ వ్యూహాల తో స్థిరత్వాన్ని (సస్టెయినబిలిటీ) కలిపేలా ఆర్థిక నాయకులపై ఆశలు పెంచుతున్నారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ కూడా ఈ దిశలో ధైర్యంగా అడుగులు వేస్తోంది. గ్రీన్ పవర్ ను ప్రోత్సహించడం, కాలుష్య కారకాలను తగ్గించే విధానాలను శర వేగంగా అమలు చేస్తుంది అని తెలిపారు. నేటి సీఎఫ్ఓలు లాభనష్టాల లెక్కల్లో ఎంత నైపుణ్యం చూపిస్తారో, అంతే నైపుణ్యంతో కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను కూడా అర్థం చేసుకోవాలి, మరొక మాటలో చెప్పాలంటే, మీరు లాభాలను ఎంత బాగా లెక్కపెడతారన్నది మాత్రమే కాదు, ఆ లాభాల అర్థం కోసం ఎంత బాగా ఉపయోగపడుతున్నాయో కూడా ఇప్పుడు మీ మూల్యాంకనంలో భాగమైంది అని డిప్యూటీ సీఎం తెలిపారు. పారదర్శకత, సమర్థత, సృజనాత్మకత ఇవే మా ప్రభుత్వానికి ప్రాధాన్యమైన విలువలు. ఇవే గొప్ప సిఎఫ్ఓ నాయకత్వానికి కూడా గుర్తింపు అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ రోజు సిఐఐ ఇక్కడ ప్రతిభను గుర్తించడం ద్వారా తెలంగాణ, భారత ఆర్థిక వృద్ధి యొక్క భవిష్యత్తుకే లక్షణాన్ని ప్రసరిస్తుంది అన్నారు. ఏ సంస్థైనా, ఏ ప్రభుత్వమైనా %-% నేటి సవాళ్లను ఒంటరిగా ఎదుర్కోలేరు. ఈ వేదికలు ఆర్థిక నాయకులు పరస్పరం జ్ఞానం, ఉత్తమ పద్ధతులు పంచుకునే వేదికలుగా మారుతున్నాయి అన్నారు. నిజంగా చెప్పాలంటే, ఇవి జాగ్రత్త కథల్ని పంచుకునే వేదికలుగా కూడా ఉంటాయి, ఎందుకంటే ఒక సీఎఫ్ఓ నిద్రలేని రాత్రి నుంచి నేర్చుకున్న పాఠం, మరో సీఎఫ్ఓను అదే పరిస్థితి నుంచి కాపాడవచ్చు అని డిప్యూటీ సీఎం వివరించారు.విజేతలు, నామినీలు అందరికీ హృదయపూర్వక అభినందనలు. మీ విజయాలు మీకే కాకుండా ఆర్థిక సమాజానికి, దేశానికీ గర్వకారణం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించేందుకు, ప్రతిభను పెంపొందించేందుకు, వృద్ధిని సమగ్రంగా, స్థిరంగా చేయేందుకు మీతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. మనం కేవలం సంఖ్యల్లోనే కాదు దృష్టిలో, విలువల్లో, బాధ్యతలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేద్దాం అన్నారు. ఈ రోజు విజేతలు ట్రోఫీలతో ఇంటికి వెళ్తారు, కానీ ఒక సీఎఫ్ఓ లభించే అసలైన బహుమతి చాలా అరుదైన ఆడిటర్ల ఎలాంటి ఫుట్‌నోట్‌లు లేని వార్షిక నివేదిక అని నవ్వుతూ చెప్పారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి

- కళాశాలలు బంద్ చేస్తున్న ప్రభుత్వ మౌనం సరికాదు
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు తరచూ ఆటంకాలు కలుగుతున్న ప్రభుత్వం లో చలనం లేకపోవడం సిగ్గు చేటని,కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తూ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని,సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం సీఎం నిర్లక్ష్యానికి నిదర్శనమని,గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు బకాయిలు 8వేల కోట్లు పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయని,ఫీజు బకాయిలు విడుదల లేక విద్యార్థులతో పాటు బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు,సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ఫీజు బకాయిల విడుదల పై మాట తప్పారని, గతంలో డిగ్రీ కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సెమిస్టర్ పరీక్షలు బహిష్కరించడం వల్ల విద్యార్థులకు సకాలంలో పరీక్షలు జరగలేదని ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్తే కళాశాలల వారు పరీక్షలు నిర్వహించారని కానీ ఇప్పటికీ ఫీజు బకాయిలు విడుదల లేక డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు డబ్బులు కట్టి మరి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు.

## జీరో ఫిర్యాదులే లక్ష్యంగా పని చేయండి

**టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అసిస్టెంట్ ఇంజినీర్లు జీరో ఫిర్యాదులే లక్ష్యంగా పని చేయాలని, కనీసం వారానికి రెండు సార్లు తమ పరిధిలోని బస్తీల్లో, కాలనీల్లో విద్యుత్ నెట్వర్క్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయడం, వినియోగదారులను కలవడం వంటివి చేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ అసిస్టెంట్ ఇంజినీర్లను ఆదేశించారు. శుక్రవారం, మింట్ కాపౌండ్ లోని ప్రధాన కార్యాలయం లో రంగారెడ్డి జోన్ మరియు మేడ్చల్ జోన్ లో వివిధ విభాగాలకు చెందిన దాదాపు 180 మంది అసిస్టెంట్ ఇంజినీర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. సెక్షన్ ల వారీగా ఎక్కువ ఫిర్యాదులు నమోదవుతున్న అసిస్టెంట్ ఇంజినీర్లతో నేరుగా సీఎండీ మాట్లాడుతూ, ఫిర్యాదులు గల కారణాలను విశ్లేషించి మరోసారి అలాంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులతో నేరుగా కలుస్తూ స్నేహభావంతో మెలగాలని, వారికీ ఎలాంటి సమస్య ఎదురైనా, అది ఏ సమయమైనా మీ దృష్టి కి తీసుకువచ్చే వాతావరణాన్ని క్షేత్ర స్థాయిలో కల్పించాలని సీఎండీ తెలిపారు. ఇరుకైన గల్లీలు, మురికివాడల్లో ప్రమాదకరంగా వున్న ఓవర్ హెడ్ లైన్ల స్థానంలో ఎయిర్ బంచెడ్ కేబుల్ ఏర్పాటు చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, దీనికి సంబంధించి పరిపాలనపర అనుమతులను సంస్థ సులభతరం చేసిందని సీఎండీ తెలిపారు.ఈ సమావేశంలో డైరెక్టర్ లు డా. నరసింహులు, శివాజీ, శ్రీ చక్రపాణి, ఇతర అధికారులు వేణు గోపాల్, సురేష్ పాల్గొన్నారు.

## 11వ సీపీఏ ఇండియా రీజియన్ సమావేశంలో పాల్గొనడం మా అదృష్టం

**శాసనమండలి డిప్యూటీ ఛైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కర్ణాటకలోని బెంగళూరు చారిత్రాత్మక నగరంలో జరుగుతున్న 11వ సీపీఏ ఇండియా రీజియన్ సమావేశంలో పాల్గొని ప్రసంగించడం నా అదృష్టం అని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ ఛైర్మెన్ డా :బండా ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతిపెద్దది, 1950 రాజ్యాంగం ద్వారా స్థాపించబడిన పార్లమెంటరీ వ్యవస్థలో 1.4 బిలియన్లకు పైగా ప్రజలు పాల్గొంటున్నారు అని ఆయన తేలిపారు. కులం, మతం తో సంబంధం లేకుండా 18 ఏళ్లు పైబడిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉందని నిర్ధారిస్తుంది. ఎన్నికైన ప్రతినిధులు ప్రజల విభిన్న ఆందోళనలు మరియు ఆకాంక్షలను ప్రతిబింబించడానికి ఈ సమ్మిళితత్వం పునాది. ప్రభుత్వం మరియు ప్రతిపక్షాలు ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, విధానాలను విమర్శించడానికి మరియు నిర్ణయాలను మెరుగుపరచడానికి ఒక వేదికను అందించండి. చట్టాలు సమగ్రత, సమతుల్యత మరియు జవాబుదారీతనంతో రూపొందించబడ్డాయని నిర్ధారించుకోండి ప్రభుత్వ నిర్ణయాలు నిరంతరం పరిశీలనలో ఉంటాయి. పౌరులు చట్ట రూపకల్పన ప్రక్రియతో ముడిపడి ఉంటారు. వారి ఆకాంక్షలు రాష్ట్ర ప్రాధాన్యతలలో ప్రతిబింబిస్తాయి. నేడు, పౌరులు తమ ఎన్నికైన ప్రతినిధుల నుండి మరిన్ని ఆశిస్తున్నారు. పరిష్కారాల కోసం వారు శాసనసభల వైపు చూస్తారు. విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు ఉపాధి. మహిళలు, యువత మరియు అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు. వాతావరణ మార్పు, సాంకేతికత మరియు స్థిరమైన అభివృద్ధిని వారు ఆశిస్తున్నారు. అని వారు బెంగళూరులో జరుగుతున్న 11వ సీపీఏ ఇండియా రీజియన్ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ ఛైర్మెన్ డా :బండా ప్రకాష్ ముదిరాజ్ తెలియజేసారు.

## నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర ముమ్మాటికి కమ్యూనిస్టులదే

- తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు
- పోరాటంలో పాల్గొని త్యాగాలు చేసిన సమరయోధులకు పెన్షన్లు నిరాకరించిన బీజేపీ ప్రభుత్వం
- చరిత్రను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందుదామనుకున్న బీజేపీకి ప్రజలు గుణపాఠం చెబుతారు
- 10 లక్షల ఎకరాలు భూమిని పేదలకు పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులది
- కమ్యూనిస్టు పోరాటాల ఫలితంగానే వెట్టిచాకిరీ రద్దు , భూసంస్కరణ చట్టం అమలు
- భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర ముమ్మాటికి కమ్యూనిస్టులదే అని భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ ఉద్ఘాటించారు. సిపిఐ నాయకత్వం వహించిన తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని మండి పడ్డారు. హైదరాబాద్, సోమాజిగూడ, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్, సీనియర్ నాయకులూ పి.ప్రేమ్ పావని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. ఛాయాదేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి. స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, కార్యవర్గసభ్యులు ఎండి. సలీమ్, కంపల్లి శ్రీనివాస్, సమితి సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్ లతో కలసి ఈ.టి. నరసింహ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల అరాచకాలు ఆగడాలు సహించలేని సాధారణ ప్రజల సైతం బందూకులు చేతబట్టి సాయుధ పోరాటం చేసి భూస్వామ్య వ్యవస్థ మెడలు వంచారని గుర్తు చేసారు. మహత్తరమైన సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 4,000 మంది తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. వెట్టి చాకిరి వ్యవస్థ రద్దుకై పౌర ప్రజాస్వామిక హక్కుల సాధనకై సాగిన ఈ మహోజ్వలమైన ఉద్యమ ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదని అన్నారు. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగిందని, కౌలు రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కుదారులుగా గుర్తించబడ్డారని తెలిపారు. ఇంతటి సాహసం, అమరత్వంతో కూడిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఉద్యమంలో పాల్గొనని బిజెపి ఇవ్వాలా ఇది హిందూ ముస్లిం మధ్యల జరిగిన సంఘర్షణగా చిత్రీకరించి భవిష్యత్తు తరాలకు తప్పుడు చరిత్రను అందిస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఆగ్రహం వ్యక్తం చేసారు. భూస్వాముల ప్రయోజనాలు కాపాడటం కోసం ప్రజలపై అణచివేత కొనసాగించటం కోసం మాత్రమే రజాకార్ల సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్న ఈ చరిత్రపై తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తూ సినిమాల ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాద శక్తులపై తమ భావాజాల పోరాటం ఉధృతం చేస్తామని ఈ.టి. నరసింహ చెప్పారు.

## సింగరేణి లాభాల్లో కార్మికులకు 35 శాతానికిపైగా వాటా ఇవ్వాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు 35 శాతానికిపైగా వాటా ఇవ్వాలని, దసరాకు ముందే బోనస్ కార్మికులకు అందజేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, కార్మిక నాయకులు, కార్మిక కుటుంబాలతో సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ను కలిసి పలు సమస్యల పై మెమోరాండం ఇచ్చారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ, అలియాస్ పేర్లతో ఉద్యోగంలో చేరిన నలుగురు కార్మికులను డిస్మిస్ చేయడం దారుణమని వారికి ఉద్యోగాలు తిరిగి ఇవ్వాలని కోరామన్నారు. మెడికల్ బోర్డు వల్ల నష్టపోయిన 54 మంది కార్మికుల వారసుల కోసం రీ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అలాగే గతంలో మాదిరిగా నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. పదో తరగతి పాస్ కాలేదనే సాకుతో పెండింగులో పెట్టిన ఉద్యోగాలను ఇవ్వాలి అని ఎలాంటి చదువు లేకున్నా డిపెండెంట్ ఉద్యోగలు ఇవ్వాలని కొరమని చెప్పామన్నారు. పెండింగ్ లో ఉన్న క్లరికల్ పరీక్ష నిర్వహించాలి అని పరీక్ష సిద్ధం అయినా అభ్యర్థులకు న్యాయం చేయాలి నిమ్స్ టారిఫ్ పేరిట నాణ్యమైన వైద్యం అందలేకపోతుంది దీని స్థానంలో సీజీహెచ్ఎస్ పాలసీ అమలు చేసి కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించాలి. భూనిర్వాసితులకు కంపెనీ లో ఉద్యోగం ఇచ్చే విధంగా పాలసీ చేయాలి అని కోరారు గతంలో 600 మంది భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశం కల్పించిన విధంగా ఇతరులకు కూడా ఉద్యోగం ఇవ్వాలి. 190/240 నిండిన బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ గా రెగ్యులరైజ్ చేయాలి. పెర్క్స్ అలవెన్సు పై ట్యాక్స్ రద్దు చేయాలి. ప్రతి ఏరియాలో సీబీఎస్ఈ స్కూల్స్ ఏర్పాటు చేయాలి తాము లేవనెత్తిన అంశాలను పరిష్కరిస్తామని సీఎండీ హామీ ఇచ్చారని కల్వకుంట్ల కవిత తెలిపారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్‌పై.. కాలేజీ మేనేజ్ మెంట్లు వడ్డీ వ్యాపారుల్లా చేయొద్దు..

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకండి.
- సర్కారు 20 నెలల్లో తెచ్చిన రెండున్నర లక్షలకోట్లు ఏమైనయ్.?
- రెడ్కో మాజీ ఛైర్మన్ వై.సతీష్ రెడ్డి.



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, కాలేజీ యాజమాన్యాలను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని బీఆర్ఎస్ నాయకులు, రెడ్కో మాజీ ఛైర్మన్ వై.సతీష్ రెడ్డి అన్నారు. ఫలితంగా మేనేజ్ మెంట్లు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని విమర్శించారు. వడ్డీ వ్యాపారుల మాదిరిగా వ్యవహరిస్తూ..డబ్బులు కడితేనే సర్టిఫికేట్లు ఇస్తామని వేధిస్తున్నాయి. దీంతో మరో మార్గం లేక చాలామంది విద్యార్థులు అప్పులు చేసి సర్టిఫికేట్లు తీసుకుంటున్నారు. యాజమాన్యాలు వ్యవహరిస్తున్న ఈ విధానం సరికాదు. సర్కారు రీయింబర్స్ మెంట్ ఇస్తే.. మళ్లీ విద్యార్థులకు డబ్బులు తిరిగి ఇస్తారా.?విద్యార్థులు ఎవరు కూడా డబ్బులు కట్టకండి. మనమంతా కలిసి సర్కారుపై పోరాటం చేద్దాం. యాజమాన్యాలతో కలిసి సర్కారుపై పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ కూడా మద్దతు ఇస్తుంది. రీయింబర్స్ మెంట్ ఇచ్చే వరకు సర్కారుపై పోరాటం చేద్దాం. కానీ విద్యార్థుల జీవితాలతో మాత్రం యాజమాన్యాలు ఆటలు ఆడొద్దు. రాష్ట్రంలో దాదాపు రూ.13 వేల కోట్ల రూపాయల ఫీరీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయి. 13 లక్షల మంది విద్యార్థుల చదువు పూర్తైనా.. రీయింబర్స్ మెంట్ రాక.. సర్టిఫికేట్లు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగాలు వచ్చినా, ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు వచ్చినా సర్టిఫికేట్లు లేకపోవడంతో వెళ్లలేకపోతున్నారు. దీనివల్ల 13 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నాయి. డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీ రీయింబర్స్ మెంట్ చెల్లించలేదు. ఒక్కో కాలేజీలో 200 నుండి 500 మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ ట్ రావాల్సి ఉంది. 20 నెలల్లో రెండున్నర లక్షల కోట్ల అప్పు చేసిన సర్కారు కేవలం రూ.10 వేలకోట్ల రూపాయల ఫీజు బకాయిలు మాత్రం చెల్లించడం లేదు. అంటే విద్యార్థులపై సర్కారుకు ఉన్న ప్రేమ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.వందల కోట్లు పెట్టి హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ బీచ్ లు కట్టడానికి.. అందాల పోటీలు నిర్వహించడానికి.. అందాల భామలకు ఒక్కో ప్లేటుకు లక్ష రూపాయల ఖర్చుతో భోజనం పెట్టడానికి డబ్బులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించడానికి ఉండవా..? పిల్లల చదువుల కోసం రూ.9వేల కోట్లు లేవుగానీ.. లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తానని రేవంత్ రెడ్డి పొంకనాలు కొడుతున్నారు.ఫీజులు బకాయి ఉండటంతో కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వక.. ఐఐటీ ఖరగ్ పూర్, ఎన్ఐటీ లాంటి ప్రఖ్యాత విద్యా సంస్థల్లో సీట్లు వచ్చినా విద్యార్థులు చేరలేని పరిస్థితి ఏర్పడింది. సర్కారు తీరుతో వారు సీట్లు కోల్పోయారు. జేఎన్టీయూ క్యాంపస్ లో రూ.20 వేలు పెండింగ్ ఉందని ఒక విద్యార్థిని సర్టిఫికేట్లు ఇవ్వకపోవడం దారుణం.ఒక అమ్మాయి అయితే ఫార్మసీ పూర్తి చేశాక.. మూడు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. కానీ సర్టిఫికేట్లు చేతిలో లేకపోవడం వల్ల చేరలేకపోయింది. ఇలా లక్షలాది మంది విద్యార్థులు కన్నీరు పెడుతున్నారు. సర్కారు వైఖరితో వారి జీవితాలు నాశనం అవుతున్నాయి. బీటెక్, ఫార్మసీ, పీజీ పూర్తి చేసి తల్లిదండ్రులకు ఆసరాగా ఉందామని పిల్లలు అనుకుంటున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడం వల్ల వారు ఖాళీగా ఉండాల్సి వస్తోంది.ఓ వైపు ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వదు.. మరోవైపు ప్రయివేటులో ఉద్యోగాలు తెచ్చుకుని జాయిన్ అవుదామంటే ఇలా సర్టిఫికేట్లు చేతికి రాకుండా అడ్డుకుంటోంది. యువత ఆశలను రేవంత్ రెడ్డి సర్కారు నిర్వీర్యం చేస్తోంది. తెలంగాణ యువతను రోడ్డున పడేస్తోంది. సాధారంగా పేద కుంటుంబాల వాళ్లే ఫీరియింబర్స్ మెంట్ ను వాడుకుంటారు. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో.. తన దగ్గర ఏం లేవు.. కేవలం విద్య మాత్రమే ఉంది. యువతతో పెట్టుకున్న నేపాల్ లో ఏం జరిగిందో చూస్తున్నాం. తెలంగాణలో కూడా అలాంటి పరిస్థితులు ఖచ్చితంగా వస్తాయి. ఓ వైపు గ్రూప్ 1 అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్నాడు. మరోవైపు కాలేజీల్లో చదువుకుంటున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నాడు. వారు రోడ్డుపైకి వచ్చిన రోజు నేపాల్ లో ప్రధాని, మంత్రులు పారిపోయినట్టే.. మన ముఖ్యమంత్రి, మంత్రులు పారిపోవాల్సి వస్తది.

## భర్త మృతి..తట్టుకోలేక భార్య ఆత్మహత్య



సిద్ధిపేట రూరల్, మేజర్ న్యూస్:.అనారోగ్యంతో చికిత్స పొందుతూ భర్త మృతి చెందగా, అతడి మరణాన్ని తట్టుకోలేక భార్య పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. చిన్నకోడూర్ ఎస్సై సైఫ్ అలీ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొబ్బరిచెట్టు మహేందర్ (40) వారం రోజుల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ నడుపుతుండగా ఒక్కసారిగా అనారోగ్యంతో పొలంలో కుప్పకులాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని సిద్దిపేట లోని ప్రయివేట్ హాస్పిటల్ కు తరలించగా, వైద్యులు ఆయనకు బ్లడ్ క్లాట్ అయ్యిందని గుర్తించి, కరీంనగర్ కు రెఫర్ చేయగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మరణించాడు. అతడి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చిన తరుణంలో అతడి మరణాన్ని తట్టుకోలేక భార్య కావ్య (35) పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు సిద్దిపేట పట్టణంలోని సురక్ష ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం ఉదయం మరణించింది. దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ దుర్ఘటనతో గ్రామమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నేడు అతి భారీ వర్షాలు



తెలంగాణలోని పలు జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. అలాగే ఆదివారం మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలోని ఆదిలావాద్, మహమూబాబాద్, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో శుక్రవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.ఈ జిల్లాలకు అధికారులు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. అదేవిధంగా శనివారం నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. భారీ వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కిలీమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## దళిత,గిరిజన విద్యార్థుల జీవితాలతో సర్కారు చెలగాటం

**బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దళిత,గిరిజన విద్యార్థుల జీవితాలతో సర్కారు చెలగాటం ఆడుతోందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్ విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ దళిత గిరిజన విద్యార్థుల జీవితాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అగమ్యగొచరంగా తయారయ్యాయి. పేద దళిత, గిరిజన విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలలో "బెస్ట్ అవైలబుల్ స్కీమ్" ద్వారా రాష్ట్రం మొత్తం 26000 మంది విద్యార్థులు, 230 పైచిలుకు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు బుక్స్, యూనిఫామ్, భోజన వసతులు పాఠశాలల యాజమాన్యాలు కల్పిస్తున్నారు. ప్రభుత్వం పాఠశాలలకు చెల్లించాల్సిన ఫీజులు గత రెండు సంవత్సరాల నుండి చెల్లించకపోవడంతో ఇంక పాఠశాలలు నడపలేమని చేతులెత్తేసే పరిస్థితులు ఎదురయ్యాయని యాజమాన్యాలు మొత్తుకుంటున్న ప్రభుత్వం స్పందించకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**

**ఫారం - 6**

(చట్టం 30/2013 - లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్ 1 - రూల్ 19 ప్రకారం)

**(కలెక్టర్/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (భూసేకరణ)**

**ప్రాథమిక నోటిఫికేషన్**

**ఫైల్ నెం. బి/317/2024 తేది: .07.2025**

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశానుసారం పెండ్లిపాకల గ్రామము కొండమల్లేపల్లి మండలము నల్గొండ జిల్లాలో విస్తీర్ణం ఎ.0.15 గుంటల భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తము ఏ.ఎం.ఆర్.పి. లో భాగంగా పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కొరకై అవసరమైయున్నదని నిర్ణయించినారు.

G.O.Ms.No.54 Irrigation & CAD (LA R&R /A2) Department, dated.25.07.2017 ప్రకారం The Chapter-II and Chapter-III of RFCT LA RR Act, No. 30/2013 ను మినహాయించనైనది మరియు భూసేకరణ కారణంగా ఎటువంటి కుటుంబాలు నిర్వాసితులయ్యే పరిస్థితి లేదు.

కావున ఈ ప్రాజెక్ట్ కు క్రింద పెండ్లిపాకల గ్రామము కొండమల్లేపల్లి మండలము నల్లగొండ జిల్లాలో నిర్దేశించబడిన కొలతల ప్రకారం వచ్చిన విస్తీర్ణం ఎ.0.15 గుంటల భూమి భూసేకరణ నిమిత్తం ఈ క్రింద చూపిన విధముగా కలదు.

**గ్రామము : పెండ్లిపాకల మండలము : కొండమల్లేపల్లి**

| క్రమ సంఖ్యం | సర్వే నెం. | టైటిల్ స్వభావము | భూమి స్వభావము | విస్తీర్ణం | పట్టాదారు/ తండ్రి పేరు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | భూమిపై చెట్లు & నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| - | 152 | పట్టా | మెట్ట | 0.15 | గుండాల బుచ్చమ్మ భర్త రామచంద్రం | కాలువ | గ్రామం | 258 | 153 | - |

**మొత్తం: ఎ. 0.15 గుం.**

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం.30/2013) లోని నియమంలోని సెక్షన్ (11)1 ప్రకారం సంబంధించిన వారికై ఇవ్వనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సి.), ఏ.యం.ఆర్.పి, యూనిట్-1, నల్గొండ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండ గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సి.), ఏ.యం.ఆర్.పి, యూనిట్-1, నల్గొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ (12) నిర్దేశం ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు తవ్వకం పనులు మట్టిలో చేపట్టడానికి మరియు సరైన విధముగా పని గావించుటకు అవసరమైనవన్నీ అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్గొండ గారి అనుమతి లేకుండా ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం మరియు ఎలాంటి క్లెయిమ్ చేయరాదు.

భూసేకరణ విషయంలో సంబంధిత వ్యక్తులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్లగొండ/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), ఏ.యం.ఆర్.పి., యూనిట్-1, నల్లగొండ గార్లకు ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల తెలపవలసి ఉన్నది.

సం/ ప్రత్యేక ఉప కలెక్టరు ఆర్.ఆర్.ఎల్.ఎ., యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్ట్, నల్గొండ
సం/ అదనపు కలెక్టరు, నల్గొండ
సం/ జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR.Ro.No.611/LA-PP/ADVT/PUB/2025-26

# ఆపరేషన్ నేపాల్ విజయవంతం



## కూటమి సర్కారుకు బాధిత కుటుంబాల కృతజ్ఞతలు

## జై లోకేష్.. జై చంద్రబాబు... జై పవన్ అంటూ అభినందనల నినాదాలు

**నేపాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలు సురక్షితంగా భారత్ చేరుకోవడంతో మరోసారి ఒక నిజాన్ని రుజువు చేసింది %-% తెలుగువాడు ఎక్కడ ఎలాంటి కష్టాల్లో చిక్కుకున్నా ముందుగా స్పందించేది తెలుగుదేశం పార్టీనే అని. తక్షణమే సమన్వయం చేసి, రక్షణ చర్యలు చేపట్టడం పట్ల బాధిత కుటుంబాలు హృదయపూర్వకంగా అభినందించాయి. దీని వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వేగవంతమైన చర్యలు, లోకేశ్ నాయకత్వం ముఖ్య కారణం. ఈ ఘటన మనకందరికీ గుర్తు చేస్తోంది ప్రజల భద్రత, శ్రేయస్సు కోసం ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని. ఈ విజయవంతమైన రక్షణ ఆపరేషన్ తర్వాత, ప్రతి ఒక్కరి నోట ఒకే మాట వినిపించింది. "జయహొ చంద్రబాబు...జయహొ లోకేశ్!... జయహొ పవన్, జయహొ కూటమి ప్రభుత్వం" మరిన్ని వివరాలలోకి వెళితే...**



ఏపీ మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్‌లోని కాఠ్‌మాండూ విమానాశ్రయం నుంచి స్వదేశానికి వచ్చారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో 144 మంది తిరిగి వచ్చారు. కాఠ్‌మాండూ నుంచి ప్రత్యేక విమానం మొదటగా విశాఖ, ఆ తర్వాత తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంది.

### ప్రయాణం ఇలా ....

మొదటగా హేటౌడా ప్రాంతంలో చిక్కుకున్న 22 మంది బస్సుల్లో సురక్షితంగా బయలుదేరి, బిహార్ చేరుకున్నారు. అలాగే సిమికోట్లో చిక్కకున్న 12 మందిని ప్రత్యేక విమానంలో అధికారులు ఉత్తర్రప్రదేశ్ సరిహద్దు సమీపంలో ఉన్న నేపాల్ గంజ్ ఎయిర్పోర్ట్కు తరలించారు. అక్కడి నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లో లఖ్నవూ చేర్చారు. మరోవైపు పోఖ్రా నుంచి కాఠ్మాండుకి పలు కుటుంబాలను తరలించారు. ఈ విధంగా ఒక్కో గ్రూప్పు సురక్షితంగా తరలించడం ద్వారా ఎవరికీ ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంది. ఆపై. లఖన్వూ నుంచి విమానంలో తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేసారు. ఇలా ఖాఠ్మాండు చేరుకున్న 133 మందితో కలిపి, మొత్తం 200 మంది ప్రయాణికులు ప్రత్యేక విమానంలో భారత్ తీసుకువచ్చారు. ఈ ప్రయాణం కేవలం రక్షణ చర్య మాత్రమే కాకుండా, అనూహ్య పరిస్థితుల్లో మన ప్రభుత్వం ఎలా స్పందించగలదో చూపిన ఉదాహరణగా నిలిచింది.

### విజయనగరం జిల్లా నుంచి 61 మంది

మానస సరోవర యాత్ర కోసం విజయనగరం జిల్లా నుంచి 61 మంది నేపాల్ వె ళ్లారు. వారందరినీ సురక్షితంగా తిరిగి తీసుకువచ్చేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. యాత్రికుల యోగక్షేమాలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఫోన్ లో సంప్రదించి తెలుసుకున్నారు. తెలుగువారిని నేపాల్నుంచి తీసుకురావడానికి లోకేష్ చేసిన స్తున్న కృషి అభినందనీయం అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. నేపాల్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని చంద్రబాబు, లోకేష్పష్టం చేశారని గడిపారనటంలో సందేహం లేదు ఉత్తరాంధ్ర, కోస్తాలకు చెందిన పర్యాటకుల్ని విశాఖలో.. నలభై మందికిపైగా పర్యాటకుల్ని తిరుపతిలో దించారు.

### ప్రభుత్వం ధైర్యాన్నిచ్చింది

భారత్కు బయలుదేరే సమయంలో ప్రయాణికులు "జయహొ చంద్రబాబు జయహొ నారా లోకేశ్" అంటూ నినాదాలు చేశారు. వారిని రక్షించడానికి చేసిన కృషి పట్ల వారు వ్యక్తపరిచిన కృతజ్ఞత ఇది. కొందరు కన్నీటి పర్యంతమై, "మన సమస్యల పట్ల ఇంత త్వరగా స్పందిస్తారని ఊహించలేదు" అన్నారు. ప్రయాణం కష్టసాధ్యమైనదైనా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షణ ఏర్పాట్లు వారికి ధైర్యాన్ని ఇచ్చాయి. "భారత భూమిపై అడుగుపెట్టగానే ఊపిరి పీల్చుకున్నాం" అని పలువురు కృతజ్ఞతలు తెలిపారు



తెలిపారు. ఎదుటివారికి సహాయం చేయడంలో లోకేష్ఎప్పుడూ ముందుంటారని అన్నారు. సోషల్మీడియాలో ఏదైనా సమస్య చూసిన వెంటనే లోకేష్స్పందిస్తారని గుర్తు చేశారు. నేపాల్లో చిక్కుకున్న వారిలో ఎక్కువమంది ఉత్తరాంధ్ర వారేనని అన్నారు.

### అధికారలూ పూర్తి సహకారం

కాఠ్మండూ సమీపంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడానికి అధికారులతో సమన్వయం చేసి లోకేశ్ ప్రత్యేక విమానం ఏర్పాటుచేయటంతో . నేపాల్లో చిక్కుకున్న వారు రాష్ట్రానికి సురక్షితంగా తిరిగివచ్చి ఇళ్లకు చేరే వరకూ సంబంధిత అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించడంతో అధికారులు సైతం రేయింబవళ్లు ఈ ఆపరేషన్ పూర్తయ్యే వరకు నిద్రలేని రాత్రులు

### బాధితుల మాటల్లో

మరోవైపు నేపాల్లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి వీడియో కాల్లో మాట్లా డారు. మహిళలు సూర్యప్రభ, రోజారాణి అక్కడి పరిస్థితులను మంత్రికి వివరించారు. ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి చిక్కుకున్నామని సూర్యప్రభ తెలిపారు. హోటల్ గది నుంచి బయటకు రావొ ద్దని.. ప్రతి 2 గంటలకు ఓసారి అధికారులు సంప్రదిం పులు చేస్తారని లోకేశ్ సూచించారు. మంగళగిరికి చెందిన మాచర్ల హేమసుందర్రావు, దామర్ల నాగలక్ష్మితో మంత్రి మాట్లాడారు. మంగళవారం తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని బాధితులు తెలిపారు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హోటల్లో తమతో









పాటు 40 మంది తెలుగువారు ఉన్నట్లు మంగళగిరి వాసులు లోకేశ్కు వివరించారు. ఖాట్మండు ఎయిర్పోర్టుకు కిలోమీటరు దూరంలో తమ హోటల్ ఉందన్నారు. ఆందోళన చెందవద్దని.. క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంగళగిరివాసులతో రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు టచ్లో ఉంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొస్తామని బాధితులకు లోకేశ్ భరోసా ఇచ్చారు.

**గొట్టిపాటి నాగేశ్వరరావు**
**సూర్య ప్రత్యేక ప్రతినిధి – ఒంగోలు**

## చంద్రబాబు అభినందనలు



ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, పర్యవేక్షించడం కోసం అనంతపురం వేదికగా జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు కూడా లోకేష్ రాలేదు ఢిల్లీలోని ఏపీ భవన్లో హెల్ప్లైన్ ఏర్పాటు చేసి . చిక్కుకున్న ప్రజలందరినీ సురక్షితంగా ఆంధ్ర ప్రదేశ్ చేర్చడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు ఆరంభించారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా సమష్టిగా పని చేసి.. నారా లోకేష్ నేతృత్వంలో ఎప్పటికప్పుడు మానిటర్ చేసి తెలుగు వారందర్నీ సురక్షితంగా ఏపీకి తీసుకు రావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

## నేనున్నా మీ కోసం



నేపాల్లో చెలరేగిన అల్లర్లలో 81 మంది ఉత్తరాంధ్ర వాసులు సహా 240 మంది తెలుగువారు చిక్కుకుపోయారు. ఈనెల 3న విశాఖపట్నం నుంచి నేపాల్కి విహారయాత్రకు వెళ్లిన 81 మంది బృందం.. అక్కడ అల్లర్ల కారణంగా హోటల్లో చిక్కుకుపోయారు. వీరిలో 70 మంది విశాఖ వాసులు కాగా.. 11 మంది శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందినవారు ఉన్నారు. వీరంతా నేపాల్ రాజధాని ఖాట్మండులోని రాయల్ కుసుమ్ హోటల్లో బిక్కుబిక్కుమంటున్న కాలం గడపాల్సి వచ్చింది. . అల్లర్లతో ఖాట్మండు నగరం తగలబడిపోతుండడంతో పాటు ఓ రాజకీయ ప్రముఖునికి చెందిన హోటల్ సైతం అగ్నికి ఆహుతైంది. దీంతో తమ లగేజీలన్ని వీరంతా తీవ్ర భయభ్రాంతులకు లోనవుతున్న సమయంలో మంత్రి నారా లోకేశ్ రంగంలోకి దిగారు. నేపాల్లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు సచివాలయంలోని ఆర్టీజీఎస్లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నేపాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజల సమాచారాన్ని అధికారులు లోకేశ్కు వివరించారు. పలువురు బాధితులతో మంత్రి వీడియోకాల్లో మాట్లాడారు. వారు అక్కడి పరిస్థితిని లోకేశ్కు వివరించారు. విదేశాంగశాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపిన రాష్ట్ర అధికారులు మంత్రికి సంబంధిత వివరాలు అందచేసారు. . నేపాల్లో చిక్కుకున్న ఏపీ వాసుల కోసం ఢిల్లీలోని ఏపీ భవన్లో రాష్ట్ర ప్రభుత్వం హెల్ప్లైన్ను ఏర్పాటు చేసింది. మరోవైపు ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయంలోనూ హెల్ప్లైన్ ఏర్పాటు చేశారు.

## ఎప్పుడూ అండగా ప్రభుత్వం

, "ప్రతి ఆంధ్రప్రదేశ్ వ్యక్తి భద్రత మా ప్రాధాన్యత. ఎక్కడ, ఎలాంటి పరిస్థితి వచ్చినా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. గౌరవ సీఎం ఆదేశాల మేరకు నేపాల్ లో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాం. అక్కడ తెలుగువారు ఎలా ఉన్నారు, వాళ్ల పరిస్థితి ఏంటి అని, తిరిగి వారిని ఆంధ్ర రాష్ట్రానికి తీసుకురావాలని చంద్రబాబు గారు మాకు చెప్పారు. ఉదయం నుంచి నేను ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాం. హోం మంత్రి అనిత, మంత్రి దుర్గేష్ అనంతపురం సభ నుంచి నేరుగా అమరావతికి వచ్చారు. మేం ముగ్గురం పరిస్థితిని మానిటరింగ్ చేశాం. ఏపీ భవన్ లో ఎమర్జెన్సీ సెల్ ఏర్పాటుచేసి ఒక సింగిల్ నెంబర్ ద్వారా తెలుగువారిని సంప్రదించాం. ఎవరైతే ఆ నంబర్ కు ఫోన్ చేశారో.. ఒక ట్రాకర్ మెయింటైన్ చేసి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిస్థితిని సమీక్షించాం. వారికి అందుతున్న ఆహారం, నీరు, విద్యుత్ సదుపాయాలపై రియల్ టైంలో ఆరా తీశాం. ఢిల్లీలో ఉన్న కంట్రోల్ సెంటర్ ద్వారా టీడీపీ ఎంపీ సానా సతీష్, ఏపీ భవన్ అధికారి అర్జే శ్రీకాంత్ రియల్ టైంలో మానిటరింగ్ చేశారు. 36 గంటల కృషితో వారి ముఖాల్లో కనిపించిన ఆనందం విలువైనదిగా చేసిందన్నారు. టీమ్ ఆర్ టిజిఎస్, టీమ్ ఎన్ ఆర్ టి , టీమ్ ఏపి భవన్లకు వారి అవిశ్రాంత 24%ఇ%7 మద్దతు ఇచ్చారని అభినందించారు. ఈ రక్షణ చర్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు." అని లోకేశ్ తెలిపారు.



# సెంచరీ చేయకపోతే ‘నగ్నంగా నడుస్తా’

## 2025 యాషెస్ సిరీస్‌పై మాజీ క్రికెటర్ బోల్డ్ స్టేట్‌మెంట్





క్రికెట్లో అత్యంత ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీసుల్లో యాషెస్ ఒకటి. ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టు మ్యాచ్ల యాషెస్ సిరీస్పై సర్వత్రా ఆసక్తి ఉంటుంది. ఇందులో సెంచరీ చేసినా, ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ల పేరు మార్మోగి పోతుంది. అయితే ఈ నవంబర్ 21న యాషెస్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్కు ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హేడెన్ హాట్ స్టేట్మెంట్ ఇచ్చాడు. రీసెంట్గా ఓ యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడిన హేడెన్ ఇంగ్లాడ్ జట్టులోని ఓ బ్యాటర్ సెంచరీ చేయకపోతే, తాను ‘నగ్నంగా నడుస్తా’ అని అన్నాడు. ఈ స్టేట్మెంట్ వైరల్గా మారింది. దీంతో అతడిని సెంచరీ చేయాలంటూ హేడెన్ కుమార్తె గ్రేస్ హేడెన్ సదరు బ్యాటర్కు విజ్ఞప్తి చేసింది.

**ఆ బ్యాటర్ ఎవరంటే?** ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ ప్రస్తుతం టెస్టు ఫార్మాట్లో సూపర్ ఫామ్లో ఉన్నాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ తెందూల్కర్ (15,921 పరుగులు) తర్వాత రెండో స్థానంలో రూట్ ఉన్నాడు. ప్రస్తుతం రూట్ 13543 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక టెస్టు పరుగులు చేసిన రెండో బ్యాటర్గా కొనసాగుతున్నాడు. అతడు తొలి స్థానంలోకి వెళ్లాలంటే కావల్సింది ఇంకా 2,400 పరుగులే. ఈ క్రమంలో రానున్న యాషెస్ రూట్లో అత్యంత కీలకం కానుంది. అయితే ఆస్ట్రేలియా గడ్డపై రూట్ గణాంకాలు గొప్పగా ఏమీ లేవు. ఇప్పటివరకు ఆసీస్లో 14 టెస్టులు ఆడితే 35.68 సగటుతో 892 పరుగులే చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క సెంచరీ లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్పై ఒత్తిడి పెంచేలా ఈ సవాల్ విసిరాడు.

“ఒకవేళ యాషెస్లో రూట్ ఒక్క సెంచరీ కూడా చేయకపోతే నేను మెల్బోర్న్ క్రికెట్ మైదానం చుట్టూ నగ్నంగా నడుస్తా” అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. అయితే హేడెన్ స్టేట్మెంట్ తెగ వైరల్ అయ్యింది. దీంతో అతడి కుమార్తె ఈ పోస్టుకు స్పందించింది. ఈ సందర్భంగా రూట్కు ఓ రిక్వెస్ట్ చేసింది. ‘ప్లీజ్ రూట్. ఒక్క సెంచరీ అయినా బాదు’ అని కామెంట్ సెక్షన్లో కామెంట్ రాసుకొచ్చింది. తండ్రి అలా బోల్డ్ స్టేట్మెంట్ ఇవ్వడంతో, ప్రత్యర్థి జట్టు బ్యాటర్ను కూడా సెంచరీ కొట్టమనే పరిస్థితి గ్రేస్కు వచ్చింది. ప్రస్తుతం ఇది క్రీడావర్గాల్లో హాట్టాపిక్గా మారింది. కాగా, మెల్బోర్న్ వేదికగా నాలుగో టెస్టు జరగనుంది.

### యాషెస్ 2025 షెడ్యూల్

తొలి టెస్టు - నవంబర్ 21- 25- పెర్త్
రెండో టెస్టు- డిసెంబర్ 04- 08- బ్రిస్బేన్
మూడో టెస్టు- డిసెంబర్ 17- 21- అడిలైడ్
నాలుగో టెస్టు- డిసెంబర్ 26- 30- మెల్బోర్న్
ఐదో టెస్టు - జనవరి 04- 08- సిడ్నీ

కాగా, ఈ సిరీస్ 1882- 83లో ప్రారంభమైంది. ఇరుదేశాలకు ఈ సిరీస్ ప్రతిష్ఠాత్మకం. చివరిసారిగా 2023లో సిరీస్ జరిగింది. అప్పుడు ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్గా ఆసీస్ 34సార్లు నెగ్గగా, ఇంగ్లాండ్ 32సార్లు సిరీస్లో దక్కించుకుంది. 5 సిరీస్లు డ్రా గా ముగిశాయి.

# బౌలింగ్, బ్యాటింగ్ లో అదరగొట్టిన అర్జున్

## ఎంగేజ్మెంట్ అనంతరం మొదటి మ్యాచ్ ఆడిన అర్జున్



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండ్యూలర్ కుమారుడు అర్జున్ టెండ్యూలర్కు ఇటీవల ఎంగేజ్మెంట్ అయిన సంగతి తెలిసిందే. తన చిన్ననాటి స్నేహితురాలు సానియా చందోక్తో అతడికి నిశ్చితార్థం అయింది. త్వరలోనే అర్జున్, సానియాలు వివాహం చేసుకోనున్నారు. అయితే ఎంగేజ్మెంట్ తర్వాత తొలి మ్యాచ్ను ఆడిన అర్జున్.. అద్భుత బౌలింగ్, బ్యాటింగ్తో ఆకట్టుకున్నాడు. బౌలింగ్లో ఏకంగా ఐదు వికెట్స్ పడగొట్టిన అర్జున్.. బ్యాటింగ్లో 36 రన్స్ బాదాడు. ప్రస్తుతం కర్ణాటక క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కె.తిమ్మప్పయ్య మెమోరియల్ టోర్నీ జరుగుతోంది. ఈ టోర్నీలో గోవా జట్టుకు అర్జున్ టెండ్యూలర్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మహారాష్ట్రతో జరుగుతున్న మ్యాచ్లో అతడు చెలరేగిపోయాడు. తాను వేసిన మొదటి బంతికే వికెట్ పడగొట్టాడు. మొత్తంగా ఐదు వికెట్స్ తీశాడు. అర్జున్ దెబ్బకు మహారాష్ట్ర 136 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్కు వచ్చి 44 బంతుల్లో 36 పరుగులు చేశాడు. గోవా తొలి ఇన్నింగ్స్లో 333 పరుగులు చేసింది. గోవాకు 197 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ప్రస్తుతం మహారాష్ట్ర రెండో ఇన్నింగ్స్‌ఆడుతోంది.

# ప్లేయర్లకు అలెర్ట్

## బ్రాంకో టెస్టు డెమో వీడియో పోస్ట్ చేసిన బీసీసీఐ



టీమ్ఇండియా ఆటగాళ్ల ఫిట్నెస్ను పరీక్షించేందుకు బీసీసీఐ ప్రస్తుతం యో యో టెస్టు చేస్తోంది. ఇందులో పాసైతే ఆటగాళ్లకు మైదానంలోకి దిగేందుకు గ్రీన్ సిగ్నల్ వస్తుంది. ఈ యోయో టెస్టుతో పాటు బ్రాంకో టెస్టును కూడా నిర్వహించాలని బోర్డు ఆలోచిస్తున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే త్వరలోనే ఈ బ్రాంకో టెస్టును అమలుచేసేందుకు బీసీసీఐ ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే బ్రాంకో టెస్టు కాస్త ప్రమాదకరమని అందుకే ఈ టెస్టు చేయాలన్న ఆలోచను బీసీసీఐ విరమించుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. కానీ, బీసీసీఐ తాజాగా షేర్ చేసిన వీడియోతో త్వరలోనే బ్రాం కో టెస్టును ఆటగాళ్లకు తప్పనిసరి నిర్వహిస్తారని అర్థం అవుతుంది. మరి ఆ వీడియోలో ఏముందంటే? భారత క్రికెట్లో బ్రాంకో టెస్టును అమలుచేయాలని భావించిన స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ ఆడ్రియన్ రౌక్స్ చివరికి రంగంలోకి దిగాడు. ఆసియా కప్ టోర్నమెంట్ కోసం ప్రస్తుతం దుబాయ్లో ఉన్న భారత ఆటగాళ్లకు బ్రాంకో టెస్టు ఎలా నిర్వహిస్తారో డెమో ఇచ్చాడు. మరి ఈ వీడియో చూశారా “ఈ రోజు మనం చేసిన రన్ బ్రాంకో టెస్ట్. ఇది కొత్త టెస్టు కాదు అలాగే కొత్త ప్రమాణంగా కనిపించినా, వివిధ క్రీడా రంగాల్లో ఇది కొన్ని సంవత్సరాలుగా వినియోగంలో ఉంది. ఇప్పుడు మనం దీనిని రెండు రకాలుగా ఉపయోగించుకుంటున్నాం. మొదటిది ట్రైనింగ్ మెకానిజం. రెండోది ఆటగాళ్ల ఫిట్నెస్ స్థాయిని అంచనా వేసేందుకు. ఈ టెస్ట్ను ఎక్కడైనా నిర్వహించొచ్చు. దేశంలోనా, విదేశాల్లోనా అన్న తేడా ఉండదు. ఫారిన్ టూర్లకు వెళ్లినప్పుడు ఇది ఉపయోగపడుతుంది. తమతమ శారీరక ఫిట్నెస్ తెలుసుకోవడానికిఆటగాళ్లకు ఇది సులభమైన మార్గం”“ఇటీవల క్రికెట్లో అనేక మార్పులు జరిగాయి. మనకు ప్రస్తుతం అనేక స్కిల్స్ ఉన్న ప్లేయర్లు ఉన్నారు. అయితే అలాంటి వాళ్ల కెరీర్ను మరింత ఎక్కువ కాలం కొనసాగేలా చేయడానికి ఫిట్నెస్ అవసరం. గాయాల నివారణ కోసం అవసరమైన చర్యలన్నీ తీసుకుంటాం. ఆటగాళ్లు ఎక్కువ సీజన్లు ఆడేలా పర్యవేక్షిస్తాం. భారత క్రికెటర్లలో కనిపించే విధేయత, కృషి నాకు ఎంతో ఇష్టం. ఐపీఎల్ సందర్భంలో అనేక మంది ప్లేయర్లతో కలిసి పనిచేసిన అనుభవం నాకు ఉంది” అని ఆడ్రియన్ తెలియజేశాడు. కాగా, ప్రస్తుతం టీమ్ఇండియా దుబాయ్లో ఉంది. ఆసియా కప్ టోర్నీలో అడుతోంది. ఇప్పటికే ఆతిథ్య జట్టుతో ఆడిన భారత్ భారీ విజయం నమోదు చేసింది. 58 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేవలం 4.3 ఓవర్లలోనే ఛేదించంది. ఇక మరో రెండు రోజుల్లో పాకిస్థాన్తో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్ వేదికగా జరగుతుంది.

# మా ప్లేయర్ 6 బంతులకు 6 సిక్సర్లు

## బుమ్రా ఓవర్ లో కొడతాడంటూ పాక్ మాజీ ఓవరాక్షన్

ఆసియా కప్ లో ఇండియా- పాకిస్థాన్ జట్ల మధ్య మరో హై-వోల్టేజ్ మ్యాచ్ ఆదివారం (సెప్టెంబర్ 14) జరగనుంది. ఇప్పటికే ఆసియా కప్ లో ఇండియా యూఏఈపై భారీ విజయం సాధించగా.. పాకిస్థాన్ శుక్రవారం ఒమన్ తో తొలి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతోంది. ఆదివారం జరగబోయే మ్యాచ్ ఇరు జట్లకు రెండో మ్యాచ్. గెలిచిన జట్టు సూపర్-4 బెర్త్ దాదాపుగా ఖరారు చేసుకుంటుంది. మ్యాచ్ కు ముందు ఎప్పటిలాగే పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు బోల్డ్ కామెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా పాకిస్థాన్ మాజీ క్రికెటర్ టీమిండియా స్టార్ బౌలర్ పై బోల్డ్ కామెంట్స్ చేయడం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. ఆసియా కప్ కు మరో రెండు రోజుల సమయం ఉండగా పాకిస్తాన్ మాజీ క్రికెటర్ తన్వీర్ అహ్మద్ ఇలా అన్నాడు. “ 2025 ఆసియా కప్ లో ఇండియా- పాకిస్థాన్ మ్యాచ్ లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ లో పాకిస్థాన్ ఓపెనర్ సైమ్ అయూబ్ ఒకే ఓవర్లో 6 సిక్సర్లు బాదుతాడు”. అని సంచలన కామెంట్స్ చేశాడు. ప్రస్తుత ప్రపంచ క్రికెట్ లో స్టార్ బౌలర్ల లిస్టులో బుమ్రా ఉంటాడు. మూడు ఫార్మాట్ లలో నిలకడగా రాణించే అతి కొద్ది మంది బౌలర్లలో బుమ్రా ఒకడు. తన పదునైన యార్కర్లు, స్వింగ్, బౌన్స్ తో ఎంతటి స్టార్ బ్యాటర్ నైనా బోల్తా కొట్టిస్తాడు. ప్రపంచ స్టార్ బ్యాటర్లు సైతం ఈ యార్కర్ల వీరుడిని ఎదుర్కొనడానికి ఇబ్బంది పడతారు. ఇప్పటికే క్రికెట్ లో తనదైన ముద్ర వేసిన బుమ్రా..నెంబర్ వన్ బౌలర్ గా కితాబులందుకుంటున్నాడు. బుమ్రా బౌలింగ్ లో ఆడడానికి ఎలాంటి బౌలర్ అయినా తడబడతారు. అయితే పాక్ మాజీ మాత్రం తమ దేశానికి చెందిన యువ క్రికెటర్ బుమ్రా బౌలింగ్ లో 6 బంతులకు ఆరు సిక్సర్లు కొడతాడని షాక్ ఇచ్చాడు. సైమ్ అయూబ్ టాలెంటెడ్ బ్యాటర్ ఇది అసాధ్యం అని నెటిజన్స్ తన్వీర్ ను ట్రోల్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అభిమానులు తన్వీర్ అహ్మద్ను తీవ్రంగా విమర్శించారు. సొంత దేశమే అతని కామెంట్స్ కు అసంతృప్తి వ్యక్తం చేశాయి.

# ధరలు తగ్గించినా అమ్ముడుపోని టికెట్లు

## భారత్-పాకిస్థాన్ మ్యాచ్ టిక్కెట్ల పరిస్థితి



ప్రతిష్ఠాత్మక ఆసియా కప్లో భాగంగా టీమ్ఇండియా , పాకిస్థాన్ సెప్టెంబర్ 14న దుబాయి ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా తలపడనున్నాయి. సాధారణంగా ఈ మ్యాచ్కు టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయేవి. అయితే ఈ సారి మాత్రం అలా జరగడం లేదు. పహల్గాం దాడి నేపథ్యంలో.. ఇండియా, పాకిస్థాన్తో మ్యాచ్లు ఆడకూడదని అభిమానులు పెద్ద ఎత్తున కోరుకుంటున్నారు. దీంతో టికెట్ల అమ్మకాలు సన్నగిల్లాయి. అలాగే అధిక ధరలు కూడా మరో కారణంగా నిలుస్తున్నాయి. అయితే ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్కు సంబంధించిన టికెట్ల రేట్లను నిర్వాహకులు తగ్గించారు. అయినా పరిస్థితిలో ఏ మార్పు రానట్లు తెలుస్తోంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్.. భారత్, పాకిస్థాన్ మ్యాచ్కు సంబంధించిన మ్యాచ్ సాధారణ టికెట్ల ధరను 475 దిర్హామ్స్ (దాదాపు రూ.11,420)350 దిర్హామ్స్కు (దాదాపు రూ.8415) తగ్గించింది. అయితే ఎమిరేట్స్ క్రికెట్ బోర్డ్ స్పందన మాత్రం భిన్నంగా ఉంది. టికెట్లు అమ్ముడు పోవడం లేదన్నది వాస్తవం కాదని ఈసీబీ ఖండిస్తోంది. ‘పరిస్థితులు చాలా ప్రోత్సాహకంగా ఉన్నాయి. టికెట్లు అమ్ముడు పోవడం లేదు అనే విషయంలో ఎలాంటి వాస్తవం లేదు’ అని వారు చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి. టికెట్లను అమ్మకానికి పెట్టి, దాదాపు పది రోజులు కావస్తోన్నా.. ఇంకా 50 శాతం టికెట్లు అమ్ముడు పోకుండా మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. భారత్ , పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేవలం ఐసీసీ టోర్నీలు, ఆసియా కప్లో మాత్రమే అదీనూ తటస్థ వేదికల్లో మాత్రమే భారత్, పాక్ తలపడుతున్నాయి. ‘ఆసియా కప్.. ఆసియా ఖండంలోని దేశాలు పాల్గొనే మల్టీనేషనల్ టోర్నమెంట్ కాబట్టి, మనం ఇందులో పాల్గొనాల్సిందే. ఏదైనా ఐసీసీ టోర్నమెంట్లో, భారత్తో మంచి సంబంధాలు లేని దేశం పాల్గొన్నప్పటికీ, మనం ఆడాల్సిందే. కానీ ద్వైపాక్షిక సిరీస్ల విషయానికొస్తే.. మనం ఏ శత్రుదేశంతోనూ ఆడబోం’ అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇటీవలే వివరణ ఇచ్చారు.

# ఏబీ డివిలియర్స్‌కు డెవాల్డ్ బ్రెవిస్ ప్రతిబింబం

డెవాల్డ్ బ్రెవిస్ ఏబీ డివిలియర్స్కు ప్రతిబింబమని దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ అలెన్ డొనాల్డ్ కొనియాడాడు. బేబీ ఏబీగా పేరున్న బ్రెవిస్.. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో 56 బంతుల్లోనే 125 పరుగులు చేశాడు. కేవలం 22 సంవత్సరాల వయసులోనే దేశవాళీ, అంతర్జాతీయ మ్యాచుల్లో అద్భుతమైన ఇన్నింగ్స్ను ఆడాడు. అతడు ఇప్పటి వరకు మొత్తం 104 టీ20 మ్యాచుల్లో 155.28 స్ట్రైక్రేట్తో 2,514 పరుగులు చేశాడు. పొట్టి ఫార్మాట్లో రెండు సెంచరీలు చేశాడు. అలాగే ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో నాలుగు శతకాలు బాదాడు.

‘బ్రెవిస్కు ఏబీ డివిలియర్స్తో దగ్గరి పోలికలున్నాయి. ఏబీ దగ్గర శిక్షణ పొందాడు కాబట్టి సహజంగానే సారూప్యతలుంటాయి. డెవాస్ బ్రెవిస్ ఏ పరిస్థితుల్లోనైనా మ్యాచ్లను గెలిపించగలడు. బ్రెవిస్ ఇప్పటికే అత్యుత్తమ నాణ్యత గల ఆస్ట్రేలియన్ జట్టుపై సెంచరీ సాధించి దాన్ని నిరూపించాడు. అతడి ప్రతిభ, నైపుణ్యం అద్భుతం. బ్రెవిస్ బ్యాటింగ్ను చూస్తుంటే ఏబీకి క్లోన్లా అనిపిస్తాడు. చాలా మంది బ్యాటర్లు చేయలేని పనులు బ్రెవిస్ చేయగలడు. అతను అలాంటి ఆటగాడు’ అని డొనాల్డ్ కొనియాడాడు. ఐపీఎల్ 2025 సీజన్లోనూ అతడు రాణించాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున అతడు 6 మ్యాచుల్లో 180 స్ట్రైక్రేట్తో 225 పరుగులు చేశాడు

# ఎవరి పని వాళ్లు చేస్తే బెటర్’

## పాక్ తో మ్యాచ్ కాంట్రవర్సీపై మాజీ క్రికెటర్ బిగ్ స్టేట్మెంట్



2025 ఆసియా కప్లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ లవర్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ మోస్ట్ అవెయిటెడ్ మ్యాచ్ జరగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఆదివారం (సెప్టెంబర్ 14)న రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దీంతో అందరి కళ్లీ ఈ పోరుపైనే ఉన్నాయి. టోర్నీ మొత్తంలో ఇదే హై వోల్టేజ్ మ్యాచ్ అనడంలో సందేహం లేదు.

అయితే ఈ ఫైట్ కోసం ఓవైపు ఫ్యాన్స్ వెయిట్ చేస్తుంటే, మరో వైపు ఈ మ్యాచ్ను రద్దు చేయాలంటూ మరికొందరు అభిమా నులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్తో టీమ్ఇండియా క్రికెట్ ఆడవద్దంటూ కొందరు పోస్టు షేర్ చేస్తున్నారు. మ్యాచ్ను రద్దు చేయాలంటూ కోరుతున్నారు. అయితే ఈ కాంట్రవర్సీపై టీమ్ఇండియా దిగ్గజం కపిల్ దేవ్ స్పందించారు. ఆయన ఏమన్నారంటే?

షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ జరగనివ్వాలని కపిల్ దేవ్ ఫ్యాన్స్ను కోరాడు. పదే పదే మ్యాచ్ రద్దు చేయాలని అడగకూడని అన్నాడు. మ్యాచ్ను రద్దు చేయడం బీసీసీఐ చేతుల్లోనో, పీసీబీ చేతుల్లోనో లేదని చెప్పాడు. ఆ నిర్ణయం తీసుకోవాల్సింది ఇరుదేశాల ప్రభుత్వాలని కపిల్ దేవ్ రీసెంట్గా మీడియాతో చిట్చాట్లో పేర్కొన్నాడు.

“ఇది అద్భుతమైన జట్టు. టీమ్ఇండియాకు గుడ్ లక్. మనం మ్యాచ్ గెలుస్తామని నమ్మకం ఉంది. మన టీమ్ ట్రోఫీతో ఇంటికి తిరిగివస్తుందని ఆశిస్తున్నా. ఆటపైనే పూర్తిగా దృష్టి పెట్టండి. మ్యాచ్ నెగ్గడంపైనే ఫోకస్ ఉంచండి. మీ పని క్రికెట్ ఆడడమే. ఎవరూ కూడా మ్యాచ్ ఆడడాన్ని పెద్ద సమస్యగా మార్చకండి. ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటుంది. ఆటగాళ్లు మీ పని మీరు చేయండి” అని కపిల్ దేవ్ అన్నాడు.

**మ్యాచ్పై సుప్రీంకోర్టుకు**

కాగా, ఈ మ్యాచ్ను ఆపాలని కొందరు ఇటీవల సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. మ్యాచ్ జరగడానికి కొన్ని రోజులే ఉన్న నేపథ్యంలో తమ పిటిషన్ను త్వరగా విచారించాలని పిటిషన్లు విజ్ఞప్తి చేశారు. అయితే దానికి కోర్టు నిరాకరించింది. ఇది క్రికెట్ మ్యాచ్ మాత్రమే. ఇందులో తొందరేం లేదని కోర్టు పేర్కొంది.

**బీసీసీఐ ఏం చెప్పింది?**

పహల్గామ్ టెర్రర్ ఎటాక్ తర్వాత భారత్- పాక్ మధ్య రాజకీయ సంబంధాలు మరింత క్షీణించాయి. దీంతో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి టోర్నీలో భారత్- పాక్ మ్యాచ్ ఉండడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. ఈ పోరును బాయ్కాట్ చేయాలంటూ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ద్వైపాక్షిన సిరీస్లు తప్పా, మల్టీనేషనల్ టోర్నీల్లో పాక్తో ఆడేందుకు భారత ప్రభుత్వ పాలసీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత్ మల్టీనేషనల్ టోర్నీల్లోనే పాత్తో ఆడుతుంది. ద్వైపాక్షిక సిరీస్లో ఎప్పటిలాగే నిషేధం కొనసాగుతుంది.

కాగా, ఈ టోర్నీలో గడిచిన 16 ఎడిషన్లలో మొత్తం 19సార్లు ఢీ కొట్టాయి. ఇందులో భారత్ అత్యధికంగా 10 మ్యాచ్లో నెగ్గింది. పాకిస్థాన్ ఆరు మ్యాచ్లోనే విజయం సాధించింది. మరో 3 మ్యాచ్లో ఫలితం తేలలేదు.

సూర్య
హైదరాబాద్
శనివారం
13 సెప్టెంబర్ 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# హై రేంజ్‌లోనే డ్రాగన్



ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇండియన్ బాక్సాఫీస్ కు కేజీఎఫ్ సినిమాలు, సలార్ ప్రాజెక్ట్ లు అందించారు. ఈ సినిమాలతో ఆయన సత్తా పాన్‌ఇండియా రేంజ్‌లో అందరికీ తెలిసింది. ఈ ప్రాజెక్ట్ లతో ప్రశాంత్ ఇండియా వైడ్గా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. సలార్ సినిమాతో మెగా సక్సెస్ అందుకున్న ప్రశాంత్.. అప్ కమింగ్ సినిమా డ్రాగన్ పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్నఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణలో ఉంది. ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కు తోంది. మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందిస్తు న్నాయి. అయితే ఎన్టీఆర్ రీసెంట్ సినిమా వార్2 బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. భారీ అంచనాలతో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలు రీచ్ అవ్వడంలో ఫెయిల్ అయ్యింది. వార్ 2 బాక్సాఫీస్ వద్ద విఫలమైనప్పటికీ.. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సినిమా బడ్జెట్‌ను తగ్గించడం లేదు. ఈ హై- ఆక్టేన్, భారీ బడ్జెట్ యాక్షన్ గా సినిమాను తీసుకురావడానికే దర్శకుడు ప్రశాంత్ నీల్ కమిట్ అయ్యి ఉన్నాడు. వార్ 2 ఫెయిల్యూర్ తన సినిమా డ్రాగన్ మార్కెట్ పై ఎటువంటి ప్రభావాన్ని చూపదని ప్రశాంత్ నీల్ నమ్మకంగా ఉన్నాడు. అద్భుతమైన పోరాట సన్నివేశాలు, ఉత్కంఠ భరితమైన విజువల్స్ , భావోద్వేగాలతో సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే పలు దశల్లో కీలక సన్నివేశాలు చిత్రీకరణ పూర్తైంది. హీరో ఎన్టీఆర్ పై కూడా కీలక పోరాట ఘట్టాలు తెరకెక్కించారు. ఇక రెగ్యులర్ గా షూటింగ్ చేసి వీలైనంత త్వరగా సినిమాను కంప్లీట్ చేయాలనే ఉద్దేశంలో మేకర్స్ ఉన్నారు. కాగా, ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతుంది. అటు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కెరీర్ లో ఇది భారీ ప్రాజెక్ట్ గా రూపొందనుంది. డ్రాగన్ లో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటిస్తుంది. మరే ఇతర నటీనటుల గురించి మేకర్స్ వివరాలు వెల్లడించలేదు. త్వరలోనే అవన్నీ అధికారికంగా బయటకు రానున్నాయి. 2026 జూన్ 25న ఈ సినిమా గ్రాండ్ గా థియేటర్ లలోకి రానుంది.

# సినిమాలపై సాధింపులు




తమిళనాడులో సినిమాల్ని, రాజకీయాల్ని విడివిడిగా చూడలేం. దశాబ్దాల పాటు కరుణానిధి వర్సెస్ అమ్మ జయలలిత వార్ గురించి తెలిసిందే. తమిళనాడును తమిళ సినిమా దిగ్గజాలు ముఖ్యమంత్రులుగా ఏల డంతో సినిమాతో రాజకీయం మమేకమైంది. దీనివల్ల సినిమాలు, రాజకీయాలను వేర్వేరుగా చూడలేని పరిస్థితి. ఇప్పుడు లెజెండరీ నటులు, ముఖ్యమంత్రులు అంతర్ధానం అయినా, వారి వారసత్వాలు మిగిలే ఉన్నాయి. కరు ణానిధి వారసుడు ఎం.కె స్టాలిన్ ముఖ్యమంత్రిగా తమిళనాడును పాలిస్తున్నారు. ఆయన వారసులు సినీరం గంలో, రాజకీయ రంగంలో రెండు పడవల్ని నడిపిస్తున్నారు. తమిళనాడులో జయలలిత సన్నిహితులు సినీరంగంలో ఉన్నారు. వారితో కరుణానిది- స్టాలిన్ అనుచర వర్గాలు ఈ రంగంలో పోటీపడుతున్నారు. రాజకీయంగా వైరి వర్గాల నిర్మాతలు, హీరోలను జయలలిత ఏ రకంగా అణచివేసారో ఒక చరిత్రకు సాక్ష్యంగా నిలిచింది. సూపర్‌స్టార్ రజనీకాంత్ అంతటి వాడికే జయలలితతో చిక్కులొచ్చిపడిన సంగతి తెలిసిందే. అక్కడ స్టార్లు అందరూ ఏదో ఒక పార్టీ పంచన చేరి నిత్యం ప్రత్యర్థితో గొడవలు పెట్టుకుంటూనే ఉన్నారు. తారలపై రాజకీయ కక్షలు చాలా సందర్భాలలో బయటపడ్డాయి. ఇటీవల టికెట్ రేట్ల సవరణతో పెద్ద స్టార్లను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న స్టాలిన్ ప్రభుత్వం ఉద్దేశం ఏమిటన్నదానిపైనా చర్చ సాగుతోంది. ప్రజలకు మేలు జరిగినా కానీ, టికెట్ ధరలు ఇండస్ట్రీకి నష్టాలను మిగులుస్తున్నాయనే ఆందోళన ఉంది. అంతంత మాత్రంగా ఉండే పరిశ్రమకు లాభాలు దారుణంగా పడిపోవడానికి రాజకీయాలు కూడా ఒక కారణం. ఇటు తెలుగు రాష్ట్రాల్లోను ఇలాంటి పరిస్థితి బయటపడుతుందని ఎవరూ ఊహించలేదు. మెగా కుటుంబ హీరోలతో పాటు మొత్తం సినీరంగంపై వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సాధింపులకు పాల్పడిన విధానం తెలుగు రాష్ట్రాల్లో పెద్ద చర్చకు తెర లేపింది. ముఖ్యంగా జనసేనాని పవన్ కల్యాణ్ సినిమాలను టార్గెట్ చేస్తూ, టికెట్ ధరలను ప్రభావితం చేసిన తీరు ఇప్పటికీ చర్చకు తెర తీస్తూనే ఉంది. సినీపెద్దలు అనను కూలత కారణంగా, సినీరం గంపై సీఎం జగన్ కక్ష సాధింపులకు పాల్పడ్డారని చర్చించుకున్నారు.

# పొంగల్ ఫైట్ హీరోలకే కాదు...?





టాలీవుడ్ లో సంక్రాంతికి ఎప్పుడూ హెవీ కాంపిటీషనే. గతకొన్నేళ్లుగా ఇది మరీ ఎక్కువైంది. అయితే ఈసారి కాంపిటీషన్ లిమిటెడ్ గా ఉంటుందనుకుంటే అది కూడా అన్ లిమిటెడ్ అయ్యింది. ఈ పొంగల్ కు చిరంజీవి, నవీన్ పోలిశెట్టి సినిమాలు ఇప్పటికే పండుగపై కన్నేస్తే, ప్రభాస్, శర్వానంద్, రవితేజ ఇటీవల జాయిన్ అయ్యారు. మరి హీరోల మధ్య ఈ కాంపిటీషన్ ఉంటే, హీరోయిన్స్ మధ్య ఉండదా? ఎందుకు ఉండదు కచ్చితంగా ఉంటుంది. రాజాసాబ్ తో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ ముందుగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

జనవరి 9న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ ముగ్గురు కెరీర్స్ కు ఇది చాలా ఇంపార్టెంట్ సినిమా. వాళ్ల కెరీర్‌కు ఇది సక్సెస్ అవ్వడం అవసరం. ఇక ఫ్యామిలీ ఆడియెన్స్ నాడి పట్టేసిన అనిల్ రావిపూడి ఈసారి మెగాస్టార్ చిరంజీవితో సినిమాతో వస్తున్నారు. మన శంకర వరప్రసాద్ సినిమాతో చిరు రానున్నారు. ఇందులో చిరుకు జోడీ నయనతార నటిస్తుంది. ఇక మీనాక్షి చౌదరికి సంక్రాంతి సెంటిమెంట్ బాగానే కలిసొచ్చింది. సంక్రాంతికి వచ్చిన ప్రతిసారీ సక్సెస్ అందుకుంట ంది. గతేడాది సంక్రాంతికి గుంటూరు కారంతో, ఈసారి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి విజయాలు అందుకుంది. ఇక వచ్చే ఏడాది నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజుకు సినిమాతో రానుంది. నారీ నారీ నడుమ మురారీ అనే శర్వానంద్ సినిమా సంక్రాంతికి వచ్చే ఛాన్స్ ఉందని సమాచారం. ఈ సినిమాలో సంయుక్త, సాక్షి వైద్య హీరోయిన్లు. పొంగల్ బరిలో ఈ ముద్దుగుమ్మలు కూడా దిగబోతున్నారు. వీరికి తోడు రవితేజ- కిషోర్ తిరుమల సినిమాలో లో ఆషికా రంగనా థ్‌తో పాటు మరో హీరోయిన్ కూడా ఉంది. టాలీవు డ్‌లోనే ఈ రేంజ్ పోటీ ఉంటే.. డబ్బింగ్ సినిమాలు జననా యగన్ పూజా, మమితా, కరుప్పుతో త్రిష, పరాశక్తి సినిమాలో శ్రీలీల వచ్చే ఛాన్స్ ఉంది. ఇలా 2026 సంక్రాంతి హీరో లకే కాదు హీరోయిన్స్‌కు కూడాపోటీ ఉండనుంది.





## సెప్టెంబర్ 19న
# అందెల రవమిది

నాట్యమార్గం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై శివ బట్టిప్రోలు సమర్పణలో ఇంద్రాణి ధవళూరి నిర్మాతగా దర్శకురాలిగా తెరకెక్కిం చిన చిత్రం అందెల రవమిది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ తెలుగు సినిమా ప్రముఖుల మధ్య ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో దర్శకురాలు ఇంద్రాణి దవళూరి మాట్లాడుతూ.. ఇలాంటి ఒక గొప్ప సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. తెలుగులో వచ్చిన ఎన్నో అద్భుతమైన సినిమాలు ముఖ్యంగా స్వర్ణకమలం సినిమా ఎంతో ప్రత్యేకం అని, ఆ సినిమా నుంచి ఎంతో స్ఫూర్తి పొందినట్లు చెప్పారు. విశ్వానాథ్ గారి సినిమాలు కూడా ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. ఈ సినిమా ఇంత బాగా రావడానికి ఎంతో మంది కృషి ఉంది




అని పేర్కొన్నారు. తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది తనకు ఇన్స్పిరేషన్ అని చెప్పారు. తెలుగు సినిమా నిర్మాత కేఎస్ రామారావు, దాముగారు లాంటి పెద్దలు ఈ సినిమాను ప్రోత్సహించడానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సినిమా పాటలు ఆదిత్య మ్యూజిక్ లో ప్లే అవుతున్నాయని, ఈ సందర్భంగా ఆదిత్య మ్యూజిక్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అందెల రవమిది సినిమా, ఈ టైటిల్ పోస్టర్ చూస్తుంటే సాగరసంగమం సినిమా గుర్తుకు వస్తుందని యూఎఫ్ఓ లక్ష్మణ్ అన్నారు. ఆ ఇన్స్పిరేషన్ తో చిన్నప్పుడు కొన్ని రోజులు డ్యాన్స్ నేర్చుకున్నట్లు తెలిపారు. ఇక ఈ సినిమా గురించి మాట్లాడితే.. ఇప్పటి వరకు 11 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకుంది అన్నారు. అలాగే బెస్ట్ యాక్టర్ అవార్డు కూడా రానుందని తెలిపారు. సినిమాను తెలుగులో రిలీజ్ చేద్దామని అనుకున్నప్పుడు ఎవరు సపోర్ట్ చేస్తారు. డిస్ట్రిబ్యూటర్స్ ఎలా అనుకున్నామని, కానీ చాలామంది ఇండస్ట్రి పెద్దలు సపోర్ట్ ఇస్తున్నారని తెలిపారు. ఇక సినిమా కచ్చితంగా మంచి ఆదరణ పొందు తుంది అని లక్ష్మణ్ చెప్పారు. ఈస్ట్ వెస్ట్ అధినేత రాజీవ్ మాట్లాడుతూ.. ఈ సినిమా ఎంతో ప్రత్యేకం అన్నారు. ఈ రోజుల్లో ఇలాంటి సినిమా అంటే మాములు విషయం కాదు అంతే కాదు ఇంద్రాణి తన చిన్నతనం అంటే 8 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు 1000కి పైగా డ్యాన్స్ ఫర్ఫార్మెన్సులు ఇచ్చారు అని చెప్పారు. అలాగే అమెరికాలో డ్యాన్స్ స్కూల్ ఏర్పాటు చేయడం, అక్కడ స్టూడెంట్స్ ను తయారు చేయడం గ్రేట్ అని చెప్పారు. అలాగే ఈ సినిమా అంతర్జాతీ యంగా ఎన్నో అవార్డులు గెలుచుకుంది అని చెప్పారు. సెప్టెంబర్ 19న థియేటర్లోకి వస్తుందని చెప్పారు. ఓటీటీలో 1800 సిని మాలు చేసినట్లు చెప్పారు. సినిమాను ప్రోత్స హించాలని కోరారు.



పూనమ్ పాండే

# ఫ్యాషన్‌కి కేరాఫ్ అడ్రస్‌గా జాన్వీ..



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తాజాగా టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం(టిఫ్)లో మెరిసింది. అక్కడ ఈమె వేసుకున్న బంగారు రంగు 'ప్రాడా శారీ' అందరి దృష్టిని ఆకర్షించింది.. ఈ టిఫ్ లో అందరికంటే జాన్వీ కపూర్ సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలవడంతో జాన్వీ కపూర్ వేసుకున్న ఆ బంగారు వర్ణపు ప్రాడా సారీ గురించి సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరి ఇంతకీ ఈ గోల్డెన్ కలర్ ప్రాడాశారీ స్పెషాలిటీ ఏంటి.? దీని వెనుక ఉన్న కథ ఏంటి.?అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. జాన్వీ కపూర్ తాను వేసుకున్న డ్రెస్‌తో భారతీయ సంప్రదాయం ఎలాంటిదో ప్రపంచ దేశాలకు చాటి చెప్పింది. ఓవైపు ఫ్యాషన్‌గా ఉంటూనే మరోవైపు తన డ్రెస్ తో భారతదేశ గొప్పతనాన్ని టిఫ్‌లో ప్రదర్శిం చింది.. రియా కపూర్ స్టైల్ చేసిన జాన్వీ కపూర్ వేసుకున్న ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్ నుండి బంగారు దుస్తులలో బయటికి వచ్చింది.. జాన్వీ కపూర్ వేసుకున్న ఈ ప్రాడా శారీ లుక్ డీకోడింగ్ శారీతో ప్రేరణ పొంది పట్టుతో తయారు చేయబడిన స్ట్రాప్ లెస్ బంగారు వర్ణం శారీ ఇది.. అలాగే జాన్వీ కపూర్ తన భుజాలపై ధరించిన మ్యాచింగ్ కోటు ఆమె అందాన్ని మరింతగా పెంచింది.. తక్కువ మేకప్.. అందమైన జుట్టుతో జాన్వీ కపూర్ అందర్నీ ఆకర్షించింది. అలాగే ఐకానిక్ కొల్హాపురి చప్పల్‌నీ రీ క్రియేట్ వెర్షన్ అయిన అప్రజిత టూర్ రూపొందించిన బంగారు పట్టి చెప్పులు.. ఆమె వేసుకున్న డ్రెస్‌కి మరింత అందాన్ని తెచ్చిపె ట్టాయి. జాన్వీ కపూర్ స్టైల్ చేసిన ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్ గురించి చూసుకుంటే.. భారతీయ వారసత్వానికి ప్రతీక అయిన మియా సియు ప్రాడా స్ప్రింగ్.. 2004లో దీన్ని ఆవిష్కరించారు.. ఇది సాంస్కృతిక సూచనలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. జాన్వీ కపూర్ వేసుకున్న ఈ గోల్డెన్ దుస్తులు 1950 నాటి డిజైన్‌తో స్ఫూర్తి పొందింది. ఈ ప్రాడా శారీ.. 2004 సేకరణకు చెందిన శారీ సిల్హౌట్‌ను గుర్తుకు తెస్తోంది అని ఫ్యా షన్ ప్రియులు కూడా కామెంట్లు చేస్తున్నారు.. ఇలాంటి దుస్తులు భారతదేశ సాంప్రదాయ వస్త్రాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. అలాగే ఈ దుస్తులను గోల్డెన్ ప్రాడా శారీ అని అంటారు. అలా జాన్వీ కపూర్ ఈ స్పెషల్ డ్రెస్ తో టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044